# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 17 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 327

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు


విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం ఏకాదశి రా.1.25 వరకు, పునర్వసు ఉ.9.35 వరకు, వర్జ్యం సా.5.22 నుంచి 6.56 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.24 వరకు

## 16వేల మందిపై
# బహిష్కరణాస్త్రం



- విదేశీయులను దేశం నుంచి పంపేయనున్న కేంద్రం..!
- కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం
- ఇప్పటికే పలు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్న నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో
- తప్పుడు మార్గాలలో వచ్చిన వారిపై ఏడేళ్ల వరకు జైలు శిక్ష.. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా

వివరాలు-6లో

# స్వచ్ఛాంధ్ర ఓ ఉద్యమం

- జనవరి నుంచి వేస్ట్ అనేదే కన్పించకూడదు
- అర్బన్ సౌకర్యాలతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి
- కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల కలపకు చెట్లు పెంచాలి
- రాష్ట్రంలో 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు
- రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




2లో



## మత మార్పిడి చట్టాలపై
# సమాధానమివ్వండి

- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు 4వారాల గడువు
- మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని పిటిషన్ల విచారణ

వివరాలు-6లో



## దూసుకెళ్లిన సూచీలు

- భారత్ - అమెరికా మధ్య వాణిజ్య చర్చల ఫలితం
- బలపడిన డాలరుతో రూపాయి మారకం విలువ
- సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ ..

5లో



## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

- డెహ్రాడూన్‌ను ముంచెత్తిన వరదలు
- 8 మంది కార్మికులు మృతి! - పలువురు గల్లంతు

వివరాలు-6లో

## అక్రమాస్తుల కేసులను కొట్టివేస్తారా?..

- దర్యాప్తులు పరిశీలించకుండా నిర్ణయాలా?
- ఏపీ హైకోర్టు తీర్పుఏకపక్షంగా ఉంది
- ఏ చట్టాలను అన్వయించుకున్నారని సుప్రీం అసహనం



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కమర్షియల్ టాక్స్‌లో
# ప్రగతిని సమీక్షించండి


- రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వండి
- ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2లో

కమర్షియల్ టాక్స్ శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.

## వివేకా హత్య కేసు
# దర్యాప్తుకు రెడీ



2లో

- సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- ట్రయల్ కోర్టులో తాజాగా పిటిషన్ వేయాలని సూచన
- సీబీఐ దూకుడు పెంచే అవకాశం ఉందని అంచనా

## నేడు లండన్‌లో
# మంత్రి లోకేష్ రోడ్ షో!


### నవంబర్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతమే లక్ష్యం

విశాఖలో నవంబర్ 14, 15తేదీల్లో ఎపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 లో పాల్గొనాల్సిందిగా గ్లోబల్ లీడర్లను ఆహ్వానిస్తూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం రాత్రి లండన్‌లో హైప్రొఫైల్డ్ ఇన్వెస్టర్స్ రోడ్ షో నిర్వహించనున్నారు.



2లో

## అంతా ఇంతే!





వాళ్లది ప్రజాపాలన మనది ఫాంహౌస్ పాలన సార్!

## అటవీ అధికారులపై దాడులు చేస్తే
# పీడీ యాక్టులు పెడతాం



2లో

- ఫారెస్టు సిబ్బందికి ఒక అక్కగా నేను అండగా ఉంటా
- అటవీ శాఖ అసోసియేషన్ సమావేశంలో మంత్రి సురేఖ స్పష్టీకరణ
- హర్షం వ్యక్తం చేసిన ఫారెస్టు అసోసియేషన్ అధికారులు
- ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ

## సమాజంలో ఉపాధ్యాయుల
# పాత్ర కీలకం



2లో


- విద్యా వ్యవస్థలో పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది
- పాఠ్యపుస్తకాలోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదు..
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు
- 108 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్

## త్వరలో కిషోర
# బాలికా సంఘాలు

- కౌమార వయసులో ఉన్న బాలికల సంరక్షణ,
- ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన
- ప్రకటించిన మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క




2లో



"ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య."
- నెల్సన్ మండేలా



"విద్య యొక్క విధి ఏమిటంటే తీవ్రంగా ఆలోచించడం మరియు విమర్శనాత్మకంగా ఆలోచించడం నేర్పడం. తెలివితేటలు ప్లస్ వ్యక్తిత్వం - అదే నిజమైన విద్య యొక్క లక్ష్యం."
- మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్



"విద్య అంటే జీవితానికి తయారీ కాదు.బీ విద్యే జీవితం."
- జాన్ డ్యూయీ

# స్వచ్ఛాంధ్ర ఓ ఉద్యమం



- జనవరి నుంచి వేస్ట్ అనేదే కన్పించకూడదు
- అర్బన్ సౌకర్యాలతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి
- కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల కలపకు చెట్లు పెంచాలి
- రాష్ట్రంలో 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు
- రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."జనవరి నుంచి వేస్ట్ అనేది ఎక్కడా కనిపించకూడదు. 83 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేసాం. చెత్తపై పన్ను కూడా రద్దు చేశాం. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కోసం కార్పొరేషన్ ద్వారా నిధులిస్తున్నాం. స్వచ్ఛ భారత్ కోసం ఏ జిల్లాలో అయినా పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమాలు చేపడితే అది రాష్ట్రమంతా వర్తింప చేయండి. ఉమ్మడి రాష్ట్రంలోనే సింగపూర్ విధానాలను పరిశీలించి ఉమ్మడి రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాం. ఆ తర్వాత క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పరిశుభ్రం పేరిట కార్యక్రమాలు నిర్వహించాం. స్వచ్ఛత అంటే పరిశుభ్రత పాటించేలా చూడడమే కాదు... ప్రజల ఆలోచనా విధానం కూడా మారేలా చూడాలి. ఇంట్లో చెత్తను రోడ్డు బయట వేయటం కొందరికి అలవాటు. డ్రెయిన్స్ లో చెత్తవేయటం వల్ల అవి అడ్డుపడి నీటి ప్రవాహానికి ఇబ్బంది. ఇలాంటి అలవాట్లకు ప్రజలు దూరం జరిగేలా చూడాలి. ఎలాంటి కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటే సక్సెస్ అవుతుంది. అందర్నీ గేదర్ చేసి కార్యక్రమాలు నిర్వహిస్తే ఆయా కార్యక్రమాలు సక్సెస్ కావడంతో పాటు... ఒత్తిడి కూడా తగ్గుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే గతంలో హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు చేపట్టాం. ప్రజలు ఆ కార్యక్రమాల్లో పాల్గొని తమ టాలెంట్ ను ప్రదర్శించేవారు. ఇక ఒత్తిడి తగ్గించుకునేందుకు లాఫింగ్ సొసైటీ నుంచి షాపింగ్ సొసైటీలు ఏర్పాటు చేసేంత వరకు వెళ్లారు. జాతరలు వంటివి చేపట్టేది ప్రజల గ్యాదరింగ్ కోసమే. ఆ తరహాలోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ చేపట్టాలి." అని సీఎం చెప్పారు. చేతి వృత్తులకు చేయూతనివ్వాలి..

"ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతి సంప్రదాయం. ఆ బొమ్మలకు అవసరమైన కలప కోసం చెట్లు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. చేతివృత్తులను, కుల వృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించండి. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచనలు. చేతివృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించి కాపాడాలి. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాద్దాం. ఇక సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా ముందుగానే పైపులైన్లు పెట్టేలా నిర్మాణం చేపట్టండి. ఏజెన్సీ ప్రాంతాలను రూ-అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయితీలుగా తీర్చిదిద్దండి. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయండి. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవు. ఇలాంటి చోట్ల మేజిక్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి. చాలా చోట్ల మరుగుదొడ్లు లేవు. వాటి వాడకం కూడా జరగటం లేదు. పంచాయితీల్లో పిట్స్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసేలా చూడాలి. అత్యవసర పనులకు నిధుల తక్షణం మంజూరు చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ కవర్ పెంచే బాధ్యతను ముందుకొచ్చే కార్పొరేట్లకు అప్పజెప్పండి

"సర్క్యులర్ ఎకానమీ పాలసీలు చేపట్టాం. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తాం. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అనేది సక్రమంగా జరగాలి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలి. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలి. గ్రీన్ కవర్ పెంచడానికి కృషి చేయండి. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలి. కార్పోరేట్ సెక్టార్ ను కూడా గ్రీన్ కవర్ పెంచటంలో ఇన్వాల్వ్ చేయాలి. 10-20 మంది కార్పొరేట్లకు కొంత ప్రాంతం ఇస్తే ఫారెస్టు ఏరియాను అభివృద్ధి చేస్తారు. నగర వనాలు కూడా అభివృద్ధి చేయాలి. కార్తీక మాసాన్ని కూడా సెలబ్రేట్ చేసుకుందాం. ఎకోటూరిజం మనకు అతిపెద్ద వనరు. విద్యార్థులకు ఇచ్చిన గ్రీన్ పాస్ పోర్టును ప్రమోట్ చేయండి. పట్టణాల్లో స్వచ్ఛత కోసం తీసుకునే చిన్న చిన్న మార్పులే మంచి ప్రభావం చూపిస్తాయి." అని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

## నేడు లండన్‌లో మంత్రి లోకేష్ రోడ్ షో!

### నవంబర్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతమే లక్ష్యం



అమరావతి: విశాఖలో నవంబర్ 14, 15తేదీల్లో ఏపి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025 లో పాల్గొనాల్సిందిగా గ్లోబల్ లీడర్లను ఆహ్వానిస్తూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం రాత్రి లండన్ లో హైప్రొఫైల్ ఇన్వెస్టర్స్ రోడ్ షో నిర్వహించనున్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ వేదికగా రాత్రి 7గంటలకు (భారత కాలమాన ప్రకారం రాత్రి 11.30గంటలకు) నిర్వహించే ఈ రోడ్ షోలో యుకె డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం ప్రెసిడెంట్ హర్షుల్ అస్నాని, బినాన్షియ బ్యాంకు యుకె విభాగం సిఇఒ రాఫెల్ సింఘాల్, ఎపిఐటిసి వైస్ చైర్మన్ ఇంకా ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫండ్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలకు చెందిన 150మంది సిఇఒలు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు పాల్గొంటారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, గత 15నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులు, కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను మంత్రి లోకేష్ వివరిస్తారు. గత 15నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమల కోసం ఒక లక్ష ఎకరాల భూమి కలిగిన పారిశ్రామిక క్లస్టర్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. మరోవైపు దీనిలో ఈ పెట్టుబడులను రెట్టింపు చేయాలన్నదే ఏపి ప్రభుత్వ లక్ష్యం. లండన్ రోడ్‌షోలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై మంత్రి నారా లోకేష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. అలాగే ప్రఖ్యాత సంస్థలైన హిందుజా, రోల్స్ రాయిస్ వంటి గ్రూప్‌లతో ప్రత్యేక సమావేశాలు, గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పెట్టుబడిదారులతో పైరైడ్ వార్ సెషన్ సమావేశాలు జరుగనున్నాయి. రోడ్‌షో సందర్భంగా మంత్రి లోకేష్ ఏపిలో పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీరంగం వంటి అంశాలను హైలెట్ చేస్తారు. పెట్టుబడులతోపాటు శాశ్వత ఆర్థికావకాశాలను ఇన్వెస్టర్లకు వివరిస్తారు. రోడ్ షోలో ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సియాంట్, ఇవాంటి గ్లోబల్, ఎఐ ఓపెనెక్, లండన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో పాటు ఇతర పరిశ్రమ ప్రముఖులు కూడా హాజరవుతారు. నవంబర్ లో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాల్సిందిగా గ్లోబల్ కంపెనీల సిఇఒలు, పాలసీ మేకర్లు, ఇండస్ట్రీ లీడర్లను మంత్రి లోకేష్ ఆహ్వానిస్తారు. ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన వృద్ధి అంశాలపై లండన్ రోడ్ షోలో కీలక చర్చలు జరగనున్నాయి.

# వివేకా హత్య కేసు దర్యాప్తుకు రెడీ

- సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- ట్రయల్ కోర్టులో తాజాగా పిటిషన్ వేయాలని సూచన
- సీబీఐ దూకుడు పెంచే అవకాశం ఉందని అంచనా

న్యూఢిల్లీ : వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ తదుపరి దర్యాప్తు వ్యవహారం మళ్లీ ట్రయల్ కోర్టుకు చేరింది. దర్యాప్తు కొనసాగించాలా వద్దా అనే నిర్ణయాన్ని సుప్రీం కోర్టు కింది కోర్టుకే వదిలేసింది. ఈ మేరకు పిటిషన్ వేసేందుకు సునీతకు అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం 8 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు గడువు నిర్దేశించింది. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి సహా పలువురు నిందితుల బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత, సీబీఐ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. వివేకా కేసులో విచారణ పూర్తైందని గతంలో సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ ఇంకా దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరుతున్నందున కోర్టు తగిన ఆదేశాలు ఇస్తే కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని సీబీఐ స్పష్టం చేసింది. ఈ మేరకు సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. మరోవైపు వివేకా హత్య కేసులో నాటకీయ పరిణామాలు, తదనంతరం విచారణ సాగిన తీరును సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టుకు వివరించారు. వివేకా గుండెపోటుతో మరణించినట్లు ఆయన వద్ద చాలాకాలం పాటు పీఏగా పని చేసిన ఎం.వి. కృష్ణారెడ్డి మొదట చెప్పారని లూథ్రా వివరించారు. ఆ తర్వాత హత్య జరిగినట్లు చెప్పారని పేర్కొన్నారు. అప్పుడు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని, ఆ తర్వాత 90 రోజుల్లో ప్రభుత్వం మారిపోయిందని వివరించారు. అదే వివేకా హత్యపై సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్ సునీతకు సుప్రీంకోర్టు సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇచ్చింది. పిటిషన్ వేసిన 8 వారాల్లో మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు గడువు నిర్దేశించింది. ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడేదాకా అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. సీబీఐ మరింతగా ముందుకు సాగేందుకు అవకాశం లభించింది.



# అక్రమాస్తుల కేసులను కొట్టివేస్తారా?..

- దర్యాప్తులు పరిశీలించకుండా నిర్ణయాలా?
- ఏపీ హైకోర్టు తీర్పుఏకపక్షంగా ఉంది
- ఏ చట్టాలను అన్వయించుకున్నారని సుప్రీం అసహనం

ఢిల్లీ: ఏసీబీ విజయవాడ సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్‌లో నమోదైన కేసులను గంపగుత్తగా కొట్టివేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయవాడ సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్‌కు పోలీస్ స్టేషన్ హోదా లేదని ఇటీవల కేసులను హైకోర్టు క్వాష్ చేసింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంత దారుణంగా కూడా చట్టాలను అన్వయించుకుంటారా?అని ప్రశ్నించింది. ఏ నిర్దిష్ట కారణం కేసులు నమోదు చేశారు? దర్యాప్తు ఏం జరుగుతుందో కూడా చూడకుండా కేసులు కొట్టివేయడమేంటి. ఏసీబీ నమోదు చేసిన అక్రమాస్తుల కేసులను ఇలా ఏకపక్షంగా కొట్టివేస్తారా? అంటూ ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.హైకోర్టు ఉత్తర్వులు ఏ ఒక్క ఇతర కేసుకు అమలు కావని స్పష్టం చేసింది.

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై పేర్కొన్న 11 ఎఫ్ఐఆర్‌లపై తదుపరి విచారణ కొనసాగించి, ఛార్జిషీట్‌లు దాఖలు చేసేందుకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ కేంద్రంగా సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్ పని చేసిందని, ఈ యూనిట్‌కు రాష్ట్ర మంతా జ్యూరిస్‌డిక్షన్ కలిగి ఉందని రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, గుంటూరు ప్రమోద్‌లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత... అదే యూనిట్ విజయవాడ కేంద్రంగా కార్యకలాపాలు సాగించినట్లు వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ఉన్న చట్టాలు, నోటిఫికేషన్లు తర్వాత కూడా అమల్లోనే ఉంటాయని విభజన చట్టంలో స్పష్టంగా పొందుపరిచారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ... గతంలో పంజాబ్, బీహార్ రాష్ట్రాల విభజన కేసుల్లో సుప్రీంకోర్టు కూడా తీర్పులు ఇచ్చిందని ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. విజయవాడలో యూనిట్ ఏర్పాటు చేసి... తదుపరి కార్యకలాపాలు సాగించేందుకు ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదని వివరించారు. హైదరాబాద్‌లో ఉన్న సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్ విజయవాడకు తరలించాక పోలీస్ స్టేషన్ హోదా గురించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ అవసరం లేదన్న విషయాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

## త్వరలో కిషోర బాలికా సంఘాలు

- కౌమార వయసులో ఉన్న బాలికల సంరక్షణ,
- ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన
- ప్రకటించిన మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మహిళా స్వయం సహాయక బృందాల తరహాలోనే కౌమార బాలిక సంఘాలను ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటు పై అధికారులకు మంత్రి సీతక్క నిర్దేశం చేశారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటులో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని పేర్కొన్నారు. బేగంపేటలోని జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌లో కౌమార బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, సాధికారత అంశాలపై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్, మహిళా-శిశు సంక్షేమ శాఖ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో డీఆర్డీఓలు, అదనపు డీఆర్డీఓలు, డిడబ్ల్యూవో కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారిదీపమవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషక లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు చెక్ పెట్టగల శక్తి కిశోర బాలిక సంఘాల్లో ఉందని, వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, అదనపు సీఈఓ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి. సృజన, యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ వైస్ చైర్‌పర్సన్ మమత రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ టాక్స్‌లో ప్రగతిని సమీక్షించండి



- రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వండి
- ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కమర్షియల్ టాక్స్ శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సమావేశం సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వివిధ రకాల పన్నుల వారీగా సమీక్ష చేయాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ విభాగానికి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషించాలి అన్నారు. స్టాంప్స్ మరియు రెవె న్యూ శాఖలో ఆదాయం పెంపునకు గత సంవత్సరం వేసిన కమిటీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు పరిస్థితిపై డిప్యూటీ సీఎం సమీక్షించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖతో ముడిపడి ఉన్న హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసి, హౌసింగ్ బోర్డు వంటి ఇతర శాఖలను సమన్వయం చేసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకునే అంశాన్ని చీఫ్ సెక్రటరీ సీరియస్గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుదలకు సంబంధించిన లోతుగా అధ్యయనం చేసి 15 రోజుల్లో నివేదిక తెప్పించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును డిప్యూటీ సీఎం ఆదేశించారు. రవాణా శాఖలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోవడానికి కారణాలు వాటిని అధిగమించేందుకు అలాంటి చర్యలు తీసుకోవాలి, అవసరమైతే ప్రత్యేక పాలసీ రూపొందించాలని సూచించారు. ఆదాయ వనరుల సమీక్ష సమావేశానికి వచ్చే ముందు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలో ఆదాయం పెంపుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒక స్పష్టమైన నివేదికతో సమావేశానికి హాజరుకావాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులపై దాడులు చేస్తే పీడీ యాక్టులు పెడతాం

- ఫారెస్టు సిబ్బందికి ఒక అక్కగా నేను అండగా ఉంటా
- అటవీ శాఖ అసోసియేషన్ సమావేశంలో మంత్రి సురేఖ స్పష్టీకరణ
- హర్షం వ్యక్తం చేసిన ఫారెస్టు అసోసియేషన్ అధికారులు
- ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అటవీ అధికారులపై దాడులు చేస్తే పీడీ యాక్టులు పెడతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర అటవీ శాఖ అధికారుల అసోసియేషన్ సంఘాలతో మంత్రి సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, సునీత భగవత్, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సంఘాల నాయకుల తమ సమస్యలు చెప్పుకున్నారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... తాను ఫారెస్టు సిబ్బందికి ఒక అక్కగా అండగా ఉంటానని చెప్పారు. ఫారెస్టు ఉద్యోగుల సమస్యలు ఏమైనప్పటికీ తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. చిన్న చిన్న విషయాలు సమన్వయం లేక మనమే పరిష్కరించుకుందామని గుర్తు చేశారు. కీలక అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిద్దామని చెప్పారు. మనమంతా ఒక ఫ్యామిలీ అని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఎందుకంటే, అటవీ శాఖకు, ఫారెస్టు ఉద్యోగులకు ఫ్రంట్ లైన్ అని తెలిపారు. అలాంటి ఉద్యోగుల కోసం పని చేయడం తన బాధ్యత అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. పోలీసులకు ఎటువంటి జీత భత్యాలు ఇస్తున్నారో... అటవీ అధికారులకు అంతే స్థాయిలో ఇప్పించడం తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. అయితే, మంత్రి సురేఖ స్పందనకు సమావేశంలో పాల్గొన్న అటవీ అధికారుల అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అటవీ అధికారులకు అవార్డులు ఇచ్చేవారు... రాష్ట్ర అవిర్భావం తర్వాత ఈ అవార్డులు ఇవ్వడం ఆపేశారని మంత్రి సురేఖ గుర్తు చేశారు. అయితే, ఇటీవల జరిగిన అటవీ శాఖ రివ్యూలో సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఆయన సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని మంత్రి సురేఖ సమావేశంలో ప్రస్తావించారు. తెలంగాణ వచ్చిన తరువాత ఈ తరహాలో మంత్రి సహాయ్యం చేయడం తొలిసారి అని ఫారెస్ట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- విద్యా వ్యవస్థలో పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది
- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చే బాధ్యత వారిదే
- పాఠ్యపుస్తకాలోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదు..
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు
- 108 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిదే అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అబిడ్స్ లోని స్టాన్లీ కాలేజీ లో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు – 2025 జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డీఈవో రోహిణి ,ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఎంపికైన 108 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. జిల్లాలో ఈరోజు మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు అభినందనలు

ఈ పురస్కారం నిరంతర శ్రమ అంకిత భావానికి త్యాగనిరతికి దక్కిన గుర్తింపు మాత్రమే, మీరు కేవలం పాఠ్యపుస్తకాల్లోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదు మీరు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. వారిలో జ్ఞానాన్ని నైతిక విలువలను క్రమశిక్షణ నింపి వారిని ఉత్తమ పౌరులుగా మార్చే మహోన్నతమైన బాధ్యత మీది. గురుబ్రహ్మ ,గురువిష్ణు ,గురుదేవో మహేశ్వర: గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అన్నారు. సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం అరోజు రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఉన్నందున జిల్లా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఈరోజు జరుపుకుంటున్నాం. తరగతి గదిలో మీరు నాటే జ్ఞానబీజాలే రేపటి సమాజానికి ఫలాలను ఇచ్చే మహా వృక్షాలుగా ఎదుగుతాయి. హైదరాబాద్ నగరం ఐటీ ఫార్మా రంగాలకే కాదు విద్యారంగానికి కూడా రాజధాని గా విలసిల్లుతుంది. మన జిల్లా అక్షర శాతం 83 కి పైగా ఉండడం మనందరికీ గర్వకారణం. మన జిల్లాలో 2300 పైగా పాఠశాలలు ఉన్నాయి 690 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు లక్ష మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి 5000 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం డ్రాపౌట్లు పూర్తిగా నివారించడం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం మన ముందున్న లక్ష్యాలు ఈ లక్ష్య సాధనలో మీ అందరి భాగస్వామ్యం అత్యంత కీలకం.. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు కంకణం కట్టుకున్నాం.. అందుకు అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం కింద పాఠశాల మరమ్మత్తులు చేయడం, డిజిటల్ తరగతి గదులు, ఏఐ పాఠాలు, యంగ్ ఇండియా ప్రభుత్వ పాఠశాలలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్య దేవోభవ అని తల్లిదండ్రులతో సమానంగా గౌరవించదే సంస్కృతి లో ఉన్నారు..


రాబోయే సమాజాన్ని తయారు చేసే బాధ్యతను ముందుకు తీసుకెళుతున్న మీ అందరికీ అభినందనలు. మరింత గురుతర బాధ్యత అనే అంశాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకోవడమే ఉపాధ్యాయ దినోత్సవం. గతంలో పేదలకు ఇచ్చినటువంటి భూములు అసైన్మెంట్ లాండ్స్ భూములు ఉండే ఇప్పుడు సమాజానికి ఇవ్వడానికి అభివృద్ధికి ఉపయోగపడేలా ఒకేఒకటి విద్య మాత్రమే అని ముఖ్యమంత్రి చెప్పారు.. ఆ విద్యను అందించే అధికారులు ప్రభుత్వము మంత్రులు ఒకవైపు అయితే..విద్యార్థులకు తల్లిదండ్రులకు మరోవైపు సంధాన కర్తగా విద్యార్థులందరిని విశ్వాసం కల్పిస్తూ ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి మీరే వారధులు. అత్యున్నత ప్రతిభ కలిగి,ఉన్నత చదువుల చదివి ,ఎన్నో పరీక్షలు రాసి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారు. ఆత్మపరిశీలన చేసుకోవాలి.. ఇంజనీర్ ,ఐటి, మెడికల్ రంగంలోనైనా ప్రైవేట్ ఆధిపత్యం నడిచిన విద్య వ్యవస్థలో పూర్తిస్థాయిలో క్వాలిఫైడ్ ఉన్నప్పటికీ మిమ్మల్ని డామినేట్ చేసే విధంగా ప్రైవేట్ వ్యవస్థ వస్తుంది.దీనిని మీరు పునరాలోచన చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఫ్రీ విద్యుత్, ఫ్రీ వాటర్ ,బుక్స్,ఉపాధ్యాయ నియామకాలు ,ప్రమోషన్లు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. చాలా పాఠశాలలో 10 మంది ఉపాధ్యాయులు ఉంటే 50 మంది విద్యార్థులు కూడా ఉండడం లేదు. ఎవరిని తప్పు పట్టడం లేదు.. తల్లిదండ్రుల మైండ్ సెట్ లో ప్రభుత్వ పాఠశాలలు అంటే నామోషి అనే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలు అంటే నామోషి అనే పరిస్థితి రావద్దు. తల్లిదండ్రుల మైండ్ సెట్ మార్చే బాధ్యత అధ్యాపక వర్గం ది. సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకొని విద్య వ్యవస్థను మార్చాలి. ఆయన స్ఫూర్తితో మీరు అవార్డులు తీసుకుంటున్నారు. నేను ముఖ్యమంత్రి ,సిఎస్ ,డిఈవో ,ఇతర అధికారులు అందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చిన వాళ్ళం. మన పిల్లల భవిష్యత్ తెలంగాణ అన్ని వారికి మంచి విద్య అందిస్తే వారు దేశ సంపద సృష్టించడంలో యువతకు మంచి మార్గదర్శకం అవుతుంది. తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలలో చదివితే నామోషి అనే పద్ధతి తొలగించాలి. మీలో ఆలోచన రావాలి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తామని రావాలి. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ కావాలి..పిల్లల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్లో వదిలి తమతో పాఠశాలలో చేర్పిస్తామని ముందుకు రావాలి. మీ వ్యవహార శైలి,విద్యా బోధన మారాలి. విద్యా బోధన మొత్తం డిజిటలైజేషన్ అవుతుంది..మీ బోధన మారాలి పిల్లలకు అర్థమయ్యే విధంగా సామాజికంగా విద్యా బోధన మారాలి. దేశానికి రాష్ట్రానికి మీరు మార్గదర్శకులు కావాలి.. నేను మొన్ననే సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం ది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న మీ అందరికీ శుభాకాంక్షలు అభినందనలు అంటూ మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.



"నేర్చుకోవడం పట్ల మక్కువను పెంపొందించుకోండి. మీరు అలా చేస్తే, మీరు ఎప్పటికీ ఎదగడం ఆపలేరు."
-ఆంథోనీ జె. డి'ఏంజెలో



"స్వేచ్ఛ అనే బంగారు తలుపును అన్‌లాక్ చేయడానికి విద్య కీలకం."
- జార్జ్ వాషింగ్టన్ కార్వర్



"ఒక ఆలోచనను అంగీకరించకుండా దానిని అలరించగలగడం విద్యావంతుడైన మనస్సు యొక్క లక్షణం."
-అరిస్టాటిల్

# జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్రం ఐదు వేల కోట్ల ఆదాయం కోల్పోతుంది

● పేద, మధ్యతరగతి, రైతాంగ వర్గాల మేలు కోసం విధాన నిర్ణయం ● జీఎస్టీ రేట్ల తగ్గింపులో ప్రముఖ పాత్ర వహించాను ● తగ్గుతున్న వస్తువుల ధరలను వ్యాపారులు దుకాణాల ముందు ప్రదర్శించాలి ● వ్యాపారుల సమస్యలు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచే ఉన్నాయి ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 5వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతుంది.. అయినప్పటికీ పేద, మధ్యతరగతి రైతాంగ కుటుంబాల మేలు కోసం జిఎస్టి రేషినేలైజేషన్ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఒక విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో జీఎస్టీ రేట్ల సవరణ నేపథ్యంలో వ్యాపార వర్గాలతో డిప్యూటీ సీఎం ఇంట్రాక్షన్ కార్యక్రమం కమర్షియల్ టాక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది.సామాన్యులు, మధ్యతరగతి ప్రజల ఎదుగుదల కోసం ప్రజా ప్రభుత్వం ఐదువేల కోట్ల ఆదాయం కోల్పోతున్నప్పటికీ జీఎస్టీ రేట్ల సవరణ విధాన నిర్ణయంలో ప్రధాన భూమిక పోషించింది అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరఫున నిర్ణయాలు తీసుకోవడంలో తాను ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ల సవరణ కోట్లాదిమందికి ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. సవరించిన రేట్లతో పెద్ద సంఖ్యలో వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తున్నాయి ఆ ఫలాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, వ్యాపారులు అందరిపైనా ఉంది అన్నారు. జీఎస్టీ లో సులభమైన విధానం తెచ్చేందుకు ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిగాయి, భేషజాలకు పోకుండా తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడతాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం, వ్యాపారులు కలిసి నడిస్తేనే ప్రగతి సాధ్యం అవుతుంది అన్నారు. పనుల విధానం సరళంగా, సక్రమంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు. వ్యాపారులు మనసు కష్ట పెట్టుకోకుండా రేట్ల సవరణ ద్వారా తగ్గిన వస్తువుల ధరల వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పాలి అని డిప్యూటీ సీఎం కోరారు.జీఎస్టీ రేట్ల రేషనలైజేషన్ తర్వాత, అంతకుముందు వివిధ వస్తువుల ధరలు ఏ విధంగా మార్పు జరిగిందో వ్యాపారులు తమ దుకాణాల ముందు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా వివరంగా ప్రదర్శించాలని డిప్యూటీ సీఎం కోరారు.జీఎస్టీ రేట్ల సవరణతో వ్యవసాయ రంగానికి అవసరమైన పరికరాల ధరలు, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.సిమెంట్ జీఎస్టీ స్లాబ్ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు, ఫలితంగా సిమెంటు ధరలు తగ్గుతాయి అన్నారు. సిమెంటు ధరలు తగ్గడంతో నిర్మాణరంగం భారీగా పెరుగుదలకు అవకాశాలు ఏర్పడతాయి




అని డిప్యూటీ సీఎం వివరించారు.హైదరాబాద్ ఒక నగర రాజ్యాంగ మారుతుంది, రాష్ట్రవ్యాప్తంగా అర్బనైజేషన్ పెరుగుతుంది తద్వారా ఇన్ఫ్రారంగం వ్యాపారాన్ని వ్యవస్థీకృతం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తగ్గుతున్న సిమెంటు ధరల వివరాలను వ్యాపారులు తమ దుకాణాల ముందు ప్రదర్శించాలని కోరారు.

(ఇన్పుట్ టాక్స్ క్రెడిట్) వాస్తవంగా వ్యాపారం చేసే వారికి ఇది ఉపయోగకరం అడ్డదారులు తొక్కే వారి వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టం చేకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. నిబద్ధతతో స్వచ్ఛంగా వ్యాపారం చేసేవారు అడ్డదారులు తొక్కే వ్యాపారుల సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని డిప్యూటీ సీఎం వ్యాపారులను కోరారు. వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం, రాష్ట్ర ప్రభుత్వ ద్వారాలు నిరంతరం తెరిచే ఉంటాయి అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. వ్యాపారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చే సమస్యలను చర్చించి పరిష్కరించి సులభతరమైన వ్యాపారం చేసుకునే అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా కల్పిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదాయాన్ని కోల్పోతుంది, ప్రజలకు ఆ ఫలాలు చేరాలంటే వ్యాపారులు భాగస్వాములు కావాలని కోరాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు యావత్ క్యాబినెట్ వారి అభిప్రాయంగా తెలియజేయాల్సిందిగా కోరారని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు. బీమా, డెయిరీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వ్యాపారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# థాంక్యూ..సీఎం గారూ

## నేను నిలబడేలా ఆదుకున్నారు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఉమ్మడి వరంగల్ జిల్లా దామెర మండలం, పులుకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు.

## ఆల్ ఇండియా ప్రిసన్ డ్యూటీ మీట్ ప్రతినిధులకు సీఎం అభినందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డితో మంగళవారం నాడు ఈ మేరకు సెవన్త్ ఆల్ ఇండియా ప్రిసన్ డ్యూటీ మీట్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఇందులో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 ( 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యం) పతకాలు కైవసం చేసుకున్న తెలంగాణ ప్రతినిధులను సీఎం రేవంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్,ఎస్పీలు శివ గౌడ్, కళాసాగర్, డ్యూటీ మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళ వారం నాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.

## కనీవినీ ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు

● ఈ నెల 21 నుండి బతుకమ్మ షెడ్యూల్ ● 30న ట్యాంక్‌బండ్ పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్ ● ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బతుకమ్మ సంబరాలు తెలంగాణలో ఇక కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నారు. ముఖ్యంగా సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకం అయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో బతుకమ్మ పండుగ నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. గ్రామాలతో పాటు హైదరాబాద్‌లోనూ అత్యంత వైభవంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ముస్తాబు చేయాలని, అక్కడ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. బతుకమ్మపై ప్రత్యేక గీతాలు, మన సంస్కృతి, సాంప్రదాయలు ఉట్టిపడేలా, ప్రకృతి, పర్యాటకం, పర్యావరణం థీమ్ రూపకల్పన చేయాలని, వీటిని ప్రతీ ఒక్కరూ కాలర్ ట్యూన్స్, సోషల్ మీడియా స్టేటస్ లుగా పెట్టుకోవాలని కోరారు. ఉత్సవాల నిర్వహణ అనంతరం పూలు, ఇతర సామాగ్రిని వృదాగా పారబోయకుండా వాటితో పర్యావరణహిత వస్తువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ నెల 21 నుంచి 30 వరకు జరగనున్న వేడుకలను.. మరోసారి లోకానికి చాటి చెప్పేందుకు సన్నాహాలు చేయాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు.

## కాలేజీల బంద్ విరమణ పట్ల హర్షం

● ప్రభుత్వం మొత్తం బకాయిలు రెండవ దశలో చెల్లించాలి ● సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫీజులు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిందాలని రాష్ట్రంలోని మొత్తం కాలేజీలు ఇచ్చిన బంద్ పిలుపును విరమించు కోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. దీనివలన విద్యార్థుల చదువు వాతావరణం దెబ్బతినకుండా కాపాడినందుకు అభినందిస్తున్నాం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.అయితే బకాయిలు కేవలం 600 కోట్లు చెల్లిస్తామని ప్రకటించడం సరికాదు. మొత్తం బకాయిలు 8వేల కోట్లు ఉంటే 600 కోట్లు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే మొత్తం బకాయిలు చెల్లిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఆందోళన ఉద్యమాలు ఉండవు. లేకపోతే ఈ సమస్య రావణకాష్టంగా ఉండి మొత్తం ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగుతుందన్ హెచ్చరించారు. ఫీజుల బకాయిలు ఇచ్చే వరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయి. ప్రభుత్వం ఒకే దపా ఎ ఫీజులు చెల్లించకుండా అనవసరంగా సమస్యను రాజేస్తుంది.ఫీజులు, స్కాలర్షిప్ల మొత్తం ఇచ్చేవరకు విద్యార్థుల ఉద్యమం కొనసాగుతుంది.ఫీజుల, స్కాలర్షిప్ ల బకాయిలు మొత్తం 8వేల కోట్లు యుంటే 600 కోట్లు మాత్రమే ఇచ్చారు. మొత్తం స్కాలర్షిప్, ఫీజులు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు. వివిధ విద్యా సంఘాలు, బీసీ సంఘాలు మొత్తం బకాయిలు చెల్లించే వరకు ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టాలని పిలుపునిచ్చారు. సంస్కరణలు ఒకే. కానీ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలి. ప్రభుత్వం ఫీజుల స్కీము పై కొన్ని సంస్కరణ తీసుకురావాలని యోచిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. సంస్కరణలు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలి ఫీజులని విద్యార్థుల ఖాతాలో వేస్తామన్నారు. ఇది చూడడానికి మంచిగానే కనిపిస్తుంది. కానీ ఆచరణలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు కట్టే వరకు అడ్మిషన్లు ఇవ్వమని కాలేజీ యజమాన్యాలు ఫీజులు కట్టి ఆర్థిక స్తోమత లేని వారు ఎట్లా ఇంజనీరింగ్ అడ్మిషన్లు పొందుతారు. వీరు అసలు అడ్మిషన్లు పొందలేరు. ఈ స్కీం యొక్క లక్ష్యం నెరవేరదు. కాబట్టి ఫీజులు కట్టకుండా అడ్మిషన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి లేదా విద్యార్థుల తల్లిదండ్రులు జాయింట్ అకౌంట్ బదులు విద్యార్థి ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ పెట్టాలని కృష్ణయ్య సూచించారు.

## 19న వరంగల్‌లో బీసీల రాజకీయ మేధో మధన సదస్సు

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల పెంపు, భవిష్యత్తు రాజకీయ ఉద్యమ కార్యాచరణ పై చర్చించడానికి ఈనెల 19న వరంగల్‌లో బీసీల రాజకీయ మేదో మదన సదస్సును నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా జరుగుతున్న కుట్రలను ఎండగట్టి, బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా రాష్ట్రంలో మరొక బీసీ రాజకీయ ఉద్యమాన్ని నిర్మించడానికి, అలాగే దసరా పండుగ తర్వాత భువనగిరిలో లక్షలాదిమందితో జరగ బోయే బహిరంగ సభ గురించి బీసీల రాజకీయ మేదో మదన సభలో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని ఆయన అన్నారు ఈ మేదో మదన సదస్సుకు రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి బీసీ మేధా వులు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘా లు, మహిళా సంఘాల నేతలతో పాటు



అన్ని యూనివర్సిటీల విద్యార్థి నేతలు పాల్గొంటారనీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్-11, రాజేంద్రనగర్, GHMC, హైదరాబాద్

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.EE/32/DIV-XI(RJNR)/GHMC/2025-26, తేది: 16-09-2025

పని పేరు: రాజేంద్రనగర్ సర్కిల్ 11 GHMC లో పనుల సంఖ్య (01)కి CC రోడ్డు వేయుట. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 18.50 లక్షలు. బిడ్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 16-09-2025 మ॥ 2.30 గం॥లకు. బిడ్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 24-09-2025 మ॥ 4.45 గం॥లకు. EE/SE పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, డివిజన్-11, GHMC, సెల్: 9989930608. ఈ-మెయిల్ ఐడి:eec11.ghmc2@gmail.com

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ -XI, (RJNR), GHMC

DIPR.RO.No.8160-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-09-2025



**AU SMALL FINANCE BANK**

Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 23 SEPTEMBER 2025 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

ACHAMPET - 24660002704559 | BANSWADA - 25660000601735 | BHUPALPALLY - 24660002628882 | BODHAN - 24660002660050 25660000661221 24660002655750 24660002655280 | CHITYALA - 25660000555401 | CHOUTUPPAL - 25660000607865 | HANAMKONDA - WARANGAL - 25660000237790 25660000639724 25660000701747 25660000615489 25660000675195 24660002703931 25660000351815 25660000635161 | HUSNABAD - 24660002695484 | HUZURABAD - 25660000672660 25660000675595 25660000675385 25660000628345 25660000617685 25660000593158 | JAGTIAL - 25660000566220 25660000665504 25660000603232 25660000171213 25660000463084 | JANGAON - 25660000604100 24660002648424 25660000036918 25660000605438 25660000614321 25660000614631 | KAMAREDDY - 24660002686601 25660000611686 25660000636909 25660000678159 25660000678479 | KHAMMAM - 25660000672020 25660000572288 25660000571650 | KOTHAGUDEM - 25660000646760 25660000637107 | MAHABUBABAD - 24660002680592 25660000637807 25660000286006 25660000637447 25660000634473 | MANTHANI - 25660000617525 25660000615929 25660000677621 25660000628655 25660000624342 25660000610798 25660000624712 | MEHBOOBNAGAR - 25660000010457 25660000086583 24660002642784 25660000620269 | MIRIYALGUDA - 25660000617865 25660000669806 25660000388675 25660000637557 25660000625720 25660000576991 25660000584895 25660000548485 | MOTHKUR - 25660000550380 | NAGARKURNOOL - 25660000633805 24660002693497 25660000056800 25660000528933 | NALGONDA - 24660002685433 | NARAYANAPET - 24660002305620 25660000621497 25660000590244 | NARAYANKHED - 25660000643725 25660000660303 | PARKAL - 24660002704769 24660002700216 24660002663264 25660000673468 24660002702443 24660002685843 25660000130131 24660002694955 25660000678219 24660002635578 25660000328979 24660002658264 25660000662459 25660000651640 25660000595605 | SATHUPALLI - 25660000660283 | SHADNAGAR - 25660000650572 25660000637497 25660000627336 | SIDDIPET - 25660000676173 | THALLADA - 25660000651570 | THORRUR - 25660000643735 24660002685193 25660000544232 | VANASTHALIPURAM - 24660002262969 | VEMULAWADA - 24660002673295 24660002705447 25660000571810 25660000098400 25660000421734 25660000152359 25660000661991 | YADADRI-BHONGIR - 24660002327058 24660002687249 |

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited



**తెలంగాణ ప్రభుత్వం**
తొర్రూర్ మున్సిపాలిటీ వారి కార్యాలయం,
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

నిట్ నెం. E1/Bathukamma/Eproc-02/2025, తేది: 16-09-2025

ఎ) (2025-26 సంవత్సరానికి) తొర్రూరు మునిసిపాలిటీలోని పెద్ద చెరువులో ఎంగిలిపుల బతుకమ్మ మరియు సద్దుల బతుకమ్మ సందర్భంగా రాతి ధూళి సరఫరా మరియు వ్యాప్తి మరియు LED స్క్రీన్, లైటింగ్, బారికేడింగ్ మరియు లేబర్, సౌండ్ సిస్టమ్ & నీరు మరియు ఫ్లెక్స్‌లను అందించడం. పనుల మొత్తం విలువ: రూ. 11.50 లక్షలు. 1) బిడ్ సమర్పణ ప్రారంభ తేదీ మరియు సమయం : 17-09-2025 ఉ॥ 10:00 గం॥లకు. 2) బిడ్ సమర్పణ ముగింపు మరియు సమయం : 19-09-2025 ఉ 10.00 గం॥లకు. 3) ధర బిడ్ ప్రారంభ తేదీ : 19 -09-2025 ఉ॥ 10:30 గం॥లకు. సంప్రదించవలసిన అధికారుల పేరు మరియు చిరునామా: మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ తొర్రూరు మునిసిపాలిటీ మొబైల్ : 9347945697. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో https://tender.telangana.gov.in/ లో మరియు ఆఫీస్ పనివేళల్లో చూడవచ్చు.

DIPR.RO.No.8181-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-09-2025 సం/- కమీషనర్, తొర్రూర్ మునిసిపాలిటీ



**POST-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(12) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AND SUBSEQUENT AMENDMENTS THERETO, FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF:**

**NACL INDUSTRIES LIMITED**

Registered Office: No: 8-2-248/1-7-78, Plot No.12-A, C-Block, Lakshmi Towers, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500082, Telangana, India.
Tel: +91 40 2440 5100; Fax: +91 40 3070 2299; Website: www.naclind.com

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 5,24,62,320 (FIVE CRORE TWENTY FOUR LAKHS SIXTY TWO THOUSAND THREE HUNDRED TWENTY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹ 1/- (RUPEE ONE EACH) ("EQUITY SHARE") OF NACL INDUSTRIES LIMITED (THE "TARGET COMPANY"), REPRESENTING 26.00% (TWENTY SIX PERCENT) OF THE VOTING SHARE CAPITAL FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY, BY COROMANDEL INTERNATIONAL LIMITED ("ACQUIRER") PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED (THE "SEBI (SAST) REGULATIONS")(THE "OPEN OFFER" OR "OFFER").**

This post-offer advertisement is being issued by JM Financial Limited ("**Manager to the Offer**"), for and on behalf of the Acquirer in respect of the Offer to the Public Shareholders of the Target Company, pursuant to and in compliance with Regulation 18(12) of the SEBI (SAST) Regulations ("**Post-Offer Advertisement**"). The detailed public statement dated March 19, 2025 ("**Detailed Public Statement**" or "**DPS**"), with respect to the aforementioned Open Offer was published on March 20, 2025 in the following newspapers: (i) Financial Express; (ii) Jansatta; (iii) Navshakti; and (iv) Surya (Surya, being the regional language newspaper of the place where the equity shares of the Target Company are listed and where registered office of the Target Company is situated) (Hyderabad Edition) (collectively, "**Newspapers**") by the Manager to the Offer on behalf of the Acquirer, in compliance with the SEBI (SAST) Regulations.

This Post-Offer Advertisement should be read in continuation of, and in conjunction with:

(a) public announcement dated March 12, 2025 ("**Public Announcement**" or "**PA**");
(b) the DPS;
(c) corrigendum to Public Announcement, Detailed Public Statement and Draft Letter of Offer dated March 28, 2025 and published in all Newspapers in which the DPS was published on March 29, 2025 ("**Corrigendum**");
(d) the letter of offer dated August 12, 2025 ("**Letter of Offer**" or "**LoF**");
(e) the pre-offer advertisement and corrigendum dated August 20, 2025 with respect to the Open Offer, published in Financial Express, Jansatta, Navshakti on August 21, 2025 and Surya on August 22, 2025 ("**Pre-Offer Advertisement-cum-Corrigendum**")
(f) Addendum to DPS, LoF and Pre-Offer Advertisement-cum-Corrigendum dated September 05, 2025 and published in Newspapers on September 06, 2025 ("**Addendum and Public Notice**")

This Post-Offer Advertisement is being published in all Newspapers in which the DPS, the Pre-Offer Advertisement-cum-Corrigendum and Addendum and Public Notice were published.

Capitalized terms used but not defined in this Post-Offer Advertisement have the meanings assigned to such terms in the LOF and the Pre-Offer Advertisement cum-Corrigendum.

The Public Shareholders are requested to kindly note the following information related to the Offer:

| | | |
|---|---|---|
| 1. | **Name of the Target Company** | NACL Industries Limited |
| 2. | **Name of the Acquirer and PAC** | Coromandel International Limited (the "**Acquirer**"). There are no persons acting in concert with the Acquirer in relation to this Offer. |
| 3. | **Name of the Manager to the Offer** | JM Financial Limited |
| 4. | **Name of the Registrar to the Offer** | KFin Technologies Limited |
| 5. | **Date of the opening of the Offer** | August 22, 2025 (Friday) |
| | **Date of closure of the Offer** | September 9, 2025 (Tuesday) |
| 6. | **Date of payment of consideration** | September 12, 2025 (Friday) |

**7. Details of the acquisition:**

| Sr. No. | Particulars | Proposed in the Open Offer Document | | Actuals | |
|---|---|---|---|---|---|
| 7.1 | Offer Price | INR 76.70 per Equity Share | | INR 76.70 per Equity Share | |
| 7.2 | Aggregate number of shares tendered | 5,24,62,320(1)(4) | | 5,435 | |
| 7.3 | Aggregate number of shares accepted | 5,24,62,320(1)(4) | | 5,435 | |
| 7.4 | Size of the Offer (Number of shares multiplied by Offer Price per share) | INR 4,02,38,59,944(1) | | INR 4,16,865 | |
| | | **Number** | **% of Voting Share Capital** | **Number** | **% of Voting Share Capital** |
| 7.5 | Shareholding of Acquirer before the SPA / Public Announcement | Nil | Nil | Nil | Nil |
| 7.6 | Shares acquired by the Acquirer by way of SPAs | 10,69,07,146(2) | 52.98%(2) | 10,69,07,146(2) | 52.98%(2) |
| 7.7 | Shares acquired by the Promoter by way of Offer | 4,26,13,065(4) | 21.12%(4) | 5,435 | 0.003% |
| 7.8 | Shares acquired after the DPS | Nil | Nil | Nil (3) | Nil(3) |
| 7.9 | Post-Offer shareholding of the Acquirer | 14,95,20,211 | 74.10% | 10,69,12,581 | 52.99% |
| 7.10 | Pre-Offer shareholding of the Public | 4,26,13,065(5) | 21.12%(5) | 9,48,70,998(6) | 47.02%(6) |
| 7.11 | Post-Offer shareholding of the Public | Nil *(assuming all the Equity Shares held by Public Shareholders as above are accepted)* | Nil | 9,48,65,563(6) | 47.01%(6) |

***Notes:***

1. *Assuming full acceptance under the Open Offer.*
2. *As disclosed in paragraph 2.1.16 of Part 2.1 (Background to the Open Offer) of Section 2 (Details of the Open Offer) of the LoF, pursuant to the Acquirer having deposited 100% of the Maximum Consideration in the Escrow Account in cash and pursuant to the receipt of the Required Statutory Approval, on August 8, 2025, the Acquirer has completed the acquisition of the Promoter Sale Shares as per the terms of the Promoter SPA, the Tag Holder 1 Sale Shares as per the terms of the Tag Holder 1 SPA and the Tag Holder 2 Sale Shares as per the terms of the Tag Holder 2 SPA.*
3. *Apart from the Equity Shares set out in paragraphs 7.6 and 7.7, the Acquirer has not acquired any Equity Shares of the Target Company.*
4. *The Acquirer had made the open offer for acquiring up to 26% of the Voting Share Capital from the public shareholders of the Target Company in accordance with Regulation 7(1) of the SEBI (SAST) Regulations i.e. 5,24,62,320 Equity Shares. Public Shareholders eligible to participate in the Open Offer exclude the Acquirer, the parties to SPAs (viz. KLR Products Limited (Promoter Seller), Mrs. Kanumuru Lakshmi Raju (Promoter), Bright Town Investment Advisor Private Limited (Promoter Group Party), (Agro Life Science Corporation (Tag Holder Seller 1)) and Krishi Rasayan Exports Private Limited) (Tag Holder Seller 2) and persons deemed to be acting in concert with them ("**Excluded Persons**")). Therefore, excluding the shares held by the Excluded Persons, the balance public shareholding is less than 26% of the Voting Share Capital. However, the Excluded Persons may sell all or part of their shares in the open market. If such a situation had arised, the eligible public shareholding would have increased. Therefore, as a matter of abundant caution, the Acquirer had made the open offer for up to 26% of the Voting Share Capital as per the mandatory requirement of the SEBI (SAST) Regulations.*
5. *Pre-offer shareholding of public is as on the Identified Date (i.e. August 7, 2025). This includes 3,53,332 employee stock options which shall vest prior to March 31, 2026. This does not include shares held by Excluded Persons.*
6. *Post consummation of transactions contemplated under Promoter SPA, the Acquirer has acquired control of the Target Company and the Erstwhile Promoters (viz. KLR Products Limited (Promoter Seller), Mrs. Kanumuru Lakshmi Raju (Promoter), Bright Town Investment Advisor Private Limited (Promoter Group Party)) have been re-classified from shareholders in the 'promoter and promoter group' category to the 'public' category of the Target Company with effect from August 8, 2025, in accordance with Regulation 31A(10) of the SEBI (LODR) Regulations. Includes balance 5,22,57,933 shares representing 25.90% of Voting Share Capital held by Excluded Persons.*

**8. Other Information:**

(a) The Acquirer and its respective directors accept full responsibility for the information contained in this Post-Offer Advertisement (other than such information as has been obtained from public sources or provided by or relating to and confirmed by the Manager, the Target Company and/or the Sellers).
(b) All references to "Rs." or "INR" are references to the Indian Rupees and any discrepancy in any amounts as a result of multiplication or totaling is due to rounding off.
(c) A copy of this Post-Offer Advertisement is expected to be available on the websites of SEBI (www.sebi.gov.in), BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com).

**Issued on behalf of Acquirer by Manager**

| MANAGER TO THE OFFER | REGISTRAR TO THE OFFER |
|---|---|
| JM FINANCIAL | KFINTECH EXPERIENCE TRANSFORMATION |
| **JM Financial Services Limited**<br>**Corporate Identity Number**: L67120MH1986PLC038784<br>**Address**: 7th Floor, Cnergy, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai - 400025, India<br>**Tel. No.**: +91 22 6630 3030<br>**Fax**: +91 22 6630 3330<br>**Email ID**: naclopenoffer@jmfl.com<br>**Website**: www.jmfl.com<br>**Contact Person**: Ms. Prachee Dhuri<br>**SEBI Registration No.**: INM000010361<br>**CIN**: L67120MH1986PLC038784 | **KFin Technologies Limited**<br>**Corporate Identity Number**: L72400MH2017PLC444072<br>**Address**: Selenium, Tower B, Plot No – 31 and 32, Financial District, Serilingampally, Hyderabad, Rangareddy - 500 032, Telangana, India<br>**Tel. No.**: +91 40 6716 2222; **Fax**: +91 40 67161563<br>**Email ID**: nacl.openoffer@kfintech.com<br>**Website**: www.kfintech.com<br>**Contact Person**: M. Murali Krishna<br>**SEBI Registration No.**: INR000000221<br>**CIN**: L72400MH2017PLC444072 |

**Date:** September 16, 2025
**Place:** Hyderabad / Mumbai

Adfactors 441/25

సూర్య
హైదరాబాద్
బుధవారం
17 సెప్టెంబర్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# నిరుద్యోగ నిర్మూలన దిశగా నవభారత్!

భారతదేశంలో నిరుద్యోగం అనేది ఎప్పటికీ ప్రధాన సమస్యగా ఉంది. ఉద్యోగాలు లభిస్తున్నాయా, యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయా అన్నది ప్రతి ఒక్కరి జీవితానికి, దేశ ఆర్థిక పరిస్థితికి చాలా ముఖ్యమే. ఇటీవల మూడు నెలల గణాంకాలు చూపిస్తున్నట్లుగా, నిరుద్యోగం కొంత తగ్గి, ఉద్యోగ మార్కెట్ పునరుద్ధరణకు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం గణాంకాలకే కాదు, దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, పురుషులు మరియు మహిళలలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి.నిరుద్యోగం తగ్గడం అంటే కేవలం ఉద్యోగాలు లభించడం మాత్రమే కాదు. దీని ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది, సమాజంలో స్థిరత్వం పెరుగుతుంది, దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది. అలాగే, మహిళల ఉపాధి అవకాశాలు పెరగడం, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి, సాంకేతికత ఆధారిత ఉద్యోగాలువలి కూడా నిరుద్యోగం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యాన్ని బట్టి, భారతదేశంలో నిరుద్యోగం తగ్గిన విధానం, ప్రధాన కారణాలు మరియు భవిష్యత్తులో ఉపాధి స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలను విశ్లేషించడం అవసరం. ఇది గణాంకాల నుండి మొదలై, దేశ ఆర్థికాభివృద్ధి, సమాజంలో ప్రతి వర్గానికి లభించే లాభాల వరకు మొత్తం పరిస్థితిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. భారతదేశంలో నిరుద్యోగం అనేది ఎప్పటికీ ముఖ్యమైన సమస్య. ఉద్యోగాలు లభిస్తున్నాయా, యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయా అన్నది ప్రతి ఒక్కరి జీవితానికి, దేశ ఆర్థిక పరిస్థితికి చాలా ప్రభావం చూపిస్తుంది. ఇటీవల మూడు నెలల గణాంకాలు చూపిస్తున్నట్లుగా, నిరుద్యోగం కొంత తగ్గి, ఉద్యోగ మార్కెట్ పునరుద్ధరణకు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం గణాంకాలకే కాదు! గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, పురుషులు మరియు మహిళలలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం మూడు నెలలుగా తగ్గుతోంది. మే 2025 లో 5.1% ఉన్న నిరుద్యోగ రేటు ఆగస్టులో 4.3%కి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో కూడా నిరుద్యోగం సుమారు 6.7%కి తగ్గింది. మొత్తం వర్కర్ పాపులేషన్ రేషియో జూన్ 2025 లో 51.2% ఉండగా, ఆగస్టులో 52.2%కి పెరిగింది. ఈ గణాంకాలు, దేశంలో ఉద్యోగ అవకాశాలు స్థిరంగా పెరుగుతున్న సంకేతాలను సూచిస్తున్నాయి.

మహిళల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. జూన్ 2025 లో 30.2% ఉన్న మహిళల డబ్ల్యు పి ఆర్ ఆగస్టులో 32%కి చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 33.6% నుండి 35.9%కి, పట్టణ ప్రాంతాల్లో 22.9% నుండి 23.8%కి పెరిగింది. మహిళల ఎల్ ఎఫ్ పి ఆర్ (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ) కూడా రెండు నెలలుగా పెరుగుతూ 33.7%కి చేరింది. ఇది, మహిళలు ఉద్యోగాలకు మరింత ఆకర్షితులవుతున్నారని సూచిస్తుంది.నిరుద్యోగం తగ్గడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదట, వ్యవసాయ రంగం పునరుజ్జీవనం. వర్షాకాలపు పంటలు, సీజనల్ పనులు గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించాయి. రెండవది, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల్లో కొత్త ఉద్యోగాల వేగంగా భర్తీ కావడం, యువతకు స్థిర ఉపాధి అవకాశాలు కల్పించాయి. మూడవది, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు. యువతకు నైపుణ్యాలు, శిక్షణలు అందించడం ద్వారా వారు ఉద్యోగ మార్కెట్లో సులభంగా అడ్జస్ట్ కావచ్చు. అలాగే, ఆర్థిక వృద్ధి మరియు పెట్టుబడులు కీలకంగా పని చేశాయి. దేశీయ డిమాండ్ పెరగడం, పరిశ్రమలు విస్తరించడం, ఎం ఎస్ఎంఈ రంగంలో పెట్టుబడులు పెరగడం ఉద్యోగ అవకాశా లను పెంచాయి. చివరగా, మహిళా శక్తివంతీకరణ కూడా ఉపాధి వృద్ధికి తోడ్పడింది.భవిష్యత్తులో నిరుద్యోగం మరింత తగ్గించడానికి కొన్ని సూచనలు ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ కేంద్రాలను మరింత విస్తరించడం, యువతకు ఆధునిక పరిశ్రమ నైపుణ్యాలు, ఐటి, డిజిటల్ నైపుణ్యాలు నేర్పడం ముఖ్యం. సాంకేతికత ఆధారిత ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం, స్టార్టప్, ఫ్రీలాన్సింగ్ అవకాశాలను పెంచడం కూడా అవసరం. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగాలు సృష్టించవచ్చు. మహిళా శక్తివంతీకరణకు ప్రత్యేక పాలసీలు, సబ్సిడీలు, శిక్షణలు కొనసాగించడం అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో ఎంజిఎన్ ఆర్ ఈ జి ఏ వంటి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించడం కూడా సహాయపడుతుంది.

మూడు నెలల నిరుద్యోగం తగ్గిన గణాంకాలు, ఉపాధి స్థితి స్థిరంగా మెరుగవుతున్న సంకేతాలను చూపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మహిళలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా పెరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాలు కొంత వ్యత్యాసాన్ని చూపుతున్నప్పటికీ, మొత్తం పరిస్థితి సానుకూలం. భవిష్యత్తులో, సూచించిన చర్యలు కొనసాగిస్తే, నిరుద్యోగం మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి.

2025 ఆగస్టులో భారతదేశంలో నిరుద్యోగం 5.1%కి తగ్గడం ఆర్థిక పునరుద్ధరణకు చిహ్నం. నిరుద్యోగం స్థాయిని స్థిరంగా తగ్గించడానికి, నైపుణ్యాభివృద్ధి, సాంకేతికత, ఎస్ ఎం ఈ విస్తరణ, మహిళా శక్తివంతీకరణ వంటి చర్యలను నిరంతరం తీసుకోవడం అవసరం. ఈ చర్యలు అమలు అవుతే, భారత యువతకు మరింత ఉపాధి అవకాశాలు లభిస్తాయి, దేశ ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది, సమాజంలో జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.భారతదేశంలో ఉద్యోగ అవకాశాల విస్తరణలో కొన్ని ప్రత్యేక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా సాంకేతిక రంగం, స్టార్టప్ పరిశ్రమలు, మరియు డిజిటల్ సేవల రంగం ఇటీవల వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల్లో యువతకు అనేక కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. ప్రత్యేకంగా ఐటి, సాఫ్ట్వేర్, డేటా అనలిటిక్స్, ఏఐ, మరియు డిజిటల్ మార్కెటింగ్ వంటి రంగాల్లో నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉద్యోగాలు ఏర్పడుతున్నాయి.మరో ముఖ్య అంశం ఎంఎస్ ఎం ఈ (మైక్రో, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు) విస్తరణ. ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్న కారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాల సృష్టి వేగం పుంజుకుంటోంది. ఎం ఎస్ ఎం ఈ రంగం చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, పారిశ్రామిక ఉత్పత్తులు, సేవా రంగాలనుఅన్నీ కలిపి దేశ ఆర్థిక వ్యవస్థలో పునరుద్ధరణను దోహదం చేస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు, పన్ను సబ్సిడీలు, మరియు ఋణ మద్దతు పథకాలు ఎం ఎస్ ఎం ఈ లను మరింత మద్దతు అందిస్తున్నాయి.

వ్యవసాయ రంగం కూడా ఉపాధి సృష్టిలో కీలకంగా ఉంది. ఫ్యాషన్ మరియు ఆహార పరిశ్రమల లో ప్రాసెసింగ్, ఎక్స్పోర్ట్ రంగాలు, అలాగే వ్యవసాయ-పరిసర వ్యాపారాలు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నాయి. రైతులు మాత్రమే కాకుండా, వ్యవసాయ పరిసర ప్రాంతాల్లో యువత, మహిళలు కూడా ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి స్థాయిని పెంచడంలో సహాయపడుతోంది.ప్రముఖ ప్రభుత్వ పథకాలు కూడా ఉపాధి పెంపుకు పెద్ద సహకారం అందిస్తున్నాయి. ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఏ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ ఉద్యోగాలు, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా యువతకు ట్రైనింగ్, మద్దతులన్నీ కలిపి నిరుద్యోగం తగ్గించడంలో సహాయపడుతున్నాయి. స్టార్టప్ ఇండియా,స్టాండ్ అప్ ఇండియా వంటి పథకాలు యువతను వ్యాపారంలో అడుగిడానికి ప్రోత్సహిస్తున్నాయి, తద్వారా కొత్త ఉద్యోగాలు వస్తున్నాయి.

మహిళల ఉపాధి అవకాశాలను పెంచడం కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయి. వీటి ఉద్దేశ్యం మహిళలు ఆర్థికంగా స్వతంత్రం అవ్వడం మాత్రమే కాక, ఉద్యోగ మార్కెట్లో స్థిరమైన పాత్రను పొందడం.స్వయం సహాయక సంఘాలు, సిల్ ఇండియా మిషన్ ,డిజిటల్ లిటరసీ స్కీం వంటి కార్యక్రమాలు మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఇది మహిళలకు ఆర్థిక, సామాజికంగా శక్తివంతం చేస్తుంది.


రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా ప్రాంతీయ విధానాలు తీసుకుంటున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణ ఉపాధి సృష్టి, యువత స్కిల్ డెవలప్మెంట్, ఐటి పార్కులు, మెకానికల్ మరియు ఆటోమోటివ్ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు అవుతున్నాయి. ఈ విధానం రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఉపాధి సమస్యను తగ్గించడానికి దోహదపడుతుంది.ఇవి కాకుండా, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు కూడా పెద్దగా పెరుగుతున్నాయి. రిటైల్, ఫైనాన్స్, హెల్త్కేర్, టూరిజం, హాస్పిటాలిటీ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరిస్తున్నాయి. ప్రత్యేకంగా కోవిడ్ -19 తరువాత, డిజిటల్ సేవల విస్తరణ వల్ల ఫ్రీలాన్సింగ్, గిగ్ ఎకానమీ ఉద్యోగాలు కొత్తగా వచ్చాయి.ఇలాంటి సమగ్ర విధానాలు, పథకాలు, పెట్టుబడులు కలిసి, భారతదేశంలో ఉద్యోగ స్థాయిని స్థిరంగా పెంచడానికి, నిరుద్యోగాన్ని తగ్గించడానికి, మరియు యువతకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలను అందించడానికి దోహదపడుతున్నాయి.

భారతదేశంలో నిరుద్యోగం తగ్గిన విధానం ఒక సానుకూల మార్గదర్శక చిహ్నం. ఇది కేవలం గణాంకాలకే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థలో, సమాజంలో మరియు యువతలో పునరుజ్జీవనానికి సంకేతం. ఉద్యోగ అవకాశాలు పెరగడం, మహిళల, యువతకి కొత్త అవకాశాలు కల్పించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమానమైన అభివృద్ధివి దేశానికి స్థిరమైన, సమగ్ర వృద్ధి వైపు దారితీస్తున్నాయి.భవిష్యత్తులో, యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళల శక్తివంతీకరణ, పరిశ్రమలకు పెట్టుబడులు, సాంకేతికత ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి చర్యలను కొనసాగించడం అత్యంత అవసరం. ఈ విధమైన సమగ్ర ప్రయత్నాలు కొనసాగితే, నిరుద్యోగ సమస్యను స్థిరంగా తగ్గించడం మాత్రమే కాక, దేశ ఆర్థిక స్థిరత్వం, సామాజిక సమతాస్థితి మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం సాధ్యమవుతుంది.

# సెవన్ సిస్టర్స్

■ దేశం నాలుగు దిశల్లో వేర్వేరు భౌగోళిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు ■ ఆర్థికంగా, రాజకీయంగా ముందంజలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాలు ■ మౌలిక సదుపాయాల కొరత, ఆర్థిక వెనుకబాటు, భద్రతా సమస్యలతో ఈశాన్య రాష్ట్రాలు ■ సంస్కృతి, ఆర్థికం, భద్రత, సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమాన దృష్టి అవసరం ■ విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు అత్యవసరం

తేజస్వి
హైదరాబాద్




భారతదేశం అనేది అనేక సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలతో నిండిన విశాల దేశం. ఈ దేశానికి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం అన్న నాలుగు దిశల్లో వేర్వేరు భౌగోళిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు ఉన్నాయి. అయితే దేశ భద్రత, అభివృద్ధి, సార్వభౌమత్వం విషయానికి వస్తే ఈశాన్య రాష్ట్రాలు ప్రత్యేక ప్రాధాన్యం కలిగి ఉంటాయి. ఎందుకంటే ఇవి నేరుగా విదేశీ దేశాలతో సరిహద్దులు పంచుకుంటూ, జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐదు రాష్ట్రాలను పర్యటించి, అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ పర్యటనల ద్వారా కేంద్రం అభివృద్ధి పట్ల చూపుతున్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపించింది. అయితే మరోవైపు ఈశాన్య రాష్ట్రాలకు అవసరమైనంత ప్రాధాన్యం ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ రాష్ట్రాలు ఆర్థికంగా, రాజకీయంగా ముందంజలో ఉంటే, ఈశాన్య రాష్ట్రాలు మాత్రం మౌలిక సదుపాయాల కొరత, ఆర్థిక వెనుకబాటు, భద్రతా సమస్యలతో ఇంకా కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈశాన్య రాష్ట్రాలను భారతదేశానికి విడదీయరాని భాగంగా మాత్రమే కాకుండా, సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన కేంద్రాలుగా చూడాలి. ఎందుకంటే ఇవి సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలు, సహజ వనరుల నిలయాలు, అలాగే విదేశీ సంబంధాలకూ వ్యూహాత్మకంగా అత్యంత కీలకం. కానీ చరిత్రలో చాలా కాలం వరకు ఈశాన్య రాష్ట్రాలు ప్రధాన ప్రవాహం నుండి దూరంగా ఉంచబడ్డాయి అన్న భావన ప్రజల్లో గాఢమైంది.అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాలను కేవలం సరిహద్దు కాపలాదారులుగా కాకుండా, భారత అభివృద్ధి కథలో సమాన భాగస్వాములుగా చూడాల్సిన అవసరం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారతదేశం బలంగా నిలుస్తుంది. వాటి సంస్కృతి, ఆర్థికం, భద్రత, సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమాన దృష్టి పెట్టడం అత్యవసరం.

భారతదేశం తూర్పు చివర ఉన్న ఏడు రాష్ట్రాలను మనం ఈశాన్య రాష్ట్రాలు అని పిలుస్తాం. వీటిలో అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ ఉన్నాయి. ఈ రాష్ట్రాలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నప్పటికీ మిగతా భారతదేశంతో నేరుగా కలిసే మార్గం చాలా పరిమితంగా ఉంటుంది. పశ్చిమ బెంగాల్లోని సిలిగురి కారిడార్ అనే సన్నని భూభాగం ద్వారానే ఈశాన్య రాష్ట్రాలు దేశ ప్రధాన భాగంతో ముడిపడి ఉంటాయి. అందువల్ల ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా ఎంతో సున్నితమైనది అని భావించబడుతుంది. ఈ రాష్ట్రాలు కేవలం భారత అంతర్గత భౌగోళికతలోనే కాకుండా అంతర్జాతీయ సంబంధాల్లో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో కొన్ని చైనా, మయన్మార్, భూటాన్, బంగ్లాదేశ్ దేశాలతో నేరుగా సరిహద్దులు పంచుకుంటాయి. అరుణాచల్ ప్రదేశ్ చైనా, మయన్మార్, భూటాన్లతో, అస్సాం భూటాన్, బంగ్లాదేశ్లతో, నాగాలాండ్, మణిపూర్, మిజోరం మయన్మార్తో, త్రిపుర, మేఘాలయ బంగ్లాదేశ్తో విస్తారమైన సరిహద్దులు కలిగి ఉన్నాయి. ఈ కారణంగా ఈశాన్య రాష్ట్రాలు వాణిజ్యం, రవాణా, సాంస్కృతిక మార్పిడి, భద్రతా వ్యూహాలు అన్నింటికీ ఒక వంతెనలా, ఒక అడ్డుగోడలా పనిచేస్తాయి.

ఈశాన్య రాష్ట్రాల చరిత్ర కూడా ప్రత్యేకమే. వలస పాలన కాలంలో ఈ ప్రాంతాలు పెద్దగా అభివృద్ధి చెందలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తిరుగుబాటు సమస్యలు, భౌగోళిక కష్టాలు, కేంద్రంతో సమన్వయం లోపం వలన ఈ రాష్ట్రాలు మిగతా దేశంతో పోలిస్తే వెనుకబడి పోయాయి. ఈ పరిస్థితుల వలన ఇక్కడి ప్రజల్లో "మనం ప్రధాన భారత ప్రవాహంలో భాగం కాదు" అన్న భావన గాఢంగా ఏర్పడింది. ఇది నేటికీ సామాజిక, రాజకీయ సవాళ్లను కలిగిస్తోంది.ఈ రాష్ట్రాల జనాభా, సంస్కృతి, జీవనశైలి ఇతర ప్రాంతాలతో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఇక్కడ అనేక గిరిజన తెగలు నివసిస్తూ తమ ప్రత్యేక భాషలు, పండుగలు, సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు నాగాలాండ్లో నాగా తెగలు, మిజోరంలో మిజో తెగలు, మేఘాలయంలో ఖాసీ, గారో తెగలు, అరుణాచల్ ప్రదేశ్లో అనేక చిన్న తెగలు ఉన్నాయి. ఈ వైవిధ్యం భారతదేశానికి ఒక అమూల్యమైన సాంస్కృతిక సంపదగా నిలుస్తోంది. కానీ అదే సమయంలో ఈ వైవిధ్యం రాజకీయ సమన్వయానికి ఒక సవాలుగా కూడా మారింది.

భద్రతా దృష్టికోణంలో ఈశాన్య రాష్ట్రాల ప్రాధాన్యం మరింత ఎక్కువ. చైనా తరచుగా అరుణాచల్ ప్రదేశ్పై హక్కు చూపడం, మయన్మార్ సరిహద్దుల వద్ద తిరుగూటు గ్రూపులు ఉండడం, బంగ్లాదేశ్ నుండి అక్రమ వలసలు జరగడం వంటి సమస్యలు ఈ రాష్ట్రాలను అత్యంత సున్నితమైన ప్రాంతాలుగా మార్చాయి. వీటిని బలంగా ఉంచడం అంటే దేశ భద్రతను కాపాడుకోవడం అన్న మాట.ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే ఈశాన్య రాష్ట్రాలు ఒకవైపు వెనుకబాటుతనాన్ని ఇంకా ఎదుర్కొంటూనే ఉన్నప్పటికీ మరోవైపు కొత్త అవకాశాలకు వేదిక అవుతున్నాయి. రహదారులు, వంతెనలు, రైల్వేలు, విమానాశ్రయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. పర్యాటక రంగం ఈ ప్రాంతాల ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. అయినప్పటికీ విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు రావాలి.మొత్తానికి ఈశాన్య రాష్ట్రాలు కేవలం సరిహద్దు ప్రాంతాలుగానే కాకుండా భారతదేశ భవిష్యత్ అభివృద్ధికి ఒక బలమైన ఆధారంగా నిలుస్తాయి. వీటిని ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడం, సమాన అవకాశాలు ఇవ్వడం, సాంస్కృతిక గౌరవం కల్పించడం ద్వారా మాత్రమే దేశం సమగ్రంగా బలపడుతుంది.

అస్సాం ఈశాన్య భారతదేశానికి ద్వారంలాంటిది. ఈ రాష్ట్రం భౌగోళికంగా కూడా, ఆర్థికంగా కూడా మిగతా ఈశాన్య రాష్ట్రాలకు ఒక ప్రధాన కేంద్రంగా ఉంది. అస్సాంను "ఈశాన్య భారత హృదయం" అని కూడా పిలుస్తారు. దీని ద్వారా మిగతా రాష్ట్రాలు భారతదేశ ప్రధానభూభాగంతో అనుసంధానమవుతాయి. గువాహటి నగరం ఈ ప్రాంతానికి ప్రధాన ఆర్థిక, విద్యా, రాజకీయ కేంద్రంగా పనిచేస్తోంది.అస్సాం సహజ వనరులలో ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా ఇది ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన టీ తోటలతో ప్రసిద్ధి. బ్రహ్మపుత్ర నది ఒడ్డున విస్తరించి ఉన్న సారవంతమైన నేల ఈ రాష్ట్రాన్ని వ్యవసాయ పరంగా సమృద్ధిగా ఉంచింది. పండించే బియ్యం, నూనె గింజలు, తేలికపాటి పంటలు ఈశాన్య భారత ఆహార భద్రతకు ముఖ్యమైనవి. అదేవిధంగా అస్సాంలో చమురు, సహజ వాయువు నిల్వలు కూడా విస్తరించి ఉన్నాయి. దీని వలన ఇది ఆర్థికాభివృద్ధికి ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలుస్తుంది.

సాంస్కృతికంగా కూడా అస్సాం వైవిధ్యభరితమైన రాష్ట్రం. బిహు పండుగ, సత్రియ నృత్యం, స్థానిక వంటకాలు, గిరిజన సంప్రదాయాలు ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకత కలిగించాయి. అస్సాంలో అనేక తెగలు, వర్గాలు శతాబ్దాలుగా నివసిస్తూ వస్తున్నాయి. అస్సామీలు, బోడోలు, మిశింగులు, కార్బీలు వంటి అనేక తెగలు తమ భిన్న సంస్కృతులతో రాష్ట్రాన్ని వైవిధ్యభరితంగా మార్చాయి. ఈ సాంస్కృతిక సంపదను దేశానికి పరిచయం చేయడం అంటే భారత వైవిధ్యానికి మరింత వెలుగు జోడించడం.అయితే అస్సాం కూడా సమస్యల నుండి విముక్తి పొందలేదు. ఇక్కడ జాతి వివాదాలు, భాషా వివాదాలు, వలస సమస్యలు ఎప్పుడూ చర్చనీయాంశాలుగా నిలిచాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్ నుండి అక్రమ వలసల సమస్య రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపింది. దీని వలన స్థానికులలో తమ గుర్తింపు కోల్పోతున్నామనే ఆందోళన పెరిగింది. ఈ వివాదాలు కొన్ని సందర్భాల్లో హింసాత్మక ఘటనలకు కూడా దారితీశాయి. భద్రతా పరంగా అస్సాం కూడా ఒక సున్నితమైన రాష్ట్రం. కొన్ని తిరుగుబాటు గ్రూపులు గతంలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించాయి. అయితే గత పదేళ్లలో కేంద్రం మరియు రాష్ట్రం చేసిన చర్యల వలన ఈ సమస్యలు గణనీయంగా తగ్గాయి. అయినప్పటికీ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణా, ఆయుధాల చలామణి, మత్తు పదార్థాల స్మగ్లింగ్ వంటి సవాళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.ఇటీవల అస్సాం పర్యాటక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. కాజిరంగా జాతీయ పార్క్, మానస్ టైగర్ రిజర్వ్, బ్రహ్మపుత్ర నది ఒడ్డున ఉన్న ప్రకృతి సౌందర్యం ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్ర ఆర్థిక స్థితి మరింత బలపడుతుంది.మొత్తానికి అస్సాం ఈశాన్య రాష్ట్రాలకు ఒక ద్వారం మాత్రమే కాకుండా, మొత్తం భారతదేశానికి ఒక ఆర్థిక, సాంస్కృతిక బలమైన కేంద్రం. దీని సమస్యలను పరిష్కరించడం, వనరులను సద్వినియోగం చేసుకోవడం, ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచడం ద్వారా అస్సాం అభివృద్ధి చెందితే మిగతా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కూడా అది దారితీస్తుంది.

అరుణాచల్ ప్రదేశ్ ఈశాన్య రాష్ట్రాల్లో అతిపెద్ద భూభాగం కలిగిన రాష్ట్రం. పర్వతాలు, అడవులు, నదులతో నిండిన ఈ రాష్ట్రం ప్రకృతి సౌందర్యానికి నిలయం. ఇక్కడ అనేక గిరిజన తెగలు తమ స్వంత భాషలు, సంప్రదాయాలు, నమ్మకాలను కొనసాగిస్తున్నారు. వ్యూహాత్మకంగా ఈ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యం కలిగి ఉంది, ఎందుకంటే ఇది నేరుగా చైనాతో సరిహద్దు పంచుకుంటుంది. చైనా తరచుగా ఈ రాష్ట్రంపై హక్కు చూపుతూ వస్తోంది. అందువల్ల ఇది భారత రక్షణలో అత్యంత సున్నితమైన ప్రాంతంగా నిలుస్తోంది. అయినప్పటికీ విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో ఈ రాష్ట్రం ఇంకా వెనుకబడి ఉంది. ఈ ప్రాంతం ప్రకృతి సంపదలు, పర్యాటక అవకాశాలు, జలవనరులు సరిగ్గా వినియోగం చేస్తే అభివృద్ధి సాధ్యమే.

నాగాలాండ్ గిరిజన సంప్రదాయాలకు ప్రతీక. నాగా తెగలు ప్రత్యేకమైన సంస్కృతి, ఆచారాలతో నిలుస్తూ వస్తున్నాయి. హార్న్బిల్ పండుగ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. కానీ నాగాలాండ్ చరిత్రలో తిరుగుబాట్లు, వేర్పాటువాదం గాఢమైన ముద్ర వేశాయి. చాలా కాలం పాటు నాగా తిరుగుబాటు దేశ భద్రతకు పెద్ద సవాలు అయింది. ఇప్పుడది కొంత తగ్గినప్పటికీ, ప్రజల్లో నమ్మకం పెంచే విధానాలు అవసరం. ఈ రాష్ట్రం సరిహద్దు వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది, ముఖ్యంగా మయన్మార్తో సరిహద్దు కలిగి ఉండటం వలన అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు అనుసంధానమయ్యే సామర్థ్యం ఉంది.

మణిపూర్ కూడా సాంస్కృతికంగా సంపన్నమైన రాష్ట్రం. ఇక్కడి మణిపురి నృత్యం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. కానీ తిరుగుబాటు, ఉగ్రవాదం, భద్రతా సమస్యలు ఈ రాష్ట్రాన్ని చాలా కాలం కష్టాల్లోకి నెట్టాయి. గతంలో ఎఎఫ్ఎస్పిఏ చట్టం (%ూఖీూూ%) కారణంగా మానవ హక్కుల సమస్యలు తీవ్ర చర్చలకు దారితీశాయి. మయన్మార్ సరిహద్దుతో మణిపూర్ వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగి ఉంది. ఇటీవల మణిపూర్ సామాజిక ఉద్రిక్తతలు కూడా దేశ దృష్టిని ఆకర్షించాయి. ఈ సమస్యలు పరిష్కరించడానికి అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాలను విస్తరించడం తప్పనిసరి.

మిజోరం ఈశాన్య రాష్ట్రాల్లో ప్రశాంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా పేరు తెచ్చుకుంది. ఒకప్పుడు మిజో తిరుగుబాటు చరిత్రలో ఉన్నా, ఇప్పుడు శాంతి ఒప్పందాల తరువాత మిజోరం స్థిరత్వాన్ని సాధించింది. ఈ రాష్ట్రం పచ్చదనం, పర్వతాలు, సాంస్కృతిక వైవిధ్యంతో పర్యాటక కేంద్రంగా ఎదుగుతోంది. మిజోరంలో అక్షరాస్యత శాతం చాలా ఎక్కువ. విద్యలో ఇది ఆదర్శంగా నిలుస్తోంది. అయితే రవాణా సౌకర్యాలు ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. మయన్మార్ సరిహద్దు కారణంగా ఇక్కడ స్మగ్లింగ్, వలస సమస్యలు అప్పుడప్పుడు తలెత్తుతున్నాయి.

త్రిపుర చిన్న రాష్ట్రం అయినప్పటికీ వ్యూహాత్మకంగా కీలకమైనది. ఇది దాదాపు పూర్తిగా బంగ్లాదేశ్తో సరిహద్దులు పంచుకుంటుంది. ఈ రాష్ట్రంలో బంగ్లాదేశ్ సాంస్కృతిక ప్రభావం కూడా బలంగా కనిపిస్తుంది. త్రిపురలో బంగ్లా భాష మాట్లాడే వారు ఎక్కువ. ఇక్కడ కూడా వలస సమస్యలు రాజకీయంగా ప్రభావం చూపుతాయి. త్రిపురలో సహజ వనరులు పరిమితంగానే ఉన్నప్పటికీ, సాంస్కృతిక సంపద, చరిత్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపునిచ్చాయి. అభివృద్ధి కోసం త్రిపుర బంగ్లాదేశ్తో వాణిజ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలి. మేఘాలయ తన పేరు లాగే మేఘాల మధ్య విస్తరించి ఉంటుంది. ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గుహలు, పర్వతాలు ఈ రాష్ట్రాన్ని పర్యాటక పరంగా అమూల్యంగా మార్చాయి. మేఘాలయలో ఖాసీ, గారో, జయింటియా తెగలు నివసిస్తూ తమ ప్రత్యేక సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. ఇక్కడ "లివింగ్ రూట్ బ్రిడ్జెస్" అనే వేర్లతో తయారైన సహజ వంతెనలు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. ఈ రాష్ట్రం కూడా బంగ్లాదేశ్తో సరిహద్దులు పంచుకుంటూ వ్యూహాత్మకంగా ప్రాధాన్యం కలిగి ఉంది. పర్యాటకం, హైడ్రో పవర్, గనులు మేఘాలయ అభివృద్ధికి ప్రధాన ఆధారాలు.నాగాలాండ్ ఈశాన్య భారతదేశంలో ఒక ప్రత్యేకత కలిగిన రాష్ట్రం. ఇది మయన్మార్తో అంతర్జాతీయ సరిహద్దు పంచుకుంటుంది. ఈ భౌగోళిక ప్రత్యేకత వల్ల నాగాలాండ్ కేవలం భారతదేశ సరిహద్దు రాష్ట్రం మాత్రమే కాకుండా,వ్యూహాత్మకంగా కూడా కీలక స్థానం కలిగింది.

నాగాలాండ్లో 16కి పైగా ప్రధాన గిరిజన తెగలు నివసిస్తున్నాయి. ప్రతీ తెగకు తనకంటూ ఒక ప్రత్యేక భాష, సంప్రదాయం, దుస్తులు, వంటకాలు, సంగీతం ఉన్నాయి. ఈ వైవిధ్యం నాగాలాండ్కి "సాంస్కృతిక మ్యూజియం" లాంటి గుర్తింపుని తెచ్చింది. ప్రతి సంవత్సరం జరగే హార్న్బిల్ ఫెస్టివల్ ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందింది. ఈ పండుగలో నాగాలాండ్ తెగల నృత్యాలు, సంగీతం, కళలు, వంటకాలు ప్రదర్శించబడతాయి. దీని వలన పర్యా టక రంగంలో కూడా ఈ రాష్ట్రానికి మంచి పేరు వచ్చింది.అయితే నాగాలాండ్ చరిత్ర తిరుగుబాట్లతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్యం తర్వాతే కొన్ని గిరిజన గ్రూపులు "వేరు దేశం కావాలి" అన్న భావనతో తిరుగుబాట్లు ప్రారంభించాయి. దీని ఫలితంగా సాయుధ ఘర్షణలు, హింసా సంఘటనలు చోటుచేసుకున్నాయి. చాలా కాలం వరకు కేంద్రం ఈ రాష్ట్రంలో 'ఆర్మేడ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్ ' ను అమలు చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితి ప్రజల్లో భయం, కేంద్ర ప్రభుత్వంపై అనుమానం పెంచింది.

ఆర్థికంగా నాగాలాండ్ ఇంకా వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటి. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. పర్వత ప్రాంతం కావడంతో పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. అయితే పర్యాటకం, హస్తకళలు, సంగీతం, క్రీడలు వంటి రంగాల్లో రాష్ట్రానికి మంచి అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యువత రాక్ సంగీతం, ఫుట్బాల్, క్రికెట్ వంటి రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారు.మరో ముఖ్య అంశం నాగాలాండ్ సమాజంలో క్రైస్తవ మత ప్రభావం ఎక్కువ. దాదాపు 90% జనాభా క్రైస్తవులు. దీని వలన నాగాలాండ్ సాంస్కృతికంగా భారతదేశం మిగతా రాష్ట్రాలతో భిన్నంగా ఉంటుంది. ఈ మతపరమైన ప్రత్యేకత కొన్నిసార్లు "మనమూ వేరే" అన్న భావనను పెంచినప్పటికీ, నాగాలాండ్ సంస్కృతి మొత్తం భారత వైవిధ్యానికి ఒక గొప్ప భాగమే.భవిష్యత్తులో నాగాలాండ్కి స్థిరమైన శాంతి తీసుకురావడం, అభివృద్ధి ప్రాజెక్టులను వేగంగా అమలు చేయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా యువతకు ఉపాధి, విద్య, క్రీడా అవకాశాలు ఇవ్వగలిగితే, ఈ రాష్ట్రం కూడా మిగతా ఈశాన్య రాష్ట్రాల్లాగే జాతీయ ప్రవంతిలో మరింత బలంగా మిళితమవుతుంది.ఈ ఏడు రాష్ట్రాలన్నింటికీ తమతమ ప్రత్యేకతలు, సమస్యలు, అవకాశాలు ఉన్నాయి. ఒక్కో రాష్ట్రం వెనుకబడి ఉన్నా కూడా వాటి సాంస్కృతిక, ఆర్థిక, భౌగోళిక ప్రాధాన్యం దేశానికి అత్యంత కీలకం. వీటిని సమాన దృష్టితో అభివృద్ధి చేయడం ద్వారానే భారతదేశం సమగ్రతను సాధించగలదు.

ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా, సాంస్కృతికంగా, భాషాపరంగా ఇతర భారతీయ ప్రాంతాలతో పోలిస్తే చాలా భిన్నంగా ఉన్నాయి. ఉత్తరం%-%దక్షిణం రాష్ట్రాలు ఎక్కువగా హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, బెంగాలీ వంటి ప్రధాన భారతీయ భాషలలో ఏదో ఒకటి మాట్లాడుతుంటే, ఈశాన్య ప్రాంతంలో వందలాది గిరిజన భాషలు ఉన్నాయి. వీటిలో అనేక భాషలు లిపి లేకుండా కేవలం మౌఖిక సంప్రదాయాల ద్వారా కొనసాగుతున్నాయి. ఈ కారణంగా దేశం మిగతా ప్రాంతాల ప్రజలతో సహజమైన సంభాషణ, కలయిక కష్టతరంగా మారింది.

భౌగోళికంగా ఈశాన్య ప్రాంతం మొత్తం "చికెన్ నెక్" (సిలిగురి కారిడార్) అనే సన్నని భూభాగం ద్వారా మిగతా భారతదేశంతో అనుసంధానం అవుతుంది. రవాణా సౌకర్యాలు చాలా పరిమితంగా ఉండడం వల్ల వాణిజ్యం, ఉద్యోగాలు, సాంస్కృతిక మార్పిడి సహజంగానే తగ్గాయి. అందువల్ల ఉత్తరం%-%దక్షిణం రాష్ట్రాలలాగా ఈశాన్య రాష్ట్రాలు ఒకే మార్కెట్లో, ఒకే జీవనశైలిలో లీనమయ్యే అవకాశం తక్కువైంది.మరొక ప్రధాన కారణం చరిత్ర. ఈశాన్య రాష్ట్రాల్లో అనేక తెగలు తమ వేర్పాటువాద భావాలను కొనసాగించాయి. 1950ల నుండి 1980ల వరకు సాయుధ తిరుగుబాట్లు ఈశాన్యాన్ని కుదిపేశాయి. కేంద్ర ప్రభుత్వం తరచుగా సైనిక చట్టాలను (%ూఖీూూ%) అమలు చేయాల్సి వచ్చింది. ఈ కారణంగా అక్కడి ప్రజలు "మేము దేశం మిగతా భాగానికి వేరే" అనే మానసికతతో పెరిగారు. ఉత్తరం%-%దక్షిణం రాష్ట్రాల్లో అభివృద్ధి, ఉద్యోగావకాశాలు ఎక్కువగా దక్కుతుండగా, ఈశాన్యంలో అది తక్కువగానే ఉండటం కూడా విభజన భావనను పెంచింది.

సాంస్కృతిక వైవిధ్యం కూడా మిళితమయ్యే ప్రక్రియలో ఒక అడ్డంకిగా మారింది. ఉదాహరణకు నాగాలాండ్, మిజోరం వంటి రాష్ట్రాలలో క్రైస్తవ మతం ప్రధానంగా ఉండగా, భారతదేశం మిగతా ప్రాంతాల్లో హిందూ, ముస్లిం, సిక్కు, జైన మతాల ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ మత వైవిధ్యం కూడా సామాజిక కలయికను తగ్గించింది.ఉద్యోగాలు, విద్య కోసం ఈశాన్య రాష్ట్రాల యువత పెద్ద ఎత్తున దేశంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళినా, వారు అక్కడ తరచుగా జాత్యహంకారానికి, వివక్షకు గురవుతున్నారు. వారి రూపం, భాష, ఆచారాలు వేరుగా ఉండటం వలన వారిని "ఇండియన్లా కాకుండా" చూసే ధోరణి దేశంలోని పలు ప్రాంతాల్లో ఇంకా ఉంది. ఇది వారిని మానసికంగా దూరంగా ఉంచే ఒక కారణం.అంతేకాక, మీడియా, సినిమా, సంగీతం వంటి సాంస్కృతిక రంగాల్లో ఉత్తరం%-%దక్షిణం ప్రధాన ధోరణులు మాత్రమే ప్రాచుర్యం పొందుతుంటాయి. ఈశాన్య రాష్ట్రాల కళ, సంస్కృతి, క్రీడలు మాత్రం జాతీయ స్థాయిలో తగిన ప్రాధాన్యం పొందలేకపోతున్నాయి. ఉదాహరణకు, మణిపూర్, మిజోరం రాష్ట్రాలు ఫుట్బాల్లో అద్భుత ప్రతిభ చూపుతున్నా, జాతీయ క్రీడా విధానాల్లో తగినంత గుర్తింపు లభించడం లేదు. ఈశాన్య రాష్ట్రాలు భారతదేశం భాగమని న్యాయపరంగా, రాజకీయంగా అంగీకరించినా, సామాజిక%-%సాంస్కృతికంగా ఇంకా పెద్ద ఎత్తున కలయిక జరగలేదు. ఉత్తరం%-%దక్షిణం రాష్ట్రాల మాదిరిగా బలమైన ప్రవంతిలో కలిసిపోవడం కష్టమవుతోంది. దీని వలన ఈశాన్య ప్రజలు తరచూ తమను వేరే వ్యక్తుల్లా భావిస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రాలు కేవలం సరిహద్దు ప్రాంతాలు మాత్రమే కాదు, భారతదేశానికి వ్యూహాత్మక, సాంస్కృతిక, ఆర్థిక ప్రాధాన్యం కలిగిన కేంద్రాలు. అస్సాం, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయబీ ఈ "సెవెన్ సిస్టర్స్" రాష్ట్రాలు దేశ అభివృద్ధిలో సమాన భాగస్వాములుగా ఉండాలి. కేంద్రం మరియు సమాజం వారిని గౌరవించి, అభివృద్ధికి, విద్య, ఉపాధికి, సాంస్కృతిక గుర్తింపుకు అవకాశాలు ఇచ్చే విధంగా ప్రయత్నిస్తే, ఈశాన్య రాష్ట్రాలు నిజంగా భారతదేశ హృదయంగా నిలుస్తాయి.

# దేశానికి నిరుద్యోగం ఒక పెద్ద సవాల్

భారతదేశం ప్రపంచంలో అత్యంత జనసంఖ్య గల దేశాలలో ఒకటిగా ఉంటుంది. ఈ దేశంలోని యువత శక్తి దేశాభివృద్ధికి మునుపెన్నడూ ముఖ్యమైనదే. కానీ, ప్రస్తుతానికి నిరుద్యోగం దేశానికి ఒక పెద్ద సవాలు అయిపోయింది. ప్రతి సంవత్సరం లక్షల మంది యువత విద్యాభ్యాసం పూర్తిచేసి కూడా ఉపాధి అవకాశాలు లేకుండా నిరుద్యోగంగా ఉంటున్నారు. ఇది వ్యక్తిగత స్థాయిలో ఆర్థిక సమస్యలు కలిగించడమే కాకుండా, సామాజిక అసమతుల్యతను పెంచే కారణంగా మారుతోంది.ప్రపంచ్ బ్యాంక్ ప్రకారం, భారతదేశంలో ఉద్యోగాల వృద్ధి రేటు మరియు జనాభా వృద్ధి రేటు మధ్య వ్యత్యాసం కారణంగా నిరుద్యోగ సమస్య అనేక ప్రాంతాల్లో తీవ్రంగా పెరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో మానవ శక్తి అవసరం తగ్గిపోవడం, ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు జరుగడం వల్ల నిరుద్యోగత చాలా ఎక్కువగా కనిపిస్తోంది. ఇది యువతను వలసగా పట్టణ ప్రాంతాలకు తరలించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా నిరుద్యోగ సమస్య తీవ్రముగా ఉంది. 2021లో విడుదలైన రాష్ట్ర ఆర్థిక నివేదిక ప్రకారం, విద్యార్హులైన యువతలో నిరుద్యోగ దరఖాస్తుల సంఖ్య లక్షలుగా నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో యువత ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాల కోసం తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఉపాధి లేకపోవడం వలన యువత నగరాలకు వలసగా వెళ్లడం, అది పట్టణ దారిద్ర్యాన్ని మరింత పెంచుతోంది. ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. జాబ్ కార్డులు, నౌకరీ మేళాలు, యువత నైపుణ్య అభివృద్ధి శిక్షణలు వంటి పథకాలు ప్రారంభించారు.

కొన్ని చోట్ల ఈ పథకాలు కొంతవరకు ఫలితాలు ఇచ్చాయి. అయితే అవి మార్కెట్ అవసరాలకు పూర్తి అనుగుణంగా పనిచేయడం లేదు. అందువలన నిరుద్యోగిత పరిస్థితి మాత్రం సమగ్రంగా పరిష్కారం పొందలేదు.ప్రైవేట్ రంగంలో అధిక ఆధారపడే పరిస్థితి కూడా సమస్యను మరింత తీవ్రతరము చేసింది. ముఖ్యంగా మైక్రో, చిన్న, మధ్యతరగతి వ్యాపారాలు (%మీవీజుం%) సరైన మద్దతు లేకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర నష్టాలులో ఉన్నాయి. దీనివల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. %జూఎ×ణ%-19 మహామారి కాలంలో %మీవీజు% రంగానికి జరిగిన ప్రభావం అంతటా ఉపాధి కొరతను మరింత పెంచింది.ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగావకాశాలు పరిమితంగా ఉండటం మాత్రమే కాదు, నైపుణ్య లోపం కూడా ప్రధాన కారణంగా నిలిచింది. విద్యా వ్యవస్థ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల, యువతకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు, ఆధ్యాత్మిక శిక్షణలు అందడం లేదు. దీంతో ఉద్యోగ అవకాశాల కోసం యువత మరింత పోటీ పడవలసి వస్తున్నది.ఇటీవల ప్రభుత్వాలు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం, స్టార్టప్ మద్దతు పథకాలు అమలు చేయడం మొదలైన మార్గాల్లో ముందడుగు వేస్తున్నాయి. కానీ దీని అమలు వ్యవస్థలో సమగ్రత లేకపోవడం, భౌతిక మౌలిక వసతుల లోపం వంటివి ప్రధాన అవరోధాలుగా ఉన్నవి.

అందుకే ప్రతి జిల్లాలో యువతకు అనుకూలంగా ఉండే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళికలు అవసరం. విద్యార్హులైన యువతకు మార్కెట్ ఆధారిత నైపుణ్య శిక్షణలు, ఉపాధి హామీ పథకాలు, %మీవీజు% రంగానికి ప్రత్యేక మద్దతులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల మధ్య సమన్వయమైన చర్యలు చేపట్టాలి. అలాంటి చర్యల వల్లే నిరుద్యోగ సమస్యపై కొంతవరకు పరిష్కారం చూపగలుగుతాయి.

తరిగోపుల నారాయణస్వామి , 9490738499


# బిజినెస్

## టాటా ఏఐఏ కొత్త ఫండ్స్ ఆవిష్కరణ: సంపద, భద్రత



భారతదేశ ఆర్థిక వృద్ధి తాకుతుండి, వినియోగం పెరుగుతోంది, జీఎస్టీ తగ్గడంతో అనేక పరిశ్రమలు ప్రోత్సాహం పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ రెండు కొత్త ఫండ్స్ ఆవిష్కరించింది. ఇవి జీవిత బీమా భద్రతను కల్పిస్తూనే దేశీ పరిశ్రమల అగ్రగామి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి దీర్ఘకాలిక సంపదను సృష్టించడమే లక్ష్యం. టాటా ఏఐఏ సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ మరియు సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ పెన్షన్ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లు భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక స్థితిని సాధించగలుగుతారు. ఈ ఫండ్స్ 2025 సెప్టెంబర్ 22 వరకు పెట్టుబడులకు అందుబాటులో ఉంటాయి. యూనిట్ ధర రూ. 10గా ప్రారంభించి, కొత్త జీఎస్టీ చట్టాల పరిధిలో ఫండ్ చార్జీలు మినహాయింపులు పొందుతాయి. ఈ ఫండ్స్ టాటా ఏఐఏ యూనిట్ లింక్డ్ సొల్యూషన్స్ ద్వారా అందుబాటులో ఉంటాయి. జీవిత బీమా కవరేజీతో పాటు దీర్ఘకాలికంగా సంపద సృష్టించుకోవడం కోసం ఈ ఫండ్స్ వినియోగదారులకు సదుపాయాలు కల్పిస్తాయి. టాటా ఏఐఏ సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్స్ భారతదేశ ఆర్థిక వృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న టాప్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మార్కెట్ లీడర్స్‌లో పెట్టుబడి అవకాశాలను ఇస్తాయి. 61 ప్రముఖ కంపెనీలలో పెట్టుబడులు క్రమశిక్షణతో విభజించబడతాయి, దీని వలన రిస్క్ తగ్గి పెట్టుబడుల లాభదాయకత పెరుగుతుంది. దీర్ఘకాలిక సంపద సృష్టి, రిటైర్మెంట్ సన్నద్ధతకు, ఆర్థిక భద్రతకు ఈ ఫండ్స్ అనువైనవి. టాటా ఏఐఏ గత ఐదు సంవత్సరాలుగా పటిష్టమైన రాబడులను అందిస్తూ మార్కెట్‌లో విశ్వసనీయతను సాధించింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ విధానాలతో, నిరంతర వృద్ధిని అందిస్తూ, ఇన్వెస్టర్లకు ఆర్థిక భద్రత కల్పిస్తోంది. ఈ ఫండ్స్ ద్వారా పెట్టుబడులు పెట్టడం ద్వారా వినియోగదారులు తమ భవిష్యత్తును నిశ్చయంగా నిర్మించుకోవచ్చు, భారతదేశ ఆర్థిక పరిణామాల్లో భాగమై లాభాలను పొందగలుగుతారు. టాటా ఏఐఏ యొక్క క్రమశిక్షణతో కూడుకున్న ఫండ్ నిర్వహణ మరియు వ్యూహాత్మక పెట్టుబడి విధానమనేవి ఇన్వెస్టర్లు తమ సంపదను మరింత మెరుగ్గా పెంచుకునేందుకు తోడ్పడ్డాయి.
ఇలా నిలకడగా రాణించడమనేదే వృద్ధి, స్థిరత్వం, మరియు భద్రతను కోరుకునే ఇన్వెస్టర్లకు టాటా ఏఐఏని ప్రాధాన్య ఎంపికగా నిలుపుతోంది.

### టీసీఎస్ మరియు ది వేర్‌హౌస్ గ్రూప్ డిజిటల్ మార్పులో భాగస్వామ్యం




తాజాగా ది వేర్‌హౌస్ గ్రూప్ (టిడబ్ల్యుజి) తన ఐటీ మార్పిడి ప్రయాణంలో కీలక దశను ప్రారంభించగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ను వ్యూహాత్మక భాగస్వామిగా ఎంపిక చేసుకుంది. ఈ భాగస్వామ్యం కింద, టీసీఎస్ టెక్నాలజీ మోడర్నైజేషన్, ప్లాట్‌ఫామ్ సమీకరణ, మరియు డిజిటల్, ఏఐ నైపుణ్యాలలో ఉద్యోగుల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. ఐటీ వ్యవస్థలను సరళీకృతం చేసి, నిర్వహణ సేవల వ్యయాలను వచ్చే ఐదేళ్లలో సుమారు %0%40 మిలియన్ వరకు తగ్గించడం లక్ష్యం.ఐదేళ్ల కాలంలో ఖర్చుల తగ్గింపు పై దృష్టి పెట్టిన టిడబ్ల్యుజి, ఇప్పుడు టీసీఎస్ తో కలిసి టెక్నాలజీ పెట్టుబడుల నుండి మరింత విలువను పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీసీఎస్ యొక్క రిటైల్ రంగంలో దశాబ్దాల అనుభవంతో, టిడబ్ల్యుజి కి వేగవంతమైన డిజిటల్ మార్పు, ప్లాట్‌ఫామ్ స్టాండర్డైజేషన్, మరియు సేవా ప్రమాణాల మెరుగుదలలో సహాయం అందించనుంది. టీసీఎస్ న్యూజిలాండ్ లో తన కమిట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తూ, యువతకు డిజిటల్ విద్యలో ప్రోత్సాహం కలిగించే కార్యక్రమాలు కూడా కొనసాగిస్తుంది.

### మహీంద్రా నోవో ట్రాక్టర్ సిరీస్‌కి 11 ఏళ్ల ఘన విజయోత్సవం



మహీంద్రా ట్రాక్టర్లు తమ ప్రతిష్ఠాత్మక నోవో ట్రాక్టర్ సిరీస్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు ప్రీమియం ఫీచర్లను పరిచయం చేసింది. 50 హెచ్‌పీ నుంచి ప్రారంభమయ్యే మోడళ్లలో క్రీపర్ మోడ్, ఎంబ్రస్ట్ టెక్నాలజీ (మూడు డైవింగ్ మోడ్లు), మెటాలిక్ రెడ్ కలర్, 2900కిలోల లిఫ్ట్ సామర్థ్యం కలిగిన మహీంద్రా హైడ్రాలిక్స్, మరియు డిజిసెన్స్ 4జి కనెక్టెడ్ టెక్నాలజీ లాంటి నూతన ఫీచర్లు జోడించబడ్డాయి. అన్ని మోడళ్లకు 6 సంవత్సరాల వారంటీని మహీంద్రా సాధారణంగా అందిస్తోంది, ఇది కస్టమర్లకు అధిక నమ్మకాన్ని కలిగించనుంది. ఈ ట్రాక్టర్లు అధిక టార్క్ మరియు ఇంధన దాచే సామర్థ్యం కలిగి ఉండి, సాగు, రవాణా, మరియు నిర్మాణ అవసరాలకు అనువుగా రూపొందించబడ్డాయి. స్మార్ట్ బ్యాలెన్సర్ టెక్నాలజీ, ఫార్వర్డ్-రివర్స్ షటిల్, పెద్ద ఎయిర్ క్లీనర్, డిజిటల్ మానిటరింగ్ కోసం డిజిసెన్స్ వంటి ఫీచర్లు వ్యవసాయ పనులను సులభతరం చేస్తాయి. పిల్లల కోసం నోవో ట్రాక్టర్ టాయ్ మోడల్ని కూడా ప్రవేశపెట్టిన మహీంద్రా, ఈ ఘన విజయాన్ని కుటుంబానికి సమర్పించింది. భారతదేశం నెం.1 ట్రాక్టర్ బ్రాండ్‌గా, మహీంద్రా 4 మిలియన్ల ట్రాక్టర్ల గ్లోబల్ అమ్మకాల మైలురాయిని అందుకున్నది.

### 1 ఫైనాన్స్ హైదరాబాద్‌లో ఫైనాన్షియల్ ప్లానింగ్ సెంటర్ ప్రారంభం



ముంబయి తర్వాత 1 ఫైనాన్స్ తన రెండవ ఫైనాన్షియల్ ప్లానింగ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఉద్దేశ్యం %-% ఉత్పత్తుల అమ్మకాలకు బదులుగా, కస్టమర్ల సమగ్ర ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పక్షపాతరహిత, వ్యక్తిగత ఆర్థిక సలహాలను అందించడం. ఇది సంప్రదాయ ఆర్థిక సంస్థలకు భిన్నంగా, కమీషన్లు లేకుండా ఫీజు ఆధారిత మోడల్‌పై పనిచేస్తుంది. ప్రొఫెషనల్స్, వ్యాపార కుటుంబాలకు నిజమైన ఆర్థిక గైడెన్స్ అవసరం ఉందని గుర్తించి, 1 ఫైనాన్స్ మనసులో విలువలతో కూడిన దీర్ఘకాలిక సంబంధాలను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్ కేంద్రంలో ఇన్వెస్ట్మెంట్, ట్యాక్స్, బీమా, రిటైర్మెంట్, లోన్స్, ఎస్టేట్ ప్లానింగ్ వంటి సేవలతో పాటు, మనీసైన్ అనే బిహేవియరల్ ఫైనాన్స్ టూల్ ద్వారా వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా తగిన వ్యూహాలను రూపొందిస్తారు. గోప్యత లాకర్లతో భద్రతా కల్పన కూడా అందిస్తున్నారు. దీనితో పాటు వర్క్‌షాప్‌లు, ఫైనాన్స్‌పై అవగాహన సెషన్లు నిర్వహించి ప్రజలలో ఆర్థిక విజ్ఞానం పెంచే దిశగా పనిచేస్తున్నారు. బెంగళూరు, పుణె, ఢిల్లీ వంటి నగరాల్లో త్వరలో మరిన్ని కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రకటించింది.

### దక్షిణ భారత రుచులతో మాక్‌డొనాల్డ్స్ ఫ్రైడ్ చికెన్ విందు



దక్షిణ భారతదేశంలో మాంసాహారానికి ఉన్న ఆదరణను గుర్తించిన మాక్‌డొనాల్డ్స్, ఈ ప్రాంత ప్రజల ప్రత్యేకమైన రుచులకు అనుగుణంగా స్పైసీ మరియు క్రిస్పీ చికెన్ ఆఫరింగ్స్‌ను ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో 80% పైగా ప్రజలు మాంసాహారాన్ని తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, మాక్‌డొనాల్డ్స్ తన చికెన్ ఉత్పత్తులను ఘాటైన జోలోకియా (ఘోస్ట్ పెప్పర్) వంటి దక్షిణ మసాలాలతో మేళవించి, స్థానిక రుచి ప్రాధాన్యతను ప్రతిబింబించేలా తయారు చేసింది.ఇదే కాదు, బ్రాండ్ ప్రజలతో సంబంధం బలోపేతం చేసేందుకు రష్మిక మందన్నా, ఎన్.టి.ఆర్. జూనియర్, కిచ్చ సుదీప్ వంటి ప్రముఖులతో భాగస్వామ్యం చేసుకుంది. మాక్‌స్పైసీ ఫ్రైడ్ చికెన్, మాక్‌స్పైసీ చికెన్ వింగ్స్ మరియు క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ లాంటి ఆఫరింగ్స్ అధిక మసాలాతో, జ్యూసీగా ఉండేలా రూపొందించబడ్డాయి. ఇందులో ఎలాంటి కల్తీ రంగులు, రుచి పదార్థాలు, ప్రిజర్వేటివ్స్ లేదా అదనపు ఎంఎస్‌జీ లేవు. ప్రస్తుతం ఈ రుచికరమైన చికెన్ ఐటెమ్స్ దక్షిణ భారతదేశంలోని అన్ని మాక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్లలో లభ్యమవుతున్నాయి.

### మర్సర్ యూనివర్శిటీ అంతర్జాతీయ పీజీ ప్రవేశాలకు దరఖాస్తులు

MERCER UNIVERSITY

అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని మాకాన్ మరియు అట్లాంటాలో ఉన్న ప్రైవేట్ విశ్వవిద్యాలయం మర్సర్ యూనివర్శిటీ, స్టడీ గ్రూప్ భాగస్వామ్యంతో 2026 జనవరి మరియు ఆగస్టు ప్రవేశాలకు అంతర్జాతీయ పీజీ విద్యార్థుల దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విశ్వవిద్యాలయం బిజినెస్, సైబర్‌సెక్యూరిటీ, ఇంజినీరింగ్ వంటి విభాగాల్లో స్టెమ్ గుర్తింపు పొందిన కోర్సులను అందిస్తోంది. ఈ కోర్సులు అమెరికాలో కెరీర్ అవకాశాలకు మార్గం కావడమే కాకుండా, ఉద్యోగాభ్యాసం ద్వారా %వి%70,000 డాలర్ల మాధ్యానిక వేతనంతో విద్యార్థులకు శ్రమ ఫలిస్తుంది. మర్సర్ గ్రాడ్యుయేట్‌లలో 95% మంది పట్టభద్రులయ్యాక 6 నెలల్లో ఉద్యోగం లేదా ఉన్నత విద్యలో కొనసాగుతున్నారు. అట్లాంటాలోని స్టెట్సన్-హాచర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు మాకాన్‌లోని ఇంజినీరింగ్ స్కూల్ అంతర్జాతీయ విద్యార్థులకు వృత్తిపరంగా మెరుగైన అవకాశాలు కల్పించే విధంగా రూపొందించబడ్డాయి. అట్లాంటా నగరం అంతర్జాతీయ కమ్యూనిటీలకు కేంద్రంగా ఉండగా, మాకాన్ నగరం సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన నగరంగా ఆకర్షణీయంగా ఉంటుంది. మర్సర్ విశ్వవిద్యాలయం విద్యను శక్తివంతంగా మారుస్తుందన్న విశ్వాసంతో, ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తోంది. అధ్యయన సమూహం భాగస్వామ్యం ద్వారా మర్సర్ విద్యార్థుల బృందంలో ప్రపంచమంతటినుంచి విద్యార్థులు చేరే అవకాశాన్ని కల్పిస్తోంది.

### భవిష్యత్ గ్లోబల్ ఆధారంగా ఉద్యోగాలకు భారత్ యువశక్తి

BCG

గ్లోబల్ టాలెంట్‌కు భారత్ భాగస్వామిగా మారేందుకు గట్టి అవకాశాలు నెలకొన్నాయని జీఏటిఐ ఫౌండేషన్ మరియు బిసిజి సంయుక్త నివేదిక తెలియజేసింది. 2047 నాటికి ప్రపంచం మొత్తం 200-250 మిలియన్ ఉద్యోగుల కొరతను ఎదుర్కొననుండగా, యువ జనాభాతో భారతదేశం ఈ గ్యాప్‌ను భర్తీ చేయగలదు. ప్రస్తుతం 18-40 ఏళ్ల మధ్యలో 600 మిలియన్ మంది ఉన్నారు. 2030 నాటికి 1-1.5 మిలియన్ మంది భారతీయులు విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్లే అవకాశం ఉంది, తద్వారా వార్షిక రిమిటెన్సులు $300 బిలియన్‌కి చేరగలవని అంచనా.దీని కోసం భారతదేశం ఎనిమిది ముఖ్యమైన రంగాలలో దృష్టి పెట్టాల్సి ఉంది: వలస వ్యవస్థల పటిష్టత, వీసా ఒప్పందాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అర్హతల అనుసరణ, ఆర్థిక మోడల్స్, తిరిగి వచ్చిన వలసదారులకు సహాయం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం.

## సూచీలు లాభాలో మార్కెట్లలో పుంజుకున్న ఆశావహత



ఒక రోజు విరామం తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ లాభాల బాట పట్టాయి. భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో పురోగతి కనిపించడంతో పాటు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉండటం మార్కెట్లలో సానుకూలత నింపింది. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, రూపాయి బలపడటం వంటి అంశాలు కూడా మార్కెట్ వృద్ధికి తోడయ్యాయి. ఈ ప్రభావంతో సూచీలు ఉదయం నుంచే లాభాల్లో ప్రారంభమై, రోజంతా అదే ధోరణిని కొనసాగించాయి.
సెన్సెక్స్ ఉదయం 81,852.11 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో గరిష్ఠంగా 82,443.48 పాయింట్లు తాకింది. చివరకు 594.95 పాయింట్ల లాభంతో 82,380.69 వద్ద ముగిసింది. నిఫ్టీ 169.90 పాయింట్ల లాభంతో 25,239.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. రూపాయి విలువ డాలరుతో 88.05గా ఉంది, ఇది మార్కెట్‌కు బలాన్ని ఇచ్చింది.
సెన్సెక్స్ 30లో భాగమైన కంపెనీల్లో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు మార్కెట్‌లో దూసుకెళ్లాయి. ఇది ట్రేడర్లలో నమ్మకాన్ని మరింత పెంచింది.
అంతర్జాతీయంగా కూడా సానుకూలత కనిపిస్తోంది. బ్రెంట్ క్రూడ్ ధర 67.28 డాలర్ల వద్ద స్థిరంగా ఉండగా, బంగారం ధర ఔన్సుకు 3697 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ స్థిరత మార్కెట్‌లో లాభదాయక వాతావరణాన్ని నెలకొల్పింది. వరుసగా లాభాల బాటలో నడుస్తున్న సూచీలు ఇన్వెస్టర్లకు ధైర్యాన్ని కలిగిస్తున్నాయి.

## ఒప్పో ఎఫ్31 5జి సిరీస్ విడుదల

### మిడ్-రేంజ్‌లో శక్తివంతమైన, నిలకడగా పనిచేసే స్మార్ట్‌ఫోన్




సెప్టెంబర్ 15న ఒప్పో ఇండియా విడుదల చేసిన ఎఫ్31 5జి సిరీస్ భారతీయ వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తయారు చేశారు. ఈ సిరీస్‌లో ఎఫ్31 ప్రోం, ఎఫ్31 ప్రో, మరియు ఎఫ్31 మూడు వేరియంట్లు ఉన్నాయి. దృఢత్వానికి దృష్టి పెట్టిన ఒప్పో, ఇవి ఐపీ66, ఐపీ68, ఐపీ69 సర్టిఫికేషన్‌తో పాటు 360ళీ ఆర్మర్ బాడీను అందిస్తోంది. భారత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చల్లదనం, దుమ్ము, నీరు, వేడి మరియు సాధారణ ద్రవాల నుంచీ రక్షణ కల్పిస్తాయి.

**శక్తివంతమైన హార్డ్‌వేర్, మన్నికైన బ్యాటరీ:**
ఈ స్మార్ట్‌ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3 (ఎఫ్31 ప్రోం), డైమెన్సిటీ 7300 ఎనర్జీ (ఎఫ్31 ప్రో), మరియు డైమెన్సిటీ 6300 (ఎఫ్31) ప్రాసెసర్లతో వస్తున్నాయి.
అత్యంత శక్తివంతమైన 7,000ఎమ్ఏహెచ్ బ్యాటరీతో పాటు 80డబ్ల్యూ సూపర్‌వోక్ ఫ్లాష్ ఛార్జ్, రివర్స్ ఛార్జింగ్, మరియు బైపాస్ ఛార్జింగ్ వంటి ఫీచర్లను అందిస్తున్నారు. ఇది షిప్పింగ్ పార్ట్‌నర్లు, రైడర్లు, షాప్కీపర్లకు రోజు మొత్తం ఫోన్‌ని వాడే అవకాశాన్ని ఇస్తుంది - ఛార్జ్ కోసం ఆందోళన లేకుండా.

**సాఫ్ట్‌వేర్ చిత్తశుద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లు:**
ఎఫ్31 సిరీస్‌లో కలర్ఓఎస్ 15 మరియు డ్యూయల్ ఇంజిన్ స్మూత్‌నెస్ సిస్టమ్ ఉన్నాయి, ఇవి 6 ఏళ్ల వరకూ సాఫ్ట్‌వేర్ పనితీరులో ల్యాగ్ లేకుండా పనిచేస్తాయి.
ఏఐ ఎరేజర్ 2.0, ఏఐ వాయిస్‌స్క్రైబ్, ఏఐ ట్రాన్స్‌లేటర్, ఏఐ క్లారిటీ ఎన్‌హాన్సర్ లాంటి ఫీచర్లు విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు మరింత ఉపయోగకరంగా ఉంటాయి. గ్లోవ్ మోడ్, స్ప్లాష్ టచ్, మరియు అవుట్‌డోర్ మోడ్ 2.0 వంటి ఫీచర్లు వర్షం, వేడి, ట్రాఫిక్ లాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నెట్‌వర్క్ మరియు యాప్స్‌ను పనిచేయించడానికి దోహదపడతాయి.

**ధరలు మరియు అందుబాటులో ఉండే తేదీలు:**
ఈ ఫోన్‌లు సెప్టెంబర్ 19 నుంచి ఆఫ్‌లైన్, ఇ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ద్వారా లభ్యం. ఎఫ్31 ప్రోం ధర రూ. 32,999 - 34,999, ఎఫ్31 ప్రో ధర రూ. 26,999 - 30,999, మరియు ఎఫ్31 ధర రూ. 22,999 - 24,999.
బ్యాంక్ డిస్కౌంట్లు, ఎక్స్చేంజ్ బోనస్‌లు, 6 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ, 180 రోజుల స్క్రీన్/లిక్విడ్ డ్యామేజ్ ప్రొటెక్షన్ వంటి ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

## అమెజాన్ ఫెస్టివల్ ఆఫర్లు: హెూమ్, కిచెన్, బైక్స్, డిస్కౌంటు పై 80% వరకు తగ్గింపు




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 సెప్టెంబర్ 23న ప్రారంభం కానుంది. ప్రైమ్ మెంబర్స్‌కు ఈ సేల్ ఒక రోజు ముందే అందుబాటులో ఉంటుంది. హెూమ్, కిచెన్, గార్డెనింగ్, ఆటోమొబైల్స్, డెకరేషన్ మొదలైన విభాగాల్లో 80% వరకు డిస్కౌంట్లు ప్రకటించబడ్డాయి. రోబోట్ వాక్యూమ్‌లు, వాటర్ ప్యూరిఫైర్లు, ఫర్నిచర్, మాలికా లైట్స్, కుక్‌వేర్, మోప్‌లు మొదలైన అనేక హౌస్‌హెూల్డ్ ఉత్పత్తులు తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయి. దుస్తులు కాకుండా వాహనాలపై కూడా భారీ తగ్గింపులు ఉన్నాయి. పిలిప్స్, గోద్రెజ్, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ బ్రాండ్ల ప్రోడక్ట్స్ పైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.
ఈ సేల్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఉత్పత్తుల్లో హీరో ఎక్స్‌ట్రీమ్ 125ఆర్ బైక్ ₹87,380కి, అక్వాగార్డ్ ఆర్ఓయువి వాటర్ ప్యూరిఫైర్ ₹9,499కి, ట్రిప్లీ స్టీల్ కుక్‌వేర్ సెట్ ₹2,499కి లభిస్తుంది. అలాగే డ్రీమ్ ఎఫ్10 రోబోట్ క్లీనర్ ₹16,999కి, గోద్రెజ్ కింగ్ సైజ్ బెడ్ ₹16,999కి, ఫిలిప్స్ ఎల్ఈడీ స్ట్రింగ్ లైట్స్ ₹298కి లభిస్తున్నాయి. వీటితో పాటు డెకరేటివ్ ఉర్లీ బౌల్, బిఎమ్ఎక్స్ సైకిల్, ఎలక్ట్రిక్ ఫ్లోర్ మోప్ వంటి ఉత్పత్తులు చాలా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ ఫెస్టివల్ సీజన్‌లో ఇంటి అవసరాలు తీర్చడంలో, ఇంటిని అలంకరించడంలో, మరియు వాహనాల కొనుగోలు చేసే వారికి ఉపయోగపడేలా ఉన్నాయి.
బ్యాంకుల ఆఫర్ల పరంగా చూస్తే, ఎస్బీఐ, ఐసీఐసీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్డులపై ₹17,500 వరకు తగ్గింపు లభిస్తుంది. ఎస్బీఐ కార్డులతో 10% తక్షణ డిస్కౌంట్ కూడా ఉంది. అమెజాన్ పే ఐసీఐసీఐ క్రెడిట్ కార్డును ఉపయోగించే ప్రైమ్ మెంబర్స్‌కు 5% అన్‌లిమిటెడ్ క్యాష్‌బ్యాక్, అలాగే రివార్డ్స్ గోల్డ్ ప్రోగ్రామ్ ద్వారా 15ం విభాగాల్లో క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఈ సేల్ కాలంలో నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు ఫర్నిచర్ మరియు హెూం అప్లయన్స్‌లపై అందుబాటులో ఉండడంతో, వినియోగదారులు తమ ఖర్చును తగ్గించుకోవచ్చు. ఈ ఫెస్టివల్‌ను ఉపయోగించుకుని వినియోగదారులు తమ ఇంటిని కొత్తగా తీర్చిదిద్దుకోవచ్చు, అవసరమైన వస్తువులను తక్కువ ధరకే పొందవచ్చు.

## కెనరా రొబెకో నివేశ్ బస్ యాత్ర ప్రారంభం

### 8 నగరాల్లో మ్యూచువల్ ఫండ్ అవగాహన



కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ దేశంలో రెండవ పురాతనమైన అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీగా, మ్యూచువల్ ఫండ్‌లపై అవగాహన పెంపొందించేందుకు "నివేశ్ బస్ యాత్ర" అనే ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ యాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 8 నగరాల్లో జరగనుంది. సెప్టెంబర్ 16, 2025న ప్రారంభమైన ఈ యాత్ర కర్నూల్ నుండి మొదలై అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మీదుగా ప్రయాణిస్తుంది. ఈ యాత్రలో బస్సు ద్వారా ప్రజల మధ్యకు చేరి మ్యూచువల్ ఫండ్‌లు గురించి సులభంగా అవగాహన కల్పించడమే లక్ష్యం.
ఈ మొబైల్ క్యాంపెయిన్‌లో మల్టీమీడియా ప్రదర్శనలు, ప్రత్యక్ష ఇంటరాక్టివ్ సెషన్లు వంటి ఎన్నో విద్యా కార్యక్రమాలు జరుగుతాయి. మ్యూచువల్ ఫండ్‌లపై ఉన్న అపోహలను తొలగించడం, దీర్ఘకాలిక పెట్టుబడి ప్రాధాన్యతను తెలియజేయడం ద్వారా ఈ బస్సు ప్రజలకు నేరుగా ఆర్థిక విజ్ఞానం అందించనుంది. ప్రజలు ఎక్కువగా సమాకూరే ప్రదేశాల్లో ఈ బస్సు నిలిచి, వారికి సరళంగా మ్యూచువల్ ఫండ్‌లు ఎలా పని చేస్తాయో తెలియజేయనుంది. ఇది ప్రధానంగా చిన్న పట్టణాలు మరియు తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడానికే రూపొందించబడింది.
ఈ కార్యక్రమం గురించి మాట్లాడిన కెనరా రొబెకో ఎండీ అండ్ సీఈఓ రాజనీశ్ నరులా గారు, "నేడు డబ్బు పెట్టుబడికి జ్ఞానం అవసరం. అవగాహన కలిగిన పెట్టుబడిదారే మంచి నిర్ణయాలు తీసుకోగలడు. నివేశ్ బస్ యాత్రతో మేము పెట్టుబడి సంబంధిత సమాచారం నేరుగా ప్రజల వద్దకు తీసుకువెళ్తున్నాం," అన్నారు. అలాగే, విక్రయాలు మరియు మార్కెటింగ్ విభాగాధిపతి గౌరవ్ గోయల్ మాట్లాడుతూ, "మ్యూచువల్ ఫండ్‌లు అంటే భయపడాల్సిన అవసరం లేదు. సరైన అవగాహన ఉంటే దీర్ఘకాలిక సంపద సృష్టికి అవి చాలా ఉపయోగపడతాయి. ఈ బస్ యాత్ర ద్వారా పెట్టుబడిదారులకు నమ్మకాన్ని, స్పష్టతను కల్పించడమే మా లక్ష్యం," అని అన్నారు.

## హైదరాబాద్‌లో జోస్ అలుక్కాస్ సిగ్నేచర్ డైమండ్ షో ప్రారంభం





జోస్ అలుక్కాస్, నాణ్యత, ఆధునికత, ఫ్యాషన్ ఆభరణాల్లో విశ్వసనీయ బ్రాండ్, హైదరాబాద్‌లో సిగ్నేచర్ జెవెలరీ షో నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు బేగంపేట గ్రీన్‌ల్యాండ్స్ రోడ్‌లోని వారి షోరూమ్‌లో జరుగుతుంది. దీనిని మేనేజింగ్ డైరెక్టర్ జాన్ అలుక్కాస్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ప్రపంచ స్థాయి నేచురల్ డైమండ్‌లు ప్రత్యేకంగా డిజైన్ చేయబడినవి ప్రదర్శించబడ్డాయి. అంతర్జాతీయ ల్యాబ్‌లో పరీక్షించబడిన డైమండ్‌లకు బై-బ్యాక్ గ్యారెంటీ, తక్కువ మేకింగ్ చార్జెస్ ఉన్నాయి.
ఈ షోలో అత్యాధునిక డిజైన్‌లు, మిన్నింగ్ చేసిన నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ ఈయరింగ్స్, ప్రత్యేకమైన బ్రైడల్ సెట్‌లు, ఇంతకుముందు ఎక్కడా చూడని కళాత్మక డిజైన్‌లతో ఆకట్టుకుంటున్నాయి. కొనుగోలుదారుల కోసం కస్టమైజేషన్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి, అంటే వారి వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా ఆభరణాలను తయారు చేయించుకోవచ్చు. కళా ప్రియులకు, కలెక్షన్ ప్రేమికులకు ఇది ఓ అద్భుతమైన అవకాశం.
ప్రత్యేక ఆఫర్‌గా ప్రతి క్యారెట్‌పై 20% డిస్కౌంట్, అలాగే ప్రతి కొనుగోలుపై 500 మి.గ్రా బంగారు నాణెం ఉచితం. పాత బంగారం మార్పిడి చేసిన వారికి అదనంగా సర్ప్రైజ్ బెనిఫిట్లు అందుతాయి. మేనేజింగ్ డైరెక్టర్ వర్గీస్ అలుక్కాస్ మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరానికి మా క్లాసిక్ మరియు ఆధునిక డైమండ్ కలెక్షన్‌ను తీసుకురావడం గర్వంగా ఉంది. ఇది మా డిజైన్ నైపుణ్యం, కస్టమర్లపై మేము చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. ఈ ప్రదర్శన చూసిన ప్రతి ఒక్కరు ఆనందంగా, సంతృప్తిగా బయటకు వెళ్తారు," అని అన్నారు.

## టాటా మోటార్స్ ఈవీ బలపర్చే దిశగా 25,000 చార్జర్లు





టాటా మోటార్స్, దేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు, ఎలక్ట్రిక్ కారు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా మరో కీలక మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా 150కి పైగా నగరాల్లో, ముఖ్యమైన లాజిస్టిక్ కేంద్రాల్లో 25,000 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, చిన్న వాణిజ్య ఎలక్ట్రిక్ వాహనాల (ఎస్సీవీలు) వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. ఈ చర్యతో లాస్ట్ మైల్ డెలివరీ చేసే డ్రైవర్లు మరింత నమ్మకంతో తమ సేవలు అందించగలుగుతారు. న్యావిగేషన్ కోసం అన్ని చార్జింగ్ స్టేషన్‌లు ఫ్లీట్ ఎడ్జ్ ప్లాట్‌ఫామ్‌లో లభ్యం కానున్నాయి.
మరింత చార్జింగ్ మౌలిక సదుపాయాల కల్పన కోసం, టాటా మోటార్స్ 13 ప్రముఖ చార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వచ్చే 12 నెలల్లో మరో 25,000 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎ ప్లస్ ఛార్జ్, ఆంపోవ్ల్ట్స్, ఛార్జ్జోన్, జియోన్ ఎలక్ట్రిక్, కజమ్ వంటి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా ఈవీ మద్దతు పెంపుకు వ్యూహాత్మక భాగస్వామ్యం చేయబడుతోంది. దీనితో ప్రయాణదారులు చార్జింగ్‌కు సంబంధించి ఎదుర్కొనే అనిశ్చితిని తగ్గించడంతో పాటు, మౌలిక సదుపాయాలపై నమ్మకాన్ని పెంచనుంది.
వీటితో పాటు, టాటా మోటార్స్ ఇప్పటికే 10,000కు పైగా ఏస్ ఈవీ వాహనాలు రోడ్డుపైకి తీసుకువచ్చింది, ఇవి కలిపి 6 కోట్ల కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేశాయి. ఏస్ ఈవీ, ఏస్ ప్రో ఈవీ, ఏస్ ఈవీ 1000 మోడళ్లతో నగరాలు మరియు పట్టణాల మధ్య సరుకుల రవాణాకు అనుకూలంగా ఉన్నటువంటి వెహికల్స్ అందుబాటులో ఉన్నాయి. టాటా మోటార్స్, దేశవ్యాప్తంగా 200కి పైగా ఈవీ సపోర్ట్ సెంటర్లను కూడా ఏర్పాటు చేసి, వినియోగదారులకు వేగవంతమైన సాంకేతిక సహాయం అందిస్తోంది. ఇదంతా వాతావరణహిత మరియు లాభదాయక రవాణా వ్యవస్థ వైపు కీలక అడుగుగా నిలుస్తోంది.

### పేటీఎం ట్రావెల్ మహా కార్నివల్ సేల్ ప్రారంభం




పేటీఎం ట్రావెల్ ఈ పండుగ సీజన్‌ను పురస్కరించుకుని మహా కార్నివల్ సేల్‌ను ప్రారంభించింది. సెప్టెంబర్ 8, 2025 నుండి ప్రారంభమైన ఈ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమానాలపై మరియు బస్సు బుకింగ్స్‌పై 20% వరకు డిస్కౌంట్లు అందిస్తున్నది. బాబ్ కార్డ్, ఐసిఐసిఐ, ఆర్‌బిఎల్, హెచ్‌ఎస్‌బిసి క్రెడిట్ కార్డు వినియోగదారులకు అదనపు తగ్గింపులు కూడా లభించనున్నాయి. ఉదాహరణకు, బాంక్ ఆఫ్ బరోడా దేశీయ విమానాలపై 14%, అంతర్జాతీయ విమానాలపై 10%, బస్సులపై 20% డిస్కౌంట్ లభిస్తుంది.రైలు ప్రయాణాల్లోను పేటీఎం ప్రయాణికులకు అదనపు ప్రయోజనాలు అందిస్తున్నది ం యుపిఐ చెల్లింపులకు గేట్‌వే ఛార్జీలు లేవు, ఉచిత క్యాన్సలేషన్‌తో తక్షణ రీఫండ్ లభ్యం, పిఎన్ఆర్ మరియు లైవ్ రన్నింగ్ స్టేటస్ వంటి వివరాలు రియల్ టైంలో అందిస్తారు. టికెట్ అష్యూర్ సర్వీస్ ద్వారా సమీప స్టేషన్లకు లేదా వివిధ తేదీలకు ప్రత్యామ్నాయాలు చూపించి కన్ఫర్మ్ టికెట్లు పొందే అవకాశం కల్పిస్తారు. అంతేకాకుండా, ప్రయాణ పాస్, హెూటల్ బుకింగ్స్ (అగోడా ద్వారా), ప్రాంతీయ విమానాల కోసం ఫ్లై91 భాగస్వామ్యం వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి.

### కియా ఇండియా ప్రీ-జీఎస్టీ ఆఫర్లు, ₹2 లక్షల పొదుపు



కియా ఇండియా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ప్రీ-జీఎస్టీ తగ్గింపులు మరియు పండుగ సీజన్ బెనిఫిట్స్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ 2025 సెప్టెంబర్ 22 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కియా సెల్టోస్‌పై ₹2,00,000 వరకు, కియారెన్స్ క్లావిస్‌పై ₹1,33,350 వరకు మరియు కియారెన్స్‌పై ₹1,20,500 వరకు లభించే డిస్కౌంట్లు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ మొత్తాల్లో ₹58,000 వరకు ప్రీ-జీఎస్టీ తగ్గింపులు ఉండగా, మిగిలిన భాగం పండుగ ఆఫర్లుగా అందుతాయి.ఈ ఆఫర్ కియా ఉత్పత్తుల పూర్తి శ్రేణిపై వర్తిస్తుంది, వినియోగదారులకు అగ్రగామి డిజైన్, సాంకేతికత మరియు పారదర్శక కొనుగోలు అనుభవాన్ని అందిస్తూ, కియా బ్రాండ్‌పై నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ప్రస్తుతం కొత్త కారును కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ఉత్తమమైన సమయం.

### క్లియర్‌టాక్స్ ఏఐ తో 50,000 ప్రాంతీయ భాష రిటర్నులు

clear from the makers of cleartax

భారతదేశపు ప్రముఖ పన్ను ఫైలింగ్ ప్లాట్‌ఫార్మ్ అయిన క్లియర్‌టాక్స్ ఇటీవల ప్రారంభించిన క్లియర్‌టాక్స్ ఏఐ ద్వారా కొన్ని వారాల్లోనే 50,000 మంది ప్రాంతీయ భాషలలో ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేశారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మరాఠీ, బెంగాలీ భాషల్లో సేవలు అందించడం వల్ల టియర్-2, టియర్-3 పట్టణాల వినియోగదారులు, మొదటిసారిగా పన్ను ఫైలింగ్ చేసే వారు అధికంగా ఈ సేవను ఉపయోగించారు. దీనితో, భాషా అవరోధాలను తొలగించి టాక్స్ ఫైలింగ్‌ను అందరికీ సులభంగా మార్చే దిశగా క్లియర్‌టాక్స్ ముందడుగు వేసింది.ఈ ఏఐ అసిస్టెంట్ వినియోగదారుల పాన్ నెంబర్ ఆధారంగా 95% డేటాను స్వయంగా తెచ్చుకొని, సరైన ఫారమ్‌ను ఎంచుకొని, డిడక్షన్లు వర్తింపజేస్తూ తక్కువ సమయంలోనే పూర్తి సహాయాన్ని అందిస్తుంది. వాట్సాప్, టీమ్స్, స్లాక్ వంటి ప్లాట్‌ఫార్ములపై కూడా ఇది అందుబాటులో ఉంది. 2024లో కొత్తగా చేరిన 58 లక్షల టాక్స్ ఫైలర్స్‌లో 4% క్లియర్‌టాక్స్ వాట్సాప్ ఏఐ ద్వారా వచ్చారు. భవిష్యత్తులో మరో 1 కోటి కొత్త టాక్స్ ఫైలర్స్ ను చేరదీసే లక్ష్యంతో క్లియర్‌టాక్స్ ముందుకు సాగుతోంది.

### ఎల్ అండ్ టి హెవీ సివిల్ ఇన్‌ఫ్రా భారీ ఆర్డర్ పొందింది

LARSEN & TOUBRO

ఎల్ అండ్ టి హెవీ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగం తమిళనాడు కుడాన్‌కులం న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ (కెకెఎన్‌పిపి - 5 %డ% 6) కోసం న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పిసిఐఎల్) నుండి 2ఎక్స్1000 మెగావాట్లు సామర్థ్యంతో ఒక భారీ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్ట్‌లో న్యూక్లియర్ రియాక్టర్, టర్బైన్ వ్యవస్థలు, సముద్ర జల వ్యవస్థలు, క్రేన్‌లు మరియు ఇతర సహాయక పరికరాల ఇన్స్టాలేషన్, పైపింగ్, స్టీల్ వర్క్, పెయింటింగ్, ఇన్సులేషన్, పరీక్షలు మొదలైనవి ఉంటాయి.ఈ ఆర్డర్ ఎల్ అండ్ టి యొక్క భారతదేశ శుభ్రమైన ఇంధన లక్ష్యాలను సాధించడంలో సంక్లిష్టమైన అణు విద్యుత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో ఉన్న అనుభవాన్ని మరియు నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఎల్ అండ్ టి గత 80 సంవత్సరాలుగా ఈపీసీ, హై-టెక్ మాన్యుఫాక్చరింగ్ మరియు సర్వీసుల్లో భారతీయ మల్టీనేషనల్‌గా ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తోంది.

### సాత్విక్ గ్రీన్ ఎనర్జీ ప్రారంభ ప్రజా విడుదల ప్రకటన




సాత్విక్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ. 900 కోట్ల ప్రారంభ ప్రజా విడుదలను సెప్టెంబర్ 19, 2025న ప్రారంభిస్తోంది. ఈ ఆఫర్ ధర రేంజ్ రూ. 442 నుండి రూ. 465 వరకు నిర్ణయించబడింది. బిడ్లు సెప్టెంబర్ 19 నుండి సెప్టెంబర్ 23 వరకు అందుబాటులో ఉంటాయి. ఉద్యోగుల కోటాలో బిడ్ చేసే వారికి ప్రతి షేర్‌పై రూ. 44 తగ్గింపు కల్పిస్తున్నారు. కనీసంగా 32 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మొత్తం ఆఫర్‌లో రూ. 700 కోట్లు కొత్త షేర్ల విడుదల ద్వారా, మరియు రూ. 200 కోట్లు అమ్మకందారుల షేర్ల ద్వారా లభించనున్నాయి.ఈ నిధులను వడ్డీ చెల్లింపు, ఉత్పత్తి సామర్థ్య విస్తరణ, మరియు సాధారణ వ్యాపార అవసరాలకు ఉపయోగిస్తారు. 4 గిగావాట్ సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ సదుపాయాన్ని ఒడిషాలో ఏర్పాటు చేయడం ప్రాధాన్యముగా ఉంది. బిఆర్ఎల్ఎంలుగా డిఎఎం క్యాపిటల్ అడ్వైజర్స్, అంబిట్ ప్రైవేట్ లిమిటెడ్, మోటిలాల్ ఓస్వాల్ ఉన్నాయి. ఈ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఇలో జాబితా చేయబడతాయి. బిడ్డింగ్ ప్రక్రియ కోసం ఆంకర్ ఇన్వెస్టర్లు సెప్టెంబర్ 18న పాల్గొంటారు, మరియు ఇతర బిడ్డర్లు ఎఎస్బిఎ విధానంలో తమ బిడ్‌లు సమర్పించాలి.

### బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త '.బ్యాంకు.ఇన్' డొమైన్‌లోకి మార్పు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు తమ అధికారిక వెబ్‌సైట్‌ను పాత www.bankofbaroda.in నుండి సురక్షితమైన https://bankofbaroda.bank.in డొమైన్‌కు విజయవంతంగా మార్చింది. ఈ కొత్త '.బ్యాంకు.ఇన్' డొమైన్.సైబర్ సెక్యూరిటీ ముప్పులను తగ్గించడంలో, ఫిషింగ్ వంటి మోసాల నివారణలో మరియు డిజిటల్ బ్యాంకింగ్‌పై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర వహిస్తుంది.బ్యాంక్ అధికారులు దేశవ్యాప్తంగా ఉన్న శాఖలకు ఈ మార్పును తెలియజేస్తూ, కస్టమర్లను ఈ కొత్త వెబ్‌సైట్ ఉపయోగించమని సూచిస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ వినాయక్ ముదలియార్ మాట్లాడుతూ, ఈ మార్పు కస్టమర్లకు సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడంలో కీలకమని చెప్పారు.

### భారతదేశపు అతి పెద్ద ఎండ్-ఆఫ్-లైఫ్ వాహన రీసైక్లింగ్ నెట్‌వర్క్ 'రీ కార్మా'



ఆసియాలో అగ్రగామి సర్క్యులర్ ఎకానమీ సంస్థ రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ (రెఎస్ఎల్) భారతదేశంలో అత్యంత పెద్ద ఎండ్-ఆఫ్-లైఫ్ వాహనాల (ఎల్వి) రీసైక్లింగ్ నెట్‌వర్క్ 'రీ కార్మా'ను స్థాపించింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ లోని జహాజర్‌లో ఉన్న ఫ్లాగ్‌షిప్ సదుపాయం సంవత్సరానికి 30,000 వాహనాలను పునర్వినియోగం చేసేందుకు సామర్థ్యాన్ని కలిగి ఉంది. దేశవ్యాప్తంగా విస్తరించిన ఫ్రాంచైజీ మరియు భాగస్వాముల నెట్‌వర్క్ ద్వారా రీ కార్మా 2,00,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన అతి పెద్ద ఎల్వి రీసైక్లింగ్ వ్యవస్థగా ఉంది. ఇది ఆధునిక ఆటోమేటెడ్, పర్యావరణహిత విధానాలతో ఐఎస్ఓ ప్రమాణాలు పాటిస్తూ, వాహన స్క్రాపేజీ పాలసీని అనుసరిస్తూ దేశంలో అత్యంత నమ్మకమైన ప్లాట్‌ఫాం గా పనిచేస్తోంది.భారతదేశంలో వాహనాల వృద్ధి మరియు వాటి అవసర కాలం ముగింపు సవాళ్లను ఎదుర్కొనేందుకు రీ కార్మా కీలక పాత్ర పోషిస్తుంది. పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థవంతమైన పునర్వినియోగం మరియు ఉద్గారాల తగ్గింపులో ఈ నెట్‌వర్క్ గొప్ప పనితీరును కనబరిస్తోంది. ప్రభుత్వ పథకాలతో కలసి రీ సస్టైనబిలిటీ ఆటోమొబైల్ ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ (ఇపిఆర్) భాగస్వామిగా వ్యవహరిస్తూ, సమగ్ర సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధికి సహకరిస్తుంది.

# 16వేల మందిపై బహిష్కరణాస్త్రం

- 16వేల మందిపై బహిష్కరణాస్త్రం ● విదేశీయులను దేశం నుంచి పంపేయనున్న కేంద్రం..!
- కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం
- ఇప్పటికే పలు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్న నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో
- తప్పుడు మార్గాలలో వచ్చిన వారిపై ఏడేళ్ల వరకు జైలు శిక్ష.. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా



న్యూఢిల్లీ : దేశం నుంచి 16వేల మంది విదేశీయులను బహిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్లో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నార్కోటిక్స్ రవాణా ఇతర నేరాలతో సంబంధమున్న దాదాపు 16,000 మంది విదేశీయుల ను దేశంలోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అదుపులోకి తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారందరినీ దేశం నుంచి బహిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పలు జాతీయ మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయులకు కఠిన శిక్షలు విధించే కొత్త చట్టం సెప్టెంబర్ 2న అమల్లోకి వచ్చింది. వలసలు, విదేశీయుల చట్టం–2025గా వ్యవహరిస్తున్న దీనిని బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఆమోదించగా.. ఏప్రిల్ 4న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. నాలుగు పాత చట్టాల స్థానంలో ఇది అమల్లోకి వచ్చింది. ఇందులోభాగంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో దేశంలోకి ప్రవేశించిన విదేశీయులకు కనిష్టంగా రెండేళ్లు, గరిష్టంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష.. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా.. భారత్ లో పేదరికంలో మగ్గుతున్నవారు కోట్లాది మంది ఉన్నారు. పేదరికాన్ని అంతం చేయడానికి ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులతో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారంలో అక్రమ వలసలు ప్రధాన అడ్డుగోడగా నిలుస్తున్నాయి. సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులు చట్టవిరుద్ధంగా ఉండడమే కాకుండా అసలైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమఫలాలను వీరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం అమల్లోకి తీసుకువచ్చిన వలసలు, విదేశీయుల చట్టం ద్వారా వారిని దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటోంది.

# మత మార్పిడి చట్టాలపై సమాధానమివ్వండి

- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు 4వారాల గడువు
- మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని పిటిషన్ల విచారణ

న్యూఢిల్లీ : వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్గఢ్, గుజరాత్, హరియాణా, ఝార?ండ్, కర్ణాటక తమ సమాధానాలను తెలియజేయడానికి నాలుగు వారాల గడువును ఇచ్చింది. రాష్ట్రాల ప్రతిస్పందన అందిన తర్వాత మతమార్పిడి నిరోధక చట్టాల అమలును నిలిపివేయాలన్న విజ్ఞప్తులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. పిటిషనర్లను రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది. మత మార్పిడి చట్టాలపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను ఆరు వారాల తర్వాత పరిశీలిస్తామని వెల్లడించింది. పలు రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది.

**యూపీలో కఠినమైన చట్టం :** వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాల చట్టబద్ధతను సవాలు చేస్తూ 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఎన్జీఓ తరపున సీనియర్ న్యాయవాది చందర్ ఉదయ్ సింగ్ సుప్రీంకోర్టు ఎదుట వాదనలు వినిపించారు. ప్రస్తుత మత మార్పిడి నిరోధక చట్టంలో ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మరింత కఠినమైన మార్పులను తీసుకొచ్చాయన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని మత మార్పిడి నిరోధక చట్టం అమలుపై స్టే విధించాలని కోరారు. ఈ చట్టాలను మత స్వేచ్ఛ చట్టం అని పిలిచినప్పటికీ, అవి మైనారిటీల మత స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం మతమార్పిడులకు పాల్పడితే 20 ఏళ్లు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని, దీన్ని జీవిత ఖైదుకు కూడా పెంచవచ్చని అన్నారు. బెయిల్ నిబంధనలు కూడా పీఎంఎల్ఏ చట్టంలాగే కఠినంగా ఉన్నాయని కోర్టుకు తెలియజేశారు. అలాగే మతాంతర వివాహం చేసుకున్నవారికి బెయిల్ రావడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు.

చాలా రాష్ట్రాలు ఇప్పటికే ఇటువంటి చట్టాలను అమలు చేశాయని, ఈ విషయంలో తాజాగా రాజస్థాన్ ఒక చట్టాన్ని ఆమోదించిందని సుప్రీంకోర్టు ఎదుట సింగ్ వాదనలు వినిపించారు. ఉత్తర్ప్రదేశ్లో ప్రవేశపెట్టిన సవరణలు ప్రకారం ఎవరైనా వ్యక్తి ఫిర్యాదు చేయవచ్చని, పండగల సమయంలో గుంపులు మత మార్పిడి చేసుకున్న వారిని అడ్డుకుంటున్నాయని స్పష్టం చేశారు. స్పెషల్ లీవ్ పిటిషన్లలో దాఖలు చేసిన సవరణ దరఖాస్తులను అనుమతించాలని ఆయన కోరారు. అలాగే మధ్యప్రదేశ్ ఆమోదించిన మత మార్పిడి నిరోధక చట్టంపై మధ్యంతర స్టే విధించాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జై సింగ్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ తరపున వాదిస్తున్న న్యాయవాది వృందా గ్రోవర్ కూడా తన క్లయింట్ కూడా ఈ చట్టాలను నిలిపివేయాలని పిటిషన్ దాఖలు చేశారని ధర్మాసనానికి తెలియజేశారు.

**రాష్ట్రాల తరపున వాదించింది ఎవరంటే? :** మత మార్పిడి నిరోధక చట్టాల అమలుపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ప్రతిస్పందన తెలియజేయాలని రాష్ట్రాల తరపున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్కు ధర్మాసనం తెలిపింది. మూడు–నాలుగేళ్ల తర్వాత అకస్మాత్తుగా వారు స్టే కోసం దాఖలు చేస్తారని నటరాజ్ పేర్కొన్నారు. తాము ప్రతిస్పందనలు దాఖలు చేస్తామన్నారు. మోసపూరిత మత మార్పిడులపై నిషేధం కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్ను కూడా ధర్మాసనం డీ–ట్యాగ్ చేయాలని ఆదేశించింది. ఈ కేసును కమ్యూనికేట్ చేసేందుకు పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రుష్టిని, రాష్ట్రాల తరపున న్యాయవాది రుచిరాను నోడల్ న్యాయవాదిగా నియమించింది



**.పిటిషన్లో ఏముందంటే? :** మత మార్పిడి నిరోధక చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 25 లను ఉల్లంఘిస్తున్నాయని 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్లో పేర్కొంది. ఎందుకంటే ఇవి ఒక పౌరుడి వ్యక్తిగత స్వేచ్ఛ, తనకు నచ్చిన మతాన్ని ఆచరించే స్వేచ్ఛను అణిచివేసే అధికారం రాష్ట్రాలకు కల్పిస్తున్నాయని ఆరోపించింది. ఈ క్రమంలో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాల స్పందన కోరింది.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

- డెహ్రాదూన్ ను ముంచెత్తిన వరదలు ● 8 మంది కార్మికులు మృతి! - పలువురు గల్లంతు





డెహ్రాదూన్ : ఉత్తరాఖండ్ డెహ్రాదూన్ లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

**విద్యాసంస్థలకు సెలవులు :** డెహ్రాదూన్లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

**కార్మికుల మృతి? :** ప్రేమ్నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియాలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం :** అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయంనుంచి నదిభారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు. "ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.

**ధామికి మోదీ ఫోన్ :** అయితే ఉత్తరాఖండ్లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.

ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

# గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం..

- ఐక్యరాజ్యసమితి నివేదిక

గాజా : గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇజ్రాయెల్లోని అగ్రనాయకులు కూడా ఈ దాడులను ప్రోత్సహించారని పేర్కొంది. మొత్తం 72 పేజీల నివేదిక మంగళవారం విడుదలైంది. ఇజ్రాయెల్ 2023 అక్టోబర్ నుంచి 4 జాతి విధ్వంసకర దాడులకు పాల్పడిందని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక వివరించింది.

అక్టోబర్ 7 దాడులకు ముందు నుంచే ఇజ్రాయెల్ పాలస్తీనాలోకి సరకు రవాణాను అడ్డుకుందని నివేదిక తెలిపింది. హమాస్ దాడి తర్వాత రవాణా పూర్తిగా ఆగిపోవడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని వివరించింది. 'జీవనాధార అవసరాలను నిలిపివేయడాన్ని ఇజ్రాయెల్(%×ంతీఖవశ్రీ%) ఆయుధంగా మలచుకుంది. ముఖ్యంగా నీరు, ఆహారం, విద్యుత్, ఇంధనం, మానవతా సాయం సహా ఇతర ముఖ్యమైన సామగ్రిని నిలిపివేసింది' అని ఐక్యరాజ్యసమితి కమిషన్ పేర్కొంది.

ఇజ్రాయెల్ దాడుల కారణంగా పాలస్తీనా వాసులకు తీవ్రమైన శారీరక, మానసిక హాని జరిగిందని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. కొన్ని చర్యల ఫలితంగా ఆ ప్రాంతంలో జననాలు కూడా తగ్గిపోయాయని తెలిపింది. పౌరులు, జర్నలిస్టులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, మానవతా కార్యకర్తలపై దాడులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇచ్చింది. ఇళ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, మత ప్రదేశాలు అనే తేడా లేకుండా దాడులు జరిగాయని తెలిపింది. చిన్నారులని తెలిసి కూడా ఇజ్రాయెల్ సేనలు దాడి చేశాయని ఐదేళ్ల హింద్ రజాబ్ మరణాన్ని ఉదహరించింది. పౌరులు ప్రాణాలు కోల్పోతారని తెలిసి కూడా మందుగుండు వాడారని పేర్కొంది.

పాలస్తీనా ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం అక్టోబర్ 7 నుంచి 65 వేల మంది చనిపోయారు. వీరిలో హమాస్కు చెందిన వారు ఎంత మంది? మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారా? అనే వివరాలు వెల్లడించలేదు. అయితే, తాము ఆత్మ రక్షణ కోసమే దాడులు చేశామని ఎలాంటి మారణహోమానికి పాల్పడలేదని ఇజ్రాయెల్ చెప్పుకొచ్చింది. 'వక్రీకరించిన, తప్పుడు నివేదికను ఇజ్రాయెల్ తిరస్కరిస్తుంది.



విచారణ కమిషన్ను వెంటనే రద్దు చేయాలని పిలుపునిస్తున్నాం' అని ఇజ్రాయెల్ విదేశాంగశాఖ ప్రకటించింది. ఈ నివేదిక హమాస్ తయారు చేసిన అబద్ధాలతో కూడి ఉందని విమర్శించింది. రచయితలకు ఉగ్రమూకలతో సంబంధాలున్నాయని ఆరోపించింది. యూదుల గురించి వారి ప్రకటనలను ప్రపంచం మొత్తం ఖండించిందని ఇజ్రాయెల్ వ్యాఖ్యానించింది.

# త్వరలో సీఎం అభ్యర్థి ని ప్రకటిస్తాం

### ఆర్ జేడీ నేత తేజస్వీ యాదవ్

పట్నా: బిహార్లో ఎన్నికల వేడి రాజుకుంది. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార, విపక్ష కూటమి పార్టీల్లో సీట్ల పంపకాలపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. విపక్ష కూటమి మహాగఠ్బంధన్ సీఎం అభ్యర్థి ఎవరన్న దానిపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ స్పందించారు. బిహర్ అసెంబ్లీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ విడుదలకానుంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రచారంలో మునిగిపోయాయి. తేజస్వీ యాదవ్ 'బిహార్ అధికార్ యాత్ర'ను ప్రారంభించారు. సందర్భంగా సీఎం అభ్యర్థి గురించి ప్రశ్న ఎదురైంది. దానిపై తమ విపక్ష కూటమిలో ఎలాంటి గందరగోళం లేదని తెలిపారు. "ప్రజలే యజమానులు. వారే ముఖ్యమంత్రిని ఎంపిక చేసుకుంటారు. వారు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు. ఎవరు ముఖ్యమంత్రి కావాలో వారినే అడగండి. అప్పుడు సమాధానం మీకే తెలుస్తుంది" అని మీడియాతో మాట్లాడారు. కాగా..



ఇటీవల తేజస్వీ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సీట్ల సర్దుబాటుపై ప్రతిష్టంభన నెలకొన్న వేళ.. బిహార్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బిహార్లో తాము తిరిగి అధికారం చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలతో కూటమిలో విభేదాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బిహార్ 2020 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీట్ల సర్దుబాటును పరిశీలిస్తే.. ఆర్జేడీ 144 స్థానాల్లో బరిలోకి దిగి 75 చోట్ల విజయం సాధించింది. మరోవైపు కాంగ్రెస్ 70 స్థానాలకు గానూ 19 చోట్ల గెలుపొందింది. సీపీఐ–ఎంఎల్ 19 నియోజకవర్గాల్లో పోటీ చేసి 12 చోట్ల గెలుపు బావుటా ఎగురవేసింది. సీపీఎం, సీపీఐ వరుసగా 4, 6 స్థానాల్లో పోటీ చేసి చెరో రెండు చోట్ల విజయం సాధించాయి. గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, కూటమిలోని అన్ని పార్టీలకు సమన్యాయం జరిగేలా సీట్లను పంపిణీ చేసేందుకు కూటమి నేతలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.

## ట్రంప్‌తో భేటీకి పాక్ ప్రధాని - షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్



వాషింగ్టన్: పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్లు వచ్చే వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా సెప్టెంబర్ 25న ఇద్దరు పాక్ నాయకులు ట్రంప్తో చర్చలు జరుపుతారని పాకిస్తాన్ మీడియా పేర్కొంది. నివేదికల ప్రకారం, పాకిస్తాన్ లో తీవ్రమైన వరదలు, ఖతార్ పై ఇజ్రాయిల్ దాడి మొదలైన అంశాలు చర్చకు వస్తాయని తెలుస్తోంది. భారత్ తో దౌత్యపరమైన ఉద్రిక్తతు కూడా ఈ సమావేశంలో పరిష్కరించబడుతాయని నివేదిక తెలిపింది. అయితే, పాక్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐసీసీ), వాషింగ్టన్లోని పాక్ రాయబార కార్యాలయానికి దీనిపై ఇప్పటి వరకు అధికారిక సమాచారం లేదు. ఇప్పటికే ఆసిమ్ మునీర్ రెండు సార్లు అమెరికాలో పర్యటించారు. దీని తర్వాత, పాక్ ప్రధాని భేటీపై వార్తలు వచ్చాయి. %=ముం% పెరుగుతున్న యూఎస్–పాక్ సంబంధాలు:అమెరికాకు ప్రత్యర్థిగా పరిగణిస్తున్న చైనాతో ఇన్నాళ్లు అంటకాగిన పాకిస్తాన్, ఇప్పుడు అమెరికాతో సంబంధాల కోసం చూస్తోంది. ఏళ్ల తరబడి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. జూన్ నెలలో ట్రంప్ పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్తో వైట్హౌజ్లో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టో కరెన్సీ గురించి చర్చించడంతో పాక్–అమెరికా సంబంధాలు మళ్లీ బలపతున్నాయి. దీని తర్వాత, జూలైలో పాకిస్తాన్లో భారీగా "చమురు నిల్వలు" ఉన్నాయని, వాటిని డెవలప్ చేయడానికి సహకరిస్తామని అమెరికా చెప్పింది. ఇటీవల, ఖనిజ రంగంలో పాకిస్తాన్ అమెరికా నుంచి 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పొందగలిగింది.

## ఢిల్లీ కొత్త ఎక్సైజ్ పాలసీ..

### కనీస వయసు 25 నుంచి 21 సంవత్సరాలకు తగ్గింపు!!

### దీంతో కోట్లాది రూపాయల అదనపు ఆదాయం



ఢిల్లీ : ఢిల్లీ ప్రభుత్వ కొత్త ఎక్సైజ్ పాలసీపై పెద్ద చర్చ మొదలైంది. బీర్ తాగడానికి చట్టపరమైన కనీస వయస్సును 25 నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలనే సూచన ప్రభుత్వా నికి అందింది. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. కానీ ఈ చర్య ఢిల్లీ, దాని చుట్టుపక్కల నగరాలలో మద్యం కొనుగోలు, అమ్మకాల నియమాలను ఒకే విధంగా మార్చవచ్చు. ప్రస్తుతం ఢిల్లీలో మద్యం కొను గోలు, తాగడానికి చట్టబద్ధమైన వయస్సు 25 సంవత్సరాలు, ఇది దేశంలోనే అత్యధి.కం. అదే సమయంలో, గుర్గావ్, నోయిడా, ఘజియాబాద్ మరియు ఫరీదాబాద్ వంటి ఎన్సీఆర్ నగరాల్లో ఈ వయస్సు 21 సంవత్సరాలుగా ఉంది. ఈ వ్యత్యాసం కారణంగా, 25 ఏళ్ల లోపు ఢిల్లీ యువకులు తరచుగా పొరుగు నగరాలకు వెళ్లి మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల ఢిల్లీ ప్రభుత్వానికి ఆదాయం నష్టం వస్తుం ది. అందుకే, కొత్త పాలసీలో బీర్ కనీస వయస్సును 21 సంవత్సరాలకు తగ్గిం చాలని సూచించారు.

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు :** పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ మంత్రి ప్రవేశ్ వర్మ అధ్యక్షతన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మద్యం తయారీదారులు, రిటైలర్లు మరియు ఇతర వాటాదారుల అభిప్రాయాలను తీసుకుంటోంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అధికారుల ప్రకారం.. ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. కానీ అదే సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూడా చూస్తుంది.

**దుకాణాల స్థాన్యాలపై కూడా కఠిన నిబంధనలు :** వయస్సు తగ్గించడమే కాకుండా, కొత్త పాలసీలో మద్యం దుకాణాల స్థానాలపై కూడా కఠిన నిబంధనలు ఉంటాయి. రద్దీగా ఉండే ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, మతపరమైన ప్రదేశాలు మరియు నివాస కాలనీల దగ్గర మద్యం దుకాణాలను పెట్టకుండా చూడాలని ప్రతిపాదించారు. దీంతో పాటు మాల్స్, సూపర్మార్కెట్లలో మద్యం దుకాణాలకు సౌకర్యం కల్పించాలని కూడా ప్రతిపాదించారు. దీనివల్ల ప్రజలకు మరింత పారదర్శకమైన, సౌకర్యవంతమైన వ్యవస్థ లభిస్తుంది.

**ఆదాయం, సౌకర్యం రెండ్నింటిపై దృష్టి :** కొత్త ఎక్సైజ్ పాలసీ లక్ష్యం కేవలం పన్నును పెంచడం మాత్రమే కాదని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవడం కూడా అని ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు. వయస్సు పరిమితిని తగ్గించడం వల్ల ఆదాయం పెరగడమే కాకుండా, ఢిల్లీ మరియు ఎన్సీఆర్ మధ్య ఉన్న వ్యత్యాసం కూడా తొలగిపోతుంది. ఢిల్లీలో బీర్ కనీస వయస్సు 21 సంవత్సరాలకు తగ్గించినట్లయితే, వేలాది మంది యువకులు పొరుగు నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. దీనివల్ల ఢిల్లీకి కోట్లాది రూపాయల అదనపు ఆదాయం లభించవచ్చు. అయితే, సామాజిక సంస్థల నుంచి దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశం ఉం ది, ఎందుకంటే తక్కువ వయస్సులో మద్యం లభించడం ఆరోగ్యం, సమాజం రెండిం టికీ మంచిది కాదని వాఅభిప్రాయం.

## భారత్ నుంచి పాకిస్తాన్ ను రక్షించేందుకే ఉగ్రవాదం

### పాకిస్తాన్ ఉగ్ర లింకుల్ని బయటపెట్టిన జైషే ఉగ్రవాది

### మసూద్ అజార్ కుటుంబాన్ని భారత్ హతమార్చిందని కామెంట్స్..



పెషావర్ : జైషే మహ్మద్ ఉగ్రసంస్థ టాప్ కమాండర్ మసూద్ ఇలియాస్ కాశ్మీరీ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గత వారం పాకిస్తాన్లోని బాలాకోట్ తహసీల్ లో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమం ఉగ్రవాది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్లో జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం ఉన్న బహవల్పూర్పై భారత వైమానిక దళం దాడులు చేసింది. ఈ దాడిలో జైషే చీఫ్ మసూ ద్ అజార్ కుటుంబ సభ్యులు హతమయ్యారు. భారత్ "అజర్ కుటుంబాన్ని హతమార్చింది"ని కాశ్మీరీ అంగీకరించారు. 2016లో పంజాబ్లోని పఠాన్కోట్లోని భారత వైమానిక దళ స్థావరంపై , జమ్మూ కాశ్మీర్లోని ఉరీలోని ఆర్మీ శిబిరంపై జరిగిన రెండు దాడులతో సహా భారతదేశంపై బహుళ ఉగ్రవాద దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జైష్–ఎ–మొహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఉన్నత స్థాయి సభ్యుడు మసూద్ ఇలియాస్ కాశ్మీరీ చేసిన ప్రసంగం ఇప్పుడు వైరల్గా మారింది. జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజార్ను ఉగ్రవాదిగా ముద్రవేయ డాన్ని కాశ్మీరీ తీవ్రంగా వ్యతిరేకించారు. పాకిస్తాన్ తరుపున ఉగ్రవాదానికి పాల్పడ్డామని ఇతను అంగీకరించాడు. "ఉగ్రవాదాన్ని స్వీకరించి, ఈ దేశ (పాకిస్తాన్) సరిహద్దులను రక్షించడానికి మేము ఢిల్లీ, కాబూల్, కాందహార్లతో పోరాడాము. అన్నింటినీ త్యాగం చేసిన తర్వాత, మే 7న, బహవల్పూర్లో భారత దళాలు మౌలానా మసూద్ అజార్ కుటుంబాన్ని ముక్కలు ముక్కలు చేశాయి" అన్ని కాశ్మీరీ చెబుతున్నట్లు వీడియోలో స్పష్టంగా చూడొచ్చు.


## భక్తుల డబ్బు.. కల్యాణ మండపాల నిర్మాణానికి కాదు

### సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కల్యాణ మండపాల నిర్మాణానికి కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడు లోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రంలోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన 'సుప్రీం' ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "కల్యాణ మండపాల ఏర్పాటు కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు. ఆలయ అభివృద్ధి వంటి వాటికోసం ఇస్తుంటారు. ఒక ఆలయ ప్రాంగణంలో పెళ్లి జరుగుతుంటే.. అక్కడ అసభ్యకరమైన పాటలు ప్లే చేస్తుంటే.. అది సరైనదేనా?" అని ప్రశ్నించింది. ఆ డబ్బును విద్య, వైద్యం వంటి దాతృత్వ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే బాగుంటుందని సూచించింది. తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది.



"విద్య యొక్క మొత్తం ఉద్దేశ్యం అద్దాలను కిటికీలుగా మార్చడం."
- సిడ్నీ జె. హారిస్



"విద్య అనేది జ్వాలను వెలిగించడం, దానిని నింపడం కాదు "
- సోక్రటీస్



"మనసు నింపాల్సిన పాత్ర కాదు, కానీ రగిలించాల్సిన అగ్ని."
- ప్లూటార్క్

# తెలుగు మరియు సంస్కృత భాషల పునర్ వైభవానికి కృషిచేస్తా

● సాహిత్యాన్ని కనుమరుగవ్వకుండా పరిరక్షించుకోవాలి ● రాబోయే రోజుల్లో తెలుగు భాష ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోనున్నది ● తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమి చైర్మన్ ఆర్డీ విల్సన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు మరియు సంస్కృత భాషల పరిరక్షణకు అకాడమీ ద్వారా కృషి చేస్తానని తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ఛైర్మన్ ఆర్డీ విల్సన్ అన్నారు. తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు మరియు సంస్కృత అకాడమీ ఛైర్మన్ శ్రీ. ఆర్డీ విల్సన్ (శరత్ చంద్ర) తో సంపాదక, రచయితలు మరియు భాషాభిమానుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించడం జరిగింది. సామజిక రంగంలోనే కాకుండా సాహిత్యంలో తనదైన ముద్రను వేసి, వెనుకబడిన బలహీన పేద బడుగు వర్గాల హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టడమే కాకుండా, తన రచనలతో వార్తా పత్రికల ద్వారా తనదైన శైలిలో సమాజంలో అనేక అంశాలపై గళమెత్తిన సంఘ సంస్కర్త శ్రీ. ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర) అని సంపాదకులు కొనియాడారు. అనంతరం ఆర్డీ విల్సన్ (శరత్ చంద్ర) మాట్లాడుతూ తెలుగు భాషపై, సాహిత్యం పై తనకున్న మక్కువతో వైద్య రంగాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నా తాను మాత్రం సాహిత్యం వైపే అడుగేసి సమాజాభివృద్ధికి దోహద పడే అనేక నవలలు, కథలు, నాటకాలు రచించానని తెలిపారు. అంతే కాకుండా సమాజం పై ఉన్న బాధ్యతతో సమకాలిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పత్రికా విలేకరిగా కూడా పనిచేశానని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలుగు భాష ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోనున్నదని, తెలుగు భాషా పరిరక్షణకు తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ద్వారా కృషి చేస్తామని హామి ఇచ్చారు. తెలుగు భాష యొక్క సౌందర్యం మాట్లాడంలో, సాహిత్యం చదవడంలో ఇమిడి ఉందన్నారు. కులానికి, మతానికి భాషను ఆపాదించవద్దని కోరారు. నడుస్తున్న చరిత్రకు సాహిత్యం ఒక సాక్షి అని అలాంటి సాహిత్యాన్ని కనుమరుగవ్వకుండా పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు మరియు సంస్కృత అకాడమీలో పనిచేసే ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరిస్తూ, విద్యార్థులకు ఈ అకాడమీ ద్వారా మరిన్ని సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పచెప్పిన కూటమి ప్రభుత్వానికి ఆర్డీ విల్సన్ ధన్యవాదాలు తెలియచేసారు.కలెక్టర్ల సమావేశం కారణంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని ఉన్నా రాలేకపోతున్నానని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన ఆర్డీ విల్సన్ ను రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమం మరియు ఆరోగ్య శాఖా మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో అభినందించారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఏపీ లైబ్రరీ అసోసియేషన్ ఛైర్మన్ కోటేశ్వర రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ మరియు ఇతర అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పే జానపద గేయాలు, తెలుగు సాహిత్య పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# జనవరి కల్లా రెండు క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటు



● 2027కి మరో మూడు కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్న ఐబీఎం ● ఏటా రూ.5 వేల కోట్ల ఎగుమతుల సాధనే లక్ష్యం ● రూ.1000 కోట్ల ప్రోత్సహకాలతో వంద అంకుర సంస్థల ఏర్పాటు ● 90 వేల ఉద్యోగుల సామర్థ్యంతో 50 ఎకరాల్లో అమరావతి క్వాంటం వ్యాలీ ● 2035 కల్లా అమరావతిని భారత దేశ క్వాంటం క్యాపిటల్‌గా రూపొందించడమే ఆశయం ● జిల్లాలో క్వాంటం రాయబారులు కలెక్టర్లే ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడి

అమరావతి: అమరావతి క్వాంటం వ్యాలీలో ఐబీఎం సంస్థ వచ్చే జనవరి కల్లా రెండు క్వాంటం కంప్యూటర్లు ఏర్పాటు చేయనుందని, 2027 నాటికి మరో మూడు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖల కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు ఆయన అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి ప్రజంటేషన్ ఇచ్చారు. గ్లోబల్ క్వాంటం డెస్టినేషన్గా ఏపీని మార్చాలనే దిశగా పనులు చేపడుతున్నామన్నారు. ఇందుకోసం రెండు దశలుగా రోడ్ మ్యాప్ రూపొందించుకుని ముందుకెళుతున్నామన్నారు. 2030 కల్లా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి ఏటా 5వేల కోట్ల మేర క్వాంటం హర్డ్వేర్ ఎగుమతులను సాధించాలన్నదే లక్ష్యమని, దీంతో పాటు ఏటా 5 వేల మందికి క్వాంటం కంప్యూటింగ్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. రూ.వెయ్యి కోట్ల ప్రోత్సహకాలతో క్వాంటం వ్యాలీలో కనీసం 100 అంకుర సంస్థలు (స్టార్టప్లు) ఏర్పాటు చేయాలనేది సంకల్పమన్నారు. క్వాంటం వ్యాలీ రాకతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. వైద్య ఆరోగ్యం, బీమా, ఫైనాన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, మెటీరియల్ సైన్స్ అండ్ కెమిస్ట్రీ, ఆప్టిమైజేషన్ అండ్ లాజిస్టిక్స్, క్లైమేట్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట సహా మొత్తం 14 రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ లాగర్థమ్స్తో అద్భుత ఫలితాలు రాబట్టవచ్చని తెలిపారు. లి50 ఎకరాల్లో క్వాంటం వ్యాలీలి రాజధాని అమరావతిలో అమరావతి క్వాంటం వ్యాలీ నిర్మాణం కొరకు సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. ఇక్కడ క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి సంబంధించి భవన నమూనాలు సిద్ధం చేశామని వెల్లడించారు.ఈ భవనంలో దాదాపు 80 నుంచి 90 వేల మంది పనిచేయనున్నారు. భవన సముదాయంలో భవిష్యత్తులో 3 లక్షల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్లు పనిచేయనున్నాయని చెప్పారు. క్వాంటం వ్యాలీలో పెట్టుబడులు, కార్యకలాపాలు సాగించడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ముందుకు వచ్చాయని, ఈ సంస్థలతో ఇప్పటికే ఎంఓయూ కూడా కుదుర్చుకున్నామన్నారు. ఇప్పటికే అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కంపెనీ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నియామకాలు కూడా జరిగాయన్నారు. ఈ రంగంలో అపారమైన ఉపాది, ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని చెప్పారు. లిజిల్లాల్లో క్వాంటం రాయబారులు కలెక్టర్లేలి జిల్లా స్థాయిలో ప్రజలు, విద్యార్థుల్లో క్వాంటం రంగంపై అవగాహన కల్పించడానికి జిల్లాల్లో రాయబారులుగా వ్యవహరించాల్సింది జిల్లా కలెక్టర్లేనని భాస్కర్ కాటంనేని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ ఆవశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయా జిల్లాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రధానంగా కళాశాలల్లో యువతకు దీనిపట్ల అవగాహన పెంపొందించి ఈ క్వాంటం కంప్యూటింగ్ కోర్సులు చదివేలా కూడా ప్రోత్సహించాలన్నారు. అలాగే అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో క్వాంటం కంప్యూటింగ్ కర్రికులమ్ గా ఉండేలా చూడాలన్నారు. క్వాంటం సూత్రాలపూ విద్యార్థుల్లో పూర్తీ అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఫ్యూచర్ సైన్స్ సొసైటీకి సిద్ధంగా ఉండేలా మన విద్యార్థులు సిద్ధంగా ఉండేలా చేయడంపైన కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. లిక్వాంటం వ్యాలీ భవన నమూనాకు సీఎం ప్రశంసలి రాజధాని అమరావతిలో నిర్మించనున్న అమరావతి క్వాంటం వ్యాలీ భవన సముదాయ నమూనాపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంత్రుప్తి వ్యక్తం చేశారు. నమూనా బాగుందని, అనేక కసరత్తులు చేసిన తర్వాత తక్కువ సమయంలోనే మంచి నమూనా రూపొందించారని ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేనిని అభినందించారు.


# సర్టిఫికెట్లు మనమిత్ర నుంచే డౌన్ లోడు చేసుకోవాలి

● ప్రజల్ని కార్యాలయాలకు పిలిపించుకోకండి ● అన్ని సర్టిఫికెట్లు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇచ్చేలా ఏర్పాట్లు ● డిజిలాకర్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం ● సర్టిఫికెట్లను దుర్వినియోగం చేసే వీలుండదు ● ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యత కలెక్టర్లదే ● ప్రతి శుక్రవారం ఇంటింటా మనమిత్రపై ప్రచారం చేయించండి ● ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలెవ్వరూ కూడా సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అన్ని సర్టిఫికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే డౌన్ లోడు చేసుకునే విధంగా ప్రజలకు తెలియజెప్పాలని ఐటీ, మరియు ఆర్టీజీ శాఖల కార్యదర్శి భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అమలుపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అద్భుతమైన సాధనమని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చేయడంలో జిల్లా కలెక్టర్లే కీలకపాత్ర పోషించాలన్నారు.

క్యాస్ట్, నేటివిటీ, జనన, మరణ ధృవీకరణ పత్రాలు ఇతరత్రా సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, దయచేసి సర్టిఫికెట్ల జారీ కోసం ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలకు పిలిపించుకోకండని ఆయన కోరారు. ఇప్పటికీ కూడా చాలా మంది అధికారులు సర్టిఫికెట్ల జారీ కోసం ప్రజలను కార్యాలయాలకు పిలిపించుకుంటున్నారని ఇది సరికాదన్నారు. జిల్లా స్థాయిలో కింది స్థాయి కార్యాలయాల్లో, అధికారులు, సిబ్బందికి ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్లోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్ డౌన్ లోడు చేసుకోవచ్చన్నారు. వాట్సాప్ ద్వారా డౌన్లోడు చేసుకునే డిజిటల్ సర్టిఫికెట్లు సురక్షితమైనవని, అన్ని సర్టిఫికెట్లను డిజిలాకర్లో ఉంటాయని, అలాగే బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని, కాబట్టి ఈ సర్టిఫికెట్లను ఎవ్వరూ కూడా ట్యాంపర్ చేయలేరని తెలిపారు. ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకుంటే ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలుంటాయో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.


ఇందుకోసం జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ప్రతి శుక్రవారం గ్రామవార్డు సచివాలయ సిబ్బందిని ప్రతి ఇంటికి పంపి, అక్కడ ప్రజలతో మమేకమై వారికి మనమిత్ర యాప్ ఎలా ఉపయోగించుకోవచ్చో వివరంగా




తెలియజెప్పి అవగాహన కల్పించాలన్నారు. ఇది పూర్తీగా విజయవంతం చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనన్నారు. అధికారులకు సైతం వాట్సాప్ గవర్నెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు ఆయా జిల్లాలు, మండలాల్లో అమలు ఏ స్థాయిలో ఉంది, ప్రజల సంతృప్తి ఎలా ఉందనేది మనమిత్రలోనే తెలుసుకోవచ్చున్నారు. ఇప్పటికీ రెవెన్యూశాఖలో పనులు సంక్లిష్టంగా ఉన్నాయని మెజార్టీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 738 రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. తదుపరి కూడా మరిన్ని సేవలను ఇందులో జోడిస్తామన్నారు.

# పారదర్శకంగా భూసేవలు

● డిజిటల్ రికార్డులు, చట్టబద్ధమైన పట్టాల పంపిణీపై రెవిన్యూ శాఖ దృష్టి ● భూ వివాదాలు తగ్గే అవకాశాలు ● 70 శాతం ఫిర్యాదులు రెవిన్యూశాఖకు సంబంధించినవే ● సీసీఎల్ఏ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి జయలక్ష్మి ● రెవెన్యూ శాఖలు" పై జరిగిన సమీక్షలో...



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రెవెన్యూ అనుబంధ శాఖల నోడల్ సెక్రటరీ, సీసీఎల్ఏ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకమైన భూసేవలు, డిజిటల్ రికార్డులు, చట్టబద్ధమైన పట్టాల పంపిణీ, వేగవంతమైన మ్యూటేషన్, భూ వివాదాల పరిష్కారం వంటి అంశాలపై రెవిన్యూ శాఖ దృష్టి సారించినట్లు తెలిపారు. వీటి ద్వారా ప్రజల విశ్వాసం పెరగడంతో పాటు, వ్యవసాయానికి, పెట్టుబడులకు అనుకూలమైన భూముల పరిపాలన వ్యవస్థ ఏర్పడుతోందన్నారు. పట్టాల పంపిణీ రాష్ట్రంలో ముఖ్యమైన కార్యక్రమంగా కొనసాగుతోంది. భూస్వామ్య హక్కులు స్పష్టంగా తెలియజేసే పట్టాలను గ్రామస్థాయి లో పంపిణీ చేస్తున్నారు. దీని ద్వారా భూస్వాములకు చట్టపరమైన రక్షణ లభిస్తోంది, అలాగే భూమి రికార్డులు స్పష్టతతో ఉండటం వలన భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు నుండి పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రస్సల్ సిస్టం ద్వారా వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం వరకూ ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉండేవని వాటి సంఖ్యను తగ్గించేందుకు జిల్లాల వారీగా వర్కు షాపులను నిర్వహించామని చెప్పారు. 2.5లక్షల ఫిర్యాదులకు గాను 2.15లక్షల ఫిర్యాదులను అనగా (84.5శాతం)పరిష్కరించగా 39,712 ఫిర్యాదులు అనగా (15.58 శాతం) ప్రోగ్రెస్ లో ఉన్నట్టు తెలిపారు.అన్ని ఫిర్యాదులను జిల్లాల్లో నూరు శాతం ఆడిట్ చేయించడం జరుగుతోందన్నారు. మానిఫెస్టో అంశాలైన అందరికీ ఇళ్ళు కార్యక్రమానికి సంబంధించి 1.75లక్షల దరఖాస్తు చేయగా ఇప్పటి వరకు 20 వేల 674 ఆమోదించగా,మరో లక్షా 2 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా 52 వేల 501 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందన్నారు. రెగ్యులరైజేషన్ స్కీములు కూడా అమలవుతున్నాయి. అనధికార ప్లాట్లకు చట్టబద్ధత కల్పించేందుకు ఈ విధానం ఉపయోగపడుతోంది. దీని ద్వారా ప్రజలు తమ స్థలాలపై చట్టబద్ధ హక్కులు పొందుతారు.వెబ్ల్యాండ్ సిస్టమ్ ద్వారా భూమి రికార్డులను పూర్తిగా డిజిటల్ రూపంలో మార్చారు. ఆటోమేటెడ్ టెంప్లేట్లు వినియోగించడం వల్ల భూమి మ్యూటేషన్ ప్రక్రియ వేగవంతమవుతోంది. రైతులు, పౌరులు సులభంగా తమ భూమి వివరాలను ఆన్లైన్లో చూసుకునే సౌకర్యం కలుగుతోంది. మ్యూటేషన్ రిఫార్మ్స్ ద్వారా భూమి లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతోంది. రిజిస్ట్రేషన్ తర్వాత భూమి యజమాని పేరులో ఆటోమేటిక్గా మార్పులు జరగే విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని వలన అవినీతి అవకాశాలు తగ్గి, ప్రజలకు న్యాయం జరుగుతోంది. భూ వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్లు చేపడుతున్నారు. కలెక్టర్లు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న వివాదాస్పద కేసులను సమీక్షించి తక్షణ పరిష్కారం చూపిస్తున్నారు. దీని ద్వారా రైతులకు, పేదలకు త్వరితగతిన న్యాయం అందుతోందని ఆమె తెలిపారు. ఆన్లైన్ రెవెన్యూ కోర్టు మేనేజిమెంట్ సిస్టమ్ కింద 10 వేల 142 కేసులు నమోదయ్యాయని వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు సిసిఎల్ఏ జయలక్ష్మి పేర్కొన్నారు. భూముల రీసర్వే 2.0 కు సంబంధించి మొత్తం 16 వేల 816 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 6 వేల 860 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని అన్నారు.మిగతా గ్రామాల్లో ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆరు మాసాలకు 2వేల గ్రామాల్లో రీసర్వేను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అదేవిధంగా రాష్ట్రంలో స్టాంపులు %ఽ% రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచడమే కాకుండా, పౌరులకు ఆధునిక సాంకేతికతతో సులభమైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డిజిటలైజేషన్ చేపట్టి, ప్రజలకు ఆన్లైన్ సర్వీసులు అందిస్తున్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత వెంటనే డాక్యుమెంట్లను ఆన్లైన్లో చూడగల సదుపాయం కల్పించబడింది. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మార్చేలా సాఫ్ట్వేర్ ఆధారిత వ్యవస్థ ప్రవేశపెట్టబడింది. ముందుగా క్యూలైన్లో ఎక్కువ సమయం వెచ్చించాల్సి వచ్చినా, ఇప్పుడు అపాయింట్మెంట్ స్లాట్ బుకింగ్ ద్వారా సౌకర్యం కల్పించారు. మ్యూటేషన్ లింకేజీ – రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే భూమి యజమాని పేరు ఆటోమేటిక్గా రెవెన్యూ రికార్డుల్లో అప్డేట్ అయ్యే విధానం అమలు చేస్తున్నారు. దీని వలన ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఆదాయం పెంపు చర్యలులో భాగంగా డిమాండ్ రిజిస్ట్రేషన్లు పెంచడం, అండర్ వాల్యుయేషన్ నియంత్రణ, పెండింగ్ రికవరీలు వసూలు చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఇ-స్టాంపింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. పాత పేపర్ స్టాంపుల బదులు ఎలక్ట్రానిక్ స్టాంపులు వినియోగించడం వల్ల అవినీతి తగ్గి, భద్రత పెరుగుతోంది. ప్రజలకు సౌకర్యంగా సింగిల్ విండో సిస్టమ్ ద్వారా ఒకే ప్లాట్ ఫారమ్లో రిజిస్ట్రేషన్, స్టాంపులు, మ్యూటేషన్, ఎన్కంబ్రెన్స్ సర్టిఫికేట్ వంటి సేవలను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్ విడుదల



తిరుమల : తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగిన టీటీడీ బోర్డు సమావేశం సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్–2025ను విడుదల చేశారు.తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 02 వరకు జరుగనున్నాయి. సెప్టెంబర్ 23న అంకురార్పణం, సెప్టెంబర్ 24న ధ్వజారోహణం, సెప్టెంబర్ 28న గరుడవాహనం, అక్టోబర్ 2న చక్రస్నానం జరుగనున్నాయి.

## టీటీడీ ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి

**భక్తులకు మరింతగా సేవ చేసేందుకు కృషి చేస్తా : టిటిడి ఈవో**



తిరుమల : టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ కు టిటిడి పాలక మండలి ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. టిటిడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన ఈఓను టిటిడి ఛైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.గతంలో ఈఓగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు.టీటీడీ ఈవోగా రెండవసారి అవకాశం ఇచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి అనిల్ కుమార్ సింఘాల్ కృతజ్ఞతలు తెలిపారు. బోర్డు సలహాలు, సహకారంతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఈవో తెలిపారు.అంతకుముందు టిటిడి ఛైర్మన్ మరియు బోర్డు సభ్యులు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను సన్మానించారు.


## శ్రీవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 02వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆగమానుసారంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు.కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు", అని తెలిపారు. పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు", అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## దళితవాడల్లో 1000 ఆలయాల నిర్మాణం

● శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : ఛైర్మన్ బీఆర్ నాయుడు ● 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ ● టిటిడిపై తప్పుడు ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు



తిరుమల : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి ఛైర్మన్ మీడియాకు వివరించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు :** తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నాం.ఈ నెల 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం 05.43 గం.ల– 06.15 గం.ల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణము నిర్వహించడం జరుగుతుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నాం.

అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారు.సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిఏసి– 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు.అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రివర్యులు ఆవిష్కరిస్తారు.

ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టాం.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నాం. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశాం.ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నాం.ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ పుష్కరిణి, కల్యాణ వేదిక మండపం, రాజగోపురం, ఆర్చి, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు, తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పుష్కరిణి పునః నిర్మాణానికి రూ.1.50 కోట్లతో పనులు చేపట్టేందుకు నిర్ణయం. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం.ఎస్.రాజు, పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, సదాశివరావు, జానకి దేవి, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, సుచిత్ర ఎల్లా, రంగశ్రీ ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమ పర్యవసానం

# తెలంగాణ విమోచనం

**సామాన్యులే సాయుధులై సాగిన ఉద్యమం**

**పటేల్ వ్యూహాలతో భారతావనిలో చేరిన తెలంగాణ**

**సెప్టెంబరు 17.. దీని వెనుక ఎంతో ఉద్వేగం.. ఎంతో వివాదం**

**భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం.. సాగిన తెలంగాణ సాయుధ పోరాటం అత్యంత విలక్షణమైంది. ఇది నిజాం నిరంకుశ పాలనకు, వెట్టి చాకిరీకి, దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన సమరమే కాదు.. అణచివేతను సహించలేని ప్రజల సామూహిక తిరుగుబాటు. పీడితుల పట్ల సానుభూతితో పిడికిలి బిగించి పోరాడిన ఒక తరం చరిత్ర. బాల్యం నుంచే వేలమందిని ఉద్యమం వైపు ఆకర్షితులను చేసిన మహత్తర పోరాటం. మహిళలు సైతం కొంగు బిగించి బందూకులు పట్టిన మహోజ్వల ఘట్టం. అనేక నిర్బంధాలు, దాడులు, దౌర్జన్యాలు, చిత్రహింసలను ఎదుర్కొని.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిజాం రాచరికానికి, భూస్వాముల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి ప్రపంచంలో ఎందరికో స్ఫూర్తినిచ్చిన ఉద్యమం.**



1948 సెప్టెంబరు 17న నిజాం నవాబుకు చెందిన సైన్యం భారత సైన్యానికి లొంగిపోయింది. దీనితో భారత్ నడిబొడ్డున ఉన్న ఒక పెద్ద సంస్థానం చరిత్ర ముగిసింది. దేశంలో జమ్మూ-కశ్మీర్, నైజాం సంస్థానాలది ప్రత్యేక చరిత్ర. ఆ రెండింటికి సరితూగే సంస్థానాలు ఆనాడు లేవు. 550 పైచిలుకు ఉన్న సంస్థానాల్లో ఆ రెండే భారత్ నాయకత్వ పటిమను పరీక్షించాయి. 1947 ఆగస్టు 15 నాటికి భారత యూనియన్లో చేరకుండా విపరీత తాత్సారం చేసి తీవ్ర ఉత్కంఠను, ఉద్రిక్తతను సృష్టించినవి ఈ రెండే. పాకిస్థాన్ అనుకూల శక్తులు ఒకవైపు నుంచి జమ్మూ-కశ్మీర్ను ముట్టడిస్తూ రావటం వల్ల ఆ సంస్థానం మహారాజు హరిసింగ్ 1947 అక్టోబర్ 27న భారత యూనియన్లో విలీనం చేయడానికి అంగీకరించారు. కశ్మీర్ మహారాజు లాగానే నిజాం కూడా చివరివరకూ స్వతంత్రంగా ఉండటానికి ప్రయత్నించాడు. అనివార్య పరిస్థితుల్లోనే ఇద్దరూ విలీనానికి అంగీకరించారు.

1948 సెప్టెంబరు 17కు ముందూ, వెనుక జరిగిన సంఘటనలను పరిశీలిస్తే ఇలాంటి ఎన్నో సంగతులు వెలుగులోకి వస్తాయి. ముఖ్యంగా ఈ రెండు సంస్థానాల విలీన ప్రక్రియలనూ, ఆ తర్వాతి పరిణామాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ప్రముఖుల్లో వి.పి.మేనన్ ఒకరు. ఆనాటి దేశీయ వ్యవహారాలమంత్రిత్వశాఖలో సంస్థానాల వ్యవహారాలు ఆయన చేతి మీదుగానే జరిగాయి. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేతృత్వంలో ఆయన పనిచేశారు. పదవీ విరమణ అనంతరం పటేల్ కోరిక మేరకు సంస్థానాల విలీనంపై సమగ్ర సమాచారంతో ఒక పుస్తకం రాశారు. అందులో హైదరాబాద్ సంస్థానానికి కేటాయించినన్ని పేజీలు మరే సంస్థానానికి కేటాయించలేదు. నెహ్రూ, పటేల్లు హైదరాబాద్ సంస్థానా నికి ఇచ్చిన ప్రాధాన్యం మరే సంస్థానికి ఇవ్వలేదని చెప్పుకోవచ్చు. స్వతంత్రంగా ఉండ టానికి చివరివరకూ ప్రయత్నించిన నిజాం నవాబు కారణంగా భారత సైన్యాలు చిన్నపాటి యుద్ధం చేయాల్సి వచ్చినా పటేల్ కానీ, నెహ్రూ కానీ నవాబుపై ఏ మాత్రం శత్రుత్వాన్ని ప్రదర్శించలేదు. తన సైన్యాలు లొంగిపోయాయని ప్రకటించిన తర్వాతా ఆయనతో చాలా గౌరవప్రదంగా వ్యవహరిం చారు. ఆయన్ను రాజప్రముఖుడిగా ప్రకటిం చారు. తన సొంత భూములను ప్రభుత్వపరం చేసినందుకు నష్టపరిహారం గా భారీ మొత్తాన్ని ఇచ్చారు. ఉదారంగా పెన్షన్ సైతం ఇచ్చారు. సొంత ఆస్తులను భారీగా కలిగి ఉండటానికి అనుమతిచ్చారు. నవాబుకే కాకుండా జాగీరుదార్లకు కూడా వారి వార్షికాదాయాన్ని లెక్కగట్టి సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించడం గమనార్హం. భారత రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ ఫర్మానాను సైతం నవాబు విడుదల చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి రాకముందు అంటే 1950 జనవరి 26 వరకూ నిజాం విడుదల చేసిన ఫర్మానా ఆధారంగానే హైద రాబాద్ రాష్ట్రంలో పరిపాలన సాగింది. అంతెందుకు 1949 డిసెంబరు వరకూ మేజర్ జనరల్ చౌధురి ఆధ్వర్యంలో కొనసాగిన మిలి టరీ గవర్నర్కు విశేష అధికారాలిచ్చే ఫర్మానాను సైతం నవాబే విడుదల చేశారు. ఆ తర్వాత ఎం.కె.వెల్లోడిని ముఖ్యమంత్రిగా నియమించటం నైజాం చేతుల మీదుగానే సాగింది. నిజానికి వీరిద్దరి హయాంలోనే హైదరాబాద్ సంస్థానం పరిపాలనా రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. పరిపాలనా యంత్రాంగాన్ని గాడిలో పెట్టారు. పోలీసు, సైన్యం, పౌర ఉద్యోగాల్లో ముస్లింలకు ఆనాడు మితిమీరిన ప్రాధాన్యం ఉండేది. కొన్ని కీలక ఉద్యోగాల్లో 75 శాతం వరకూ వారే ఉండేవారు. ఖాసింరజ్వీ నాయకత్వాన రజాకార్లు పేట్రేగడం, దీనికి సమాంతరంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటంతో చాలా గ్రామాల్లో పరిపాలన స్తంభించిపోయింది. ఆ అస్తవ్యస్త స్థితిని సరిదిద్దటానికి.. ముస్లింల ఆధిపత్యాన్ని పాలనా యంత్రాంగలో తగ్గించటానికి మద్రాసు, బొంబాయి రాష్ట్రాల నుంచి ఉద్యోగులను తీసుకొచ్చారు. వారి ప్రవర్తన, ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగానే 'ఇడ్లీ సాంబార్ గోబ్యాక్' అనే నినాదం ఆనాడు మారుమోగింది.





### అసలు వివాదం ఎందుకు మొదలైంది?

భారత రాజ్యాంగ పరిషత్తులో చేరేది లేదని నవాబు 1947 జూన్ 3న ఫర్మానా విడుదలచేయటంతో హైదరాబాద్ స్టేట్ భవిష్యత్తుపై సందిగ్ధతకు బీజాలు పడ్డాయి. ఆ తర్వాత భారత్-పాక్లో దేంట్లోనూ చేరబోరని ఆగస్టు 8న నిజాం చేసిన ప్రకటనతో తేటతెల్లమైంది. గవర్నర్ జనరల్గా ఉన్న మౌంట్బాటెన్ చాలా చెప్పిచూశారు. స్వతంత్రంగా ఉండటం అసాధ్యమని, చివరకు అన్ని అధికారాలు పోవటం ఖాయమని కూడా హెచ్చరించారు. ఫలితం కనపడలేదు. బ్రిటిష్ అధికారుల నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపిద్దామని మౌంట్బాటెన్ ప్రతిపాదించారు. నైజాం ససేమిరా అన్నారు. సంస్థానాల్లో ప్రజాభిప్రాయ సేకరణ అన్నది ఆనాటి కాంగ్రెస్ విధానంలో ఒక భాగం. సంస్థానాల్లో భిన్న మతాలకు చెందిన ప్రజలున్న చోట దీన్ని ఇంకా బలంగా నొక్కిచెప్పారు. కశ్మీర్లో కూడా ప్రజాభిప్రాయ సేకరణకు అందుకే అంగీకరించారు. హైదరాబాద్లో ప్రతిపాదన కూడా అందులో భాగమే. సర్దార్ పటేల్ వీటన్నిటికీ అంగీకరించారు. ఏ సంస్థానానికి ఇవ్వని కొన్ని కీలక మినహాయింపులు హైదరాబాద్కు ఇచ్చారు. నైజాం-భారత ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఇందుకో ఉదాహరణ. విలీనానికి అంగీకరిస్తే బెరార్ ప్రాంతాన్ని హైదరాబాద్ సంస్థానంలో చేర్చే ప్రతిపాదనకు కూడా ఒక దశలో అంగీకరించారు. రజాకార్ల చేతుల్లో కీలుబొమ్మ గా మారి యథాతథ ఒప్పందానికి తూట్లు పొడవటంతో భారత సైన్యం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా భారత్ కరెన్సీని సంస్థానంలో నిషేధించటం, ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు విధించటం, రైళ్లపై దాడులు, గ్రామాల్లో రజాకారుల దారుణాలతో పరిస్థితి విషమించింది. సెప్టెంబరు 9న సైన్యాన్ని పంపాలని నిర్ణయం తీసుకున్నారు. మూడువారాలపాటు నిజాం సైన్యాల నుంచి ప్రతిఘటన ఉంటుందని భావించారు. కానీ మూడోరోజు నుంచి ప్రతిఘటన కుప్పకూలింది. మేనన్ అంచనా ప్రకారం 800 మందికి పైగా చనిపోయారు. 108 గంటల్లోనే భారత సైన్యం అదుపులోకి పరిస్థితి వచ్చింది. మేనన్ హైదరాబాద్ వచ్చి స్వయంగా పరిస్థితిని అంచనా వేశారు.

**నాటి సాయుధ పోరాట యోధురాలు నెల్లుట్ల అచ్చమాంబ**

నిజాంకు ముస్లింలలో ఉన్న పలుకుబడిని, ఒక సంస్థానంగా హైదరాబాదుకున్న ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగ అధిపతిగా నవాబుని కొనసాగిస్తే బాగుంటుదని పటేల్కు మేనన్ సూచించారు. నెహ్రూను సంప్రదించిన తర్వాతే ఏ సంగతి చెబుతానని పటేల్ అన్నారు. ఆ మరుసటి రోజే నెహ్రూ అంగీకారం తెలిపినట్లు పటేల్ మేనన్కు చెప్పారు. కక్ష సాధింపు దృష్టితో కానీ, మతపరమైన దృష్టితో కానీ నైజాం నవాబు పట్ల నెహ్రూ-పటేల్ ద్వయం వ్యవహరించలేదు. అందుకే నైజాం ఓటమిని ఒక వీరోచిత దినంగా జరుపుకుందామని ఆనాడు భావించలేదు. రజాకార్ల దౌర్జన్యాలకు ప్రతిగా కొన్నిచోట్ల అమాయక ముస్లింలపై కూడా దాడులు జరిగాయి. దేశ విభజన సృష్టించిన రక్తచరిత్ర ఇంకా ఆరిపోని ఆనాటి నేపథ్యంలో పెద్ద పార్టీలన్నీ సామరస్యాన్నే కోరుకున్నాయి. విలీనం తర్వాత గతం తాలూకూ పాతపగలు, ఆధిపత్యాలు, వీలైనంత మేరకు స్మృతిపథం నుంచి తొలగిపోవాలన్న ఆకాంక్ష సెప్టెంబరు 17కు అధికారికంగా పెద్ద ప్రాధాన్యం ఇవ్వకుండా చేశాయి. చరిత్రలో జరిగిన ఒక సంఘటనను తర్వాతి తరాలు మునుపటి తరాల్లాగా చూడవు. సమకాలీన అవసరాలు, అంచనాలు చరిత్ర ఘటనలను చూసే తీరుని ప్రభావితం చేస్తాయి. సెప్టెంబరు 17ను విమోచనదినంగా అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్ ఈరకంగా వచ్చిందే. అలాగే ప్రత్యేక తెలంగాణ కోరిక బలపడి, రాష్ట్రం ఏర్పాటైన తర్వాత చరిత్రలో నైజాం పాత్రపై బలమైన కొత్త వ్యాఖ్యానాలు మొదలయ్యాయి. నూతన తెలంగాణంలో నైజాం పాత్రను కూడా నూతనంగానే చూడటం మొదలుపెట్టారు. 'తరతరాల బూజు నిజాం రాజు' అన్న వ్యాఖ్యలు క్రమేపీ కనుమరుగవుతున్నాయి.



### పదవులు పట్టుకుని వేళ్లాడిన నాయకులు



మలిదశ తెలంగాణ ఉద్యమం సాగిసాగి రాజకీయ నాయకుల చేతుల్లోపడి నలిగినలిగి 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. రాజకీయ నాయకుల చేతుల్లో పడకుండా ఉంటే 2003-%-%04 లోనే తెలంగాణ ఏర్పడి ఉండేదని కొందరి అభిప్రాయం. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు మూకుమ్మడిగా రాజీనామా చేయాలని వారిని ఎన్నుకున్న ప్రజలు డిమాండ్ చేసినా పదవి పట్టుకుని వేళ్లాడారు తప్పితే ప్రజల పక్షాన నిలబడలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ తెలంగాణను అడ్డుకుంది. టీడీపీతో పొత్తుగల అప్పటి బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బాటవేయలేదు. నిజానికి 1998 కాకినాడ సభలో బీజేపీ జాతీయ కమిటీ ఒక ఓటు.. రెండు రాష్ట్రాలు అనే తీర్మానం చేసింది. ఆ ప్రకారంగా ఆలె నరేంద్ర పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లు ముందుకు పోలేదు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మాట తప్పింది. టీఆర్ఎస్ వారిని బుట్టలో వేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చేర్చుకుని అధికారం రుచి చూపింది. తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు మూకుమ్మడిగా రాజీనామాలు చేయకపోవడం వల్ల మరోసారి రాష్ట్ర ఏర్పాటు వమ్మయింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు ఎన్ని త్యాగాలకు, సమ్మెలకు సిద్ధపడినా ఎమ్మెల్యేలు, ఎంపీలు పదవులు వదలక, కనీసం రాజీనామా చేస్తామని బెదిరించలేకపోయారు.

## 'నో షేక్‌హ్యాండ్' వివాదం

# పాంటింగ్ క్లారిటీతో పాక్ మీడియాకు షాక్



టీమిండియా - పాకిస్తాన్ మధ్య 'నో-షేక్హ్యాండ్' వివాదం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. ఆసియా కప్-2025 టోర్నీలో భాగంగా దుబాయ్ వేదికగా దాయాదులు తలపడ్డాయి. ఈ మ్యాచ్లో భారత జట్టు పాక్ను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. అయితే, పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు భారత జట్టు నిరాకరించింది. షేక్హ్యాండ్ లేకుండానే డ్రెసింగ్ రూమ్కు వెళ్లిపోయింది. ఈ క్రమంలో తమను అవమానించారంటూ పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి ఫిర్యాదు చేసేవరకు వెళ్లింది.మరోవైపు.. షేక్హ్యాండ్ చేయాలన్న నిబంధన లేదని.. తమ ఆటగాళ్లు చేసిన దాంట్లో తప్పేమీ లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో టీమిండియాను సమర్థిస్తూ భారత మాజీ క్రికెటర్లు వ్యాఖ్యలు చేయగా.. ఆస్ట్రేలియా దిగ్గజం రిక్కీ పాంటింగ్ మాత్రం సూర్యకుమార్ సేనను విమర్శించినట్లు వార్తలు వైరల్ అయ్యాయి.

**టీమిండియా 'బిగ్ లూజర్'?**

"ఈ మ్యాచ్ ఎల్లకాలం గుర్తుండిపోతుంది. ఇండియా బిగ్ లూజర్గా మనకు గుర్తుంటుంది. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు వెళ్లిన పాకిస్తానీ జట్టు ప్రవర్తన జెంటిల్మేన్ గేమ్లో వాళ్లను అమరులుగా నిలిపితే.. భారత జట్టు మాత్రం పరాజితగా మిగిలిపోతుంది" అని పాంటింగ్ అన్నట్లుగా పాక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది.

**అసలు అలాంటి కామెంట్లు చేయనేలేదు**

ఈ నేపథ్యంలో రిక్కీ పాంటింగ్పై భారతీయ నెటిజన్ల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో పాంటింగ్ స్వయంగా ఈ విషయంపై స్పందించాడు. "సోషల్ మీడియాలో నా పేరు చెప్పి వైరల్ అవుతున్న వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి.

నేను అసలు అలాంటి కామెంట్లు చేయనేలేదు. అసలు ఆసియా కప్ టోర్నమెంట్ గురించి నేను ఇంత వరకు బహిరంగంగా ఒక్క మాట కూడా మాట్లాడనే లేదు" అంటూ పాక్ నెటిజన్లకు దిమ్మతిరిగేలా కౌంటర్ ఇచ్చాడు. 'ఎక్స్' వేదికగా పాంటింగ్ ఈ మేరకు స్పష్టతనిచ్చాడు.

**ఐపీఎల్తో విడదీయరాని అనుబంధం :** కాగా ఆసీస్ దిగ్గజ కెప్టెన్గా పేరొందిన పాంటింగ్కు ఐపీఎల్తో విడదీయరాని అనుబంధం ఉంది. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు హెడ్కోచ్గా పనిచేసిన ఈ లెజెండరీ బ్యాటర్.. గతేడాది పంజాబ్ కింగ్స్కు మార్గనిర్దేశనం చేశాడు. అతడి గైడెన్స్లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ ఫైనల్ చేరింది. అయితే, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు చేతిలో ఓడి రన్నరప్తో సరిపెట్టుకుంది.

# టీమిండియా కొత్త జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్




టీమిండియాకు కొత్త జెర్సీ స్పాన్సర్ వచ్చేసింది. అపోలో టైర్స్ (Apollo Tyres) భారత జట్టు జెర్సీ స్పాన్సర్ హక్కులు దక్కించుకుంది. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) ప్రకటించింది. ఒప్పందం ప్రకారం 2027 వరకు అపోలో టైర్స్ టీమిండియా జెర్సీ స్పాన్సర్గా వ్యవహరించనుంది.

**'డ్రీమ్ 11'తో కటీఫ్**

కాగా ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీ 'డ్రీమ్ 11' ఇటీవలే భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్ హక్కులు కోల్పోయిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్లైన్ గేమింగ్ యాక్ట్'ను అనుసరించి.. డ్రీమ్ 11తో బీసీసీఐ తమ బంధాన్ని తెంచుకుంది. ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. కాగా మూడేళ్ల కాలానికి 2023లో రూ.358 కోట్లతో డ్రీమ్ 11 ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

**ఒక్కో మ్యాచ్కు రూ. 4.5 కోట్లు**

అయితే, ఇప్పుడు అనూహ్య రీతిలో డ్రీమ్ 11పై వేటు పడగా.. అపోలో టైర్స్ ఆ స్థానాన్ని భర్తీ చేసింది. ఈ క్రమంలో ఒక్కో మ్యాచ్కు రూ. 4.5 కోట్ల చొప్పున అపోలో టైర్స్ బోర్డుకు చెల్లించనుంది. ఒప్పంద కాలంలో దాదాపు 130 మ్యాచ్లకు ఈ సంస్థ జెర్సీ స్పాన్సర్గా ఉండనుంది. అంతకు ముందు డ్రీమ్ 11 జెర్సీ స్పాన్సర్గా ఉండి.. ఒక్కో మ్యాచ్కు రూ. 4 కోట్లు చెల్లించింది.

కాగా టీమిండియా జెర్సీ స్పాన్సర్ హక్కులు దక్కించుకునేందుకు కాన్వా, జేకే టైర్, బిర్లా ఓప్టస్ పెయింట్స్ వంటివి ఆసక్తి చూపగా.. అపోలో టైర్స్ తమ బిడ్ను ఖరారు చేసుకుంది. ఇదిలా ఉంటే.. అర్ధంతరంగా డ్రీమ్ 11 తప్పుకోవాల్సి రావడంతో టీమిండియా ఆసియా కప్-2025 టోర్నమెంట్లో జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

# ఓడిన వేగం.. జిమ్లో శ్వాస కోసం పోరాటం

**తొమ్మిది స్వర్ణాలు**

ఉసేన్ బోల్టే స్వయంగా ఈ విషయాన్ని చెప్పాడు. 100 మీ., 200 మీ.. 4ఠ100 మీ రిలేలలో మూడు ఒలింపిక్స్లో మూడేసి చొప్పున తొమ్మిది స్వర్ణాలు గెలిచిన ఘనత ఉసేన్ బోల్ట్. 2008 బీజింగ్ ఒలింపిక్స్, 2012 లండన్ ఒలింపిక్స్, 2016 రియో ఒలింపిక్స్లో బోల్ట్ ఈ మేరకు పతకాలు గెలుచుకున్నాడు.అయితే, అనూహ్య రీతిలో 2017లో బోల్ట్ అథ్లెటిక్ ప్రయాణం అర్ధంతరంగా ముగిసిపోయింది. ఆ ఏడాది వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో 4ఠ100 మీ రిలేలో పాల్గొన్న బోల్ట్.. కండరాలు పట్టేయడంతో సగం దూరంలోనే కుప్పకూలిపోయాడు. అథ్లెటిక్స్ ట్రాక్పై బోల్ట్ అద్భుత ప్రయాణం చివరకు అలా ముగిసిపోయింది.

**నాకేమీ పనిలేదు**

ఇక బోల్ట్ ఇప్పుడు తన కుటుంబంతోనే ఎక్కువగా సమయం గడుపుతున్నాడు. ది గార్డియన్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "పిల్లలు స్కూల్కు వెళ్లే సమయంలో.. వారిని చూసేందుకు నిద్రలేస్తాను. ఆ తర్వాత ఏం చేయాలో ఆలోచిస్తా.నిజానికి చేయడానికి నాకేమీ పనిలేదు. అలా చిల్ అవుతూ ఉంటా అంతే!.. కొన్నిసార్లు వర్కౌట్లు చేస్తుంటా. మూడ్ బాగుంటే వెబ్ సిరీస్లు చూస్తూ ఉంటా. పిల్లలు వచ్చేంత వరకు ఇలా టైమ్పాస్ చేస్తా.

**ఇంట్లోనే సినిమాలు చూస్తా**

ఆ తర్వాత సమయమంతా వాళ్లతోనే.. నాపై విసుగు వచ్చేంత వరకు వారితో ఆడుతూనే ఉంటా. ఆ తర్వాత ఇంట్లోనే సినిమాలు చూస్తా. ఇక జిమ్లోనే ఎక్కువగా వర్కౌట్లు చేస్తా. కానీ అదైతే నాకు పెద్దగా ఇష్టం ఉండదు.

**ఆయాస పడుతున్నా**

కాకపోతే తప్పక వర్కౌట్లు చేస్తా. నిజానికి నేను రన్నింగ్ మొదలుపెట్టాలని అనుకుంటున్నా. ఎందుకంటే.. మెట్లు ఎక్కేటపుడు శ్వాస సరిపోవడం లేదు. ఆయాస పడుతున్నా. అందుకే ఇకపై మరింత శ్రద్ధగా వర్కౌట్లు చేసి నా బ్రీత్ను సరి చేసుకుంటా" అని ఉసేన్ బోల్ట్ చెప్పుకొచ్చాడు.




కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు..! ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు అవుతాయి.. జమైకా 'చిరుత' ఉసేన్ బోల్ట్ పరిస్థితే ఇందుకు ఓ ఉదాహరణ.
ఒకప్పుడు మెరుపు వేగంతో పరిగెత్తి రికార్డులు కొల్లగొట్టిన ఈ అథ్లెట్.. ఇప్పుడు పట్టుమని పది మెట్లు ఎక్కడానికి కూడా ఆయాసపడుతున్నాడట.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో మంధాన నెంబర్ వన్



ఆదివారం న్యూ చండీగఢ్లో జరిగిన మూడు వన్డేల సిరీస్ తొలి మ్యాచ్లో ఆస్ట్రేలియాతో జరిగిన హాఫ్ సెంచరీతో అదరగొట్టిన భారత ఓపెనర్ స్మృతి మంధాన ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానాన్ని తిరిగి పొందింది. 63 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 58 పరుగులు చేసిన స్టైలిష్ ఎడమచేతి వాటం ఓపెనర్, ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్ స్కైవర్-బ్రం ట్ను అధిగమించి, 2019 జనవరిలో తొలిసారిగా చేరు కున్న స్థానాన్ని, ఇటీవల ఈ ఏడాది జూలైలో సాధించిన స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంది. ఆమె అగ్రస్థానంలో ఉండటం ఇది నా ల ు గో సా రి . ఆస్ట్రేలియా ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది మరియు ఈ ఘన విజయం వారి ఆటగాళ్ల ర్యాంకింగ్స్లో ప్రతిబింబిస్తుంది. ఎడమచేతి వాటం బెత్ మూనీ 74 బంతుల్లో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకుంది. అన్నాబెల్ సదర్లాండ్ నాలుగు స్థానాలు ఎగబాకి 54 పరుగులు చేసి 25వ స్థానానికి చేరుకుంది. 80 బంతుల్లో 88 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన ఓపెనర్ ఫోబ్ లిచ్ఫీల్డ్ 13 స్థానాలు ఎగబాకి ఈ స్థానాన్ని పంచుకుంది. తాజా వారపు నవీకరణలో మంధాన కాకుండా భారత బ్యాట్స్మెన్లలో రిచా ఘోష్ 25 బంతుల్లో 39వ స్థానం నుండి 36వ స్థానానికి చేరుకున్నారు. ఓపెనర్ ప్రతీకా రావల్ 96 బంతుల్లో 64 పరుగులు చేసి నాలు గు స్థానా లు ఎగబాకి 42వ స్థానా నికి చేరుకున్నారు. హ ర్లీన్ డియోల్ 57 బంతుల్లో 54 పరుగులు చేసి ఐదు స్థానాలు ఎగబాకి 43వ స్థానానికి చేరుకున్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్లో ఆస్ట్రేలియాకు చెందిన కిమ్ గార్త్ మరియు అలానా కింగ్ వరుసగా 4 మరియు 5వ స్థానాలకు చేరుకున్నారు. సదర్లాండ్ రెండు స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకున్నారు. వీరందరూ ఒక్కొక్కరు వికెట్ పడగొట్టారు. భారతదేశానికి చెందిన స్నేహ రాణా ఐదు స్థానాలు ఎగబాకి 16వ స్థానానికి చేరుకుంది.

## చారిత్రాత్మక గ్రాండ్ స్విస్ విజేత



భారత గ్రాండ్మాస్టర్ వైశాలి రమేష్బాబు ఎఫ్ఐడిఇ గ్రాండ్ స్విస్ టైటిల్ను మాజీ మహిళా ప్రపంచ ఛాంపియన్ టాన్ జోంగీతో జరిగిన చివరి మ్యాచ్ను డ్రా చేసుకోవడం ద్వారా గెలుచుకుంది. ఈ టోర్నమెంట్లో ఇది ఆమెకు వరుసగా రెండో విజయం. ఇది చారిత్రాత్మక విజయం. ఈ టోర్నమెంట్ను రెండుసార్లు గెలుచుకోవడం ఇదే తొలిసారి. ఈ విజయంతో, వైశాలి క్యాండిడేట్స్ టోర్నమెంట్లో తన స్థానాన్ని కన్ఫర్మ్ చేసుకుంది. కోనేరు హంపి, దివ్య దేశ్ముఖ్ తర్వాత క్యాండిడేట్స్కు అర్హత సాధించిన మూడవ భారతీయ మహిళా క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ వైశాలి రమేష్బాబును అభినందించారు. ప్రధాని మోదీ తన హ్యాండిల్లో 'గొప్ప విజయం. వైశాలి రమేష్బాబుకు అభినందనలు. ఆమె అభిరుచి, అంకితభావం ఆదర్శప్రాయమైనవి. ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. దీనితో పాటు, ఓపెన్ విభాగంలో, భారత స్టార్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి తన చివరి గేమ్ను విన్సెంట్ కీమర్తో డ్రా చేసుకున్నాడు. ఈ డ్రా కారణంగా, అతను క్యాండిడేట్స్లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఈ విభాగంలో, అనిష్ గిరి, జర్మన్ గ్రాండ్మాస్టర్ మాథియాస్ బ్లూబామ్ క్యాండిడేట్స్కు అర్హత సాధించారు.

# టైటాన్స్ ఓటమి, స్టీలర్స్ విజయం



జైపూర్: ప్రొ కబడ్డీ లీగ్లో సోమవారం హోరాహోరీగా సాగిన మ్యాచ్లో తెలుగు టైటాన్స్ 32-34 తేడాతో బెంగళూరు బుల్స్ చేతిలో ఓటమి పాలైంది. విరామ సమానికి 9-14తో వెనుకబడ్డ టైటాన్స్.. తర్వాత పుంజుకుని ప్రత్యర్థికి చేరువగా వెళ్లినప్పటికీ ఓటమి తప్పించుకోలేకపోయింది. బెంగళూరు తరపున అలీరెజా (11), టైటాన్స్ తరపున భరత్ (13) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మరో మ్యాచ్లో హరియాణా స్టీలర్స్ 40-37తో గుజరాత్ జెయింట్స్పై విజయం సాధించింది. విరామానికి 25-20తో నిలిచిన హరియాణా.. ఆ తర్వాత కూడా స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. క్రమంగా గుజరాత్ పుంజుకుంది. ఓ దశలో 33-33తో స్కోరు సమం చేసింది. కానీ ఆఖర్లో మెరుగైన ప్రదర్శనతో హరియాణా పైచేయి సాధించింది. శివమ్ (12), వినయ్ (8), జైదీప్ (6) హరియాణా విజయంలో కీలక పాత్ర పోషించారు. గుజరాత్ తరపున రాకేశ్ (14) టాప్స్కోరర్గా నిలిచాడు.

# చైనా మాస్టర్స్‌లో భారత్ పోరాటానికి సిద్ధం



షెన్జెన్ (చైనా): సుదీర్ఘ కాలంగా టైటిల్ కోసం ఎదురు చూస్తున్న భారత స్టార్ షట్లర్లు లక్ష్యసేన్.. సాత్విక్ సాయిరాజ్-చిరాగ్శెట్టి మరో సవాల్కు సిద్ధమయ్యారు. మంగళవారం ప్రారంభంకానున్న చైనా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సింగిల్స్లో లక్ష్య సేన్పై మంచి అంచనాలున్నాయి. రెండేళ్ల తర్వాత శనివారం హాంకాంగ్ ఓపెన్లో ఫైనల్ చేరుకున్న లక్ష్య.. త్రుటిలో టైటిల్ చేజార్చుకున్నాడు. చైనా మాస్టర్స్లో మాత్రం గురి తప్పొద్దని అతను భావిస్తున్నాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో టోమా జూనియర్ పొపోవ్ (ఫ్రాన్స్)తో లక్ష్య, చౌ తీన్ చెన్ (చైనీస్ తైపీ)తో ఆయుష్ శెట్టి తలపడనున్నారు.

ఈ సీజన్లో ఆరు సార్లు సెమీఫైనల్, ప్రపంచ ఛాంపియన్షిప్లో కాంస్య పతకం, హాంకాంగ్ ఓపెన్లో రన్నరప్ ప్రదర్శనతో సత్తాచాటిన సాత్విక్- చిరాగ్ జోడీ ఎనిమిదో సీడ్గా బరిలో దిగుతోంది. అత్యున్నత వేదికలపై నిలకడగా రాణిస్తున్న సాత్విక్- చిరాగ్ జోడీ 16 నెలల టైటిల్ నిరీక్షణకు తెరదించాలని పట్టుదలగా ఉంది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో జునైది ఆరిఫ్- రాయ్ కింగ్ యాప్ (మలేసియా) జంటతో సాత్విక్- చిరాగ్ జోడీ పోటీపడనుంది. మహిళల సింగిల్స్లో జూలీ జాకబ్సేన్ (డెన్మార్క్)తో పి.వి.సింధు.. డబుల్స్లో షిన్ యి- కార్మెన్ టింగ్ (మలేసియా)తో రుతుపర్ణ- శ్వేతపర్ణ.. మిక్స్డ్లో యూచి షిమోగ- సయాకా హొబారా (జపాన్)తో రోహన్ కపూర్- గద్దె రుత్విక శివాని, ఫెంగ్ యాన్- హువాంగ్ డాంగ్ (చైనా)తో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో తమ పోరాటాన్ని ప్రారంభించనున్నారు.

# పాక్ జట్టు నాణ్యతలేక, ఆటకి 15 ఓవర్లు మాత్రమే!

- పాక్ ఆటలో నాణ్యత లేదని ఘాటు విమర్శలు
- 15 ఓవర్ల తర్వాత ఫుట్బాల్ మ్యాచ్కు మారిపోయానన్న దాదా
- పాత పాక్ జట్టుకు, ఇప్పటి జట్టుకు పోలికే లేదన్న మాజీ కెప్టెన్

చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ జట్టుపై భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్ను తాను కేవలం 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఏమాత్రం ఆసక్తికరంగా లేకపోవడంతో ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ ఫుట్బాల్ మ్యాచ్ చూడ్డానికి టీవీ చానల్ మార్చేశానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు ఆటతీరు అత్యంత పేలవంగా ఉందని, వారిలో పోటీతత్వమే కొరవడిందని ఆయన విమర్శించారు.కోల్కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో గంగూలీ మాట్లాడుతూ, "ప్రస్తుతం పాకిస్థాన్ జట్టులో పోటీతత్వమే లేదు. అందుకే నేను 15 ఓవర్ల తర్వాత మాంచెస్టర్ డెర్బీ ఫుట్బాల్ మ్యాచ్కు మారిపోయాను. పాకిస్థాన్తో మ్యాచ్ చూసే బదులు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, చివరికి అఫ్ఘనిస్థాన్ తో భారత్ ఆడినా చూస్తాను" అని స్పష్టం చేశారు.ఒకప్పటి పాకిస్థాన్ జట్టుతో ఇప్పటి జట్టును అస్సలు పోల్చలేమని గంగూలీ అభిప్రాయపడ్డారు. "పాకిస్థాన్ అనగానే మనకు వసీం అక్రమ్, వకార్ యూనిస్, సయీద్ అన్వర్, జావేద్ మియాందాద్ లాంటి దిగ్గజాలు గుర్తుకొస్తారు. కానీ ఇప్పటి జట్టు అలా లేదు. ఆ జట్టుకు, ఈ జట్టుకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. భారత జట్టు ఎంతో ఉన్నత స్థాయిలో ఉందని, పాకిస్థాన్తో పోల్చడానికి కూడా వీల్లేదని అన్నారు."విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే భారత జట్టు బరిలోకి దిగింది. అయినా పాకిస్థాన్తో పాటు ఆసియా కప్లోని చాలా జట్ల కంటే భారత్ ఎంతో బలంగా ఉంది. అప్పుడప్పుడు ఒకటి రెండు మ్యాచ్లలో ఓడిపోవచ్చేమో గానీ, చాలా సందర్భాల్లో భారత జట్టే అత్యుత్తమంగా నిలుస్తుంది" అని గంగూలీ విశ్లేషించారు. ఇక మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకోకపోవడంపై అడిగిన ప్రశ్నకు, "ఆ విషయం గురించి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్నే అడగాలి. అతనే సరైన సమాధానం చెప్పగలడు. ఇప్పటికే అతను దీనిపై స్పందించాడు కూడా" అంటూ దాదా ఆ అంశాన్ని దాటవేశారు. చివరగా, "క్రీడలు ఆగకూడదు, కానీ ఉగ్రవాదం మాత్రం కచ్చితంగా ఆగాలి. ఇది కేవలం భారత్-పాకిస్థాన్కు మాత్రమే కాదు, ప్రపంచమంతటికీ వర్తిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## యాక్షన్ బలమైన కథ, ఫ్యామిలీ డ్రామా 'ఓజీ'



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీరగా పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న 'ఓజీ' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలో ట్రైలర్ విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ పాత్రికేయులతో ముచ్చటించి చిత్రానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**పవన్ కళ్యాణ్‌తో ఓజీ ప్రయాణం గురించి చెప్పండి?**

ఓజీతో దాదాపు రెండున్నరేళ్ల ప్రయాణం నాది. ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఓజీ సినిమాలో కణ్మని పాత్ర చేయడం మరింత అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో కణ్మని నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఈ పాత్రకి నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంటుంది. పవన్ కళ్యాణ్ గారితో పని చేయడం అనేది ప్రతిరోజూ అదృష్టమే. ఆయన నుంచి ఎన్నో నేర్చుకున్నాను. పవన్ కళ్యాణ్ గారు జెంటిల్ మేన్. అందరినీ సమానంగా చూస్తారు. ఆన్ స్క్రీన్ లో మరియు ఆఫ్ స్క్రీన్ లో ఆయన రియల్ హీరో.

**ఈ ప్రాజెక్ట్‌లోకి మీరు ఎలా వచ్చారు?**

మూవీ అనౌన్స్ మెంట్ అయిన తర్వాత డైరెక్టర్‌గారు నాకు ఈ కథ వినిపించారు. కథ నాకు చాలా నచ్చింది. వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. నేను పోషించిన కణ్మని పాత్ర చాలా నచ్చింది. పైగా, పవన్ కళ్యాణ్ గారి సినిమా. సుజీత్ గారు డైరెక్టర్, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణం. ఇంతకంటే ఏం కావాలి ఈ సినిమా ఒప్పుకోవడానికి.

**కణ్మని పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇది 1980-90లలో జరిగే కథ. పాత్రను మలిచిన తీరు కానీ, ఆహార్యం కానీ అప్పటికి తగ్గట్టుగానే ఉంటుంది. కణ్మని ఒక ఇన్నోసెంట్ స్వీట్ గర్ల్. గంభీర పాత్రతో గాఢమైన ప్రేమలో ఉంటుంది. గంభీర జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర కణ్మని.

**సువ్వి సువ్వి పాటకు ఈ స్థాయి స్పందన వస్తుందని ముందే ఊహించారా?**

తమన్‌తో మొదటిసారి పని చేశాను. ప్రతి పాటకి వైవిధ్యమైన సంగీతం అందించారు. ఇందులో ఆయన స్వరపరిచిన మొదటి పాట 'సువ్వి సువ్వి'నే. ఈ పాటను అందరికీ వినిపించాలని ఎంతగానో ఎదురుచూశాను. విడుదల తర్వాత అందరికీ సాంగ్ నచ్చడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.


## 'ప్రేమకు నమస్కారం' టైటిల్ గ్లింప్స్

కొత్తదనంతో కూడిన చిత్రాలను మన తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. అందుకే మన దర్శక, నిర్మాతలు ఇప్పుడు న్యూ కాన్సెప్ట్ చిత్రాలను నిర్మించడానికి ఇష్టపడుతున్నారు. ఇక ఇప్పుడు సోషల్‌మీడియాలో, యూట్యూబ్‌లో సన్సేషన్ సృష్టించిన వారు వెండితెరకు పరిచయమవుతున్నారు. సక్సెస్ సాధిస్తున్నారు. ఇటీవల లిటిల్‌హార్ట్స్ చిత్రంతో యూట్యూబ్ సన్సేషన్, మీమ్ కంటెంట్ క్రియేటర్ మౌళి తనూజ్ బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. ఇప్పుడు ఈ కోవలోనే యూట్యూబ్‌లో వీడియోలతో తనకంటూ ఓ ప్రత్యేక మార్క్‌ను క్రియేట్ చేసుకున్న యూట్యూబ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది. ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు శివాజీ, ప్రముఖ నటి భూమిక కీలక పాత్రల్లో కనిపించ బోతున్నారు. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రావాడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్న ఈ చిత్రానికి వి.భీమశంకర్ దర్శకుడు. మంగళవారం హీరో షణ్ముఖ్ జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌ని నిర్ణయించారని తెలియజేయడంతో పాటు ఇందుకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ గ్లింప్స్ వీడియోను గమనిస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్నీ ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా షణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో ఎంతో ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో యూత్‌తో పాటు అందరికి కనెక్ట్ అయ్యే అంశాలున్నాయి. ముఖ్యంగా నేటి యువత లవ్, బ్రేకప్‌అప్, ఇలా అన్ని అంశాలను పూర్తి వినోదభరితంగా ఈ చిత్రంలో చూపించబోతున్నాం. నేటి యువత బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది.




## 'ప్రభుత్వ సారాయి దుకాణం' టీజర్

ఎస్ వి ఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్స్ పై జాతీయ అవార్డు గ్రహీత నరసింహా నంది రచన దర్శకత్వంలో రానున్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా మురళీమోహన్ రెడ్డి సినిమాటోగ్రఫీలో నాగిరెడ్డి ఎడిటింగ్ చేస్తూ సిద్ధార్థ్ సంగీతాన్ని అందించారు. సదన్ హాసన్, విక్రమ్ జిత్, నరేష్ రాజు, వినయ్ బాబు హీరోలుగా శ్రీలు దాసరి, అదితి మైకేల్, మోహన సిద్ధి హీరోయిన్లుగా ప్రధాన పాత్రలు పోషించారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, బిజేపి బాలు నాయక్, రంగరాజు, తిలక్, బలగం సహదేవ్, స్వప్న, జ్యోతి తదితరులు కీలకపాత్రల పోషించారు. మల్లిక్, నరేష్ గౌడ్ ఈ చిత్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న పాటలు పోషించడం విశేషం. కాగా నేడు మీడియా సమక్షంలో ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నరసింహ నంది మాట్లాడుతూ... "మా ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా మిత్రులకు నేను ఒక కథను రెండు భాగాలుగా అనుకుని మొదటిగా ఈ సినిమా మొదలుపెట్టాను. ఈ సినిమాలో ప్రతి పాత్ర మనకు పురాణాల నుండి ఏదో ఒక పాత్రను, వ్యక్తిత్వాన్ని గుర్తు చేస్తూ ఉంటాయి. మనుషుల యొక్క వ్యక్తిత్వాలు అలాగే మనిషి యొక్క ఇతర ఆలోచనలు అన్నిటిని ఈ సినిమాలోని పాత్రలు ప్రతిబింబిస్తుంటాయి. అందుకే జంతువు



లక్షణాలు కలిగిన మనుషుల కథ అంటూ ట్యాగ్ పెట్టడం జరిగింది. అలాగే చిత్రంలో నటించిన ప్రతి నటీనటులు కూడా ఎంతో శ్రద్ధతో నటించారు. ఒకరితో ఒకరు పోటీపడి నటించారు. అటువంటి వారితో కలిసి పనిచేసినందుకుగాను ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వారు ఇంకా మంచి మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత దైవ నరేష్ గౌడ మాట్లాడుతూ... "ముందుగా పాత్రికేయ మిత్రులందరికి థాంక్స్. ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా ఎంతో అద్భుతంగా ఉండిపోతుంది. ఇటువంటి సినిమా తీయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా బ్యానర్లో మరొక 3 సినిమాలు రాబోతున్నాయి. కొంతమంది రాజకీయ నాయకులకు వెన్నులో వణుకు పుట్టించే సినిమాగా నిలిచిపోతుంది.

# పవన్ కొత్త కమిట్మెంట్లు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లాంగ్ గ్యాప్ తీసుకోబోతున్నాడని ఇప్పటికే ప్రచారంలో ఉంది. వరుసగా సినిమాలు..రాజకీయాలతో బిజీగా ఉండటంతో కొన్నాళ్ల పాటు సినిమాలకు గ్యాప్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వార్తలొస్తున్నాయి. మరోవైపు పీకే గ్యాప్ లేకుండా కొత్త అగ్రిమెంట్లు చేసుకుంటారని...గ్యాప్ లేకుండా సినిమాలు చేసే అవకాశం ఉందని మరో వర్గం అంతే బలంగా వాదిస్తోంది. మరి ఇందులో నిజమెంతో తెలియదు గానీ..తాజాగా పవన్ కళ్యాణ్ మాత్రం గ్యాప్ తీసుకోవడం ఖాయమంటూ పవన్ సన్నిహిత వర్గాల నుంచి లీకులందుతున్నాయి. చకా చకా ఉస్తాద్ భగత్ సింగ్: ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అనంతరం పవన్ ఏకంగా మూడేళ్లు గ్యాప్ తీసుకుంటారని అంటున్నారు. 2029 తర్వాతే మళ్లీ ఆయన సినిమాలు చేస్తారని అప్పటి వరకూ కెమెరా ముందుకొచ్చే అవకాశం ఎంత మాత్రం లేదంటున్నారు. ఓజీ సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం వాటి నుంచి రిలీవ్ అయిపోతారు. మరోవైపు నెల రోజుల్లోనే ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ కూడా పూర్తవుతుంది. ఈసినిమా కూడా వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని హరీష్ శంకర్ సన్నాహాలు చేస్తున్నాడు. సీరియస్ కౌంటర్ అజ్ఞాత వాసి తర్వాత మళ్లీ గ్యాప్: వచ్చే ఏడాది ఆరంభంలోనే ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ ఉంటుంది. అనంతరం పవన్ చేయాల్సిన ప్రాజెక్ట్ లు కొన్ని ఉన్నాయి. రామ్ తళ్లూరితో ఓ సినిమా చేయాలి. అలాగే సురేందర్ రెడ్డితోనూ ఓ సినిమా కు ఒప్పందం చేసుకున్నట్లు ప్రచారంలోఉంది. ఇవి గాక ఇతర నిర్మాతల నుంచి పవన్ తీసుకున్న అడ్వా న్సులకు పని పూర్తి చేయాల్సి ఉంది. కానీ పవన్ పొలిటికల్ బిజీ సహా ఆరోగ్యం కూడా సహకరించకపో వడంతో 2029 తర్వాతే సినిమాలు చేసే అవకాశం ఉందంటున్నారు.

## ధనుష్, నిత్యా మీనన్ 'ఇడ్లీ కొట్టు' నుంచి ఫీల్ గుడ్ మెలోడీ

'కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్ గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్స్ పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ కొత్తగుందే సాంగ్ రిలీజ్ చేశారు. జివి ప్రకాష్ కుమార్ ఈ సాంగ్‌ని ఫీల్ గుడ్ మెలోడీగా కంపోజ్ చేశారు.



సింగర్స్ కృష్ణ తేజస్వి, శ్వేతా మోహన్ వోకల్స్ సాంగ్‌కి మరింత మెలోడీ వైబ్‌ని తీసుకొచ్చాయి. సామ్రాట్ నాయుడు ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. సాంగ్ లో ధనుష్, నిత్యా మీనన్ కెమిస్ట్రీ చాల బ్యూటీఫుల్‌గా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వుంది. శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్య రాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కిరణ్ కౌశిక్ డీవోపీగా పని చేస్తుండగా, ప్రసన్న జీకే ఎడిటర్, జాకీ ప్రొడక్షన్ డిజైనర్. పీటర్ హెయిన్ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.

## అమ్మాయిలకు వాళ్ల ఫాదర్ గుర్తొచ్చి కంట్లో నీళ్లు వచ్చే... 'బ్యూటీ'


అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' మూవీని నిర్మించారు. ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నేడు ఈ సినిమాలో కీలక పత్రాలు పోషించిన సీనియర్ నటుడు వీకే నరేష్, నటి వాసుకి మీడియాతో ముచ్చటించి సినిమా గురించి తెలిపారు.



సీనియర్ నటుడు వీకే నరేష్ బ్యూటీ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా సోల్, ఈ సినిమా థీమ్ మాత్రమే ఈ సినిమాకు బ్యూటీ. సుబ్బు రాసిన కథని దర్శకుడు వర్ధన్ అందంగా మలిచాడు. సింఫనీ ఆఫ్ క్రాఫ్ట్ ఈ సినిమా. అన్ని కుదిరాయి దీనికి. ఇటీవల ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ కలిసి ఉన్న సినిమాలు తగ్గాయి. ఇందులో ఆ రెండూ ఉన్నాయి. ఇప్పుడు ప్రేక్షకులకు సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటే నచ్చట్లేదు. ఆర్గానిక్ గా ఉండాలి. అలా ఉంటేనే నచ్చుతుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమా ఆర్గానిక్ గా లేదు అని మీకు అనిపిస్తే లక్ష రూపాయలు ఇస్తాను అని ఛాలెంజ్ చేశాను నేను. ఇంటర్వెల్ కి ఆశ్చర్యపోతారు అందరూ. సెకండ్ హాఫ్ చెప్పాల్సిన అవసరం లేదు. నేను మారుతీ గారిని ఎందుకు అంత ధైర్యంగా మాట్లాడావు ప్రీ రిలీజ్ ఈవెంట్లో అని అడిగితే సోల్ ఆఫ్ సినిమా అన్నారు. ఇవాళ మంచి సినిమా, చెడ్డ సినిమా అని కాదు వాళ్ళు పెట్టే డబ్బులకు సంతృప్తి చెందుతున్నారా లేదా చూస్తున్నారు ఆడియన్స్. ఫ్యామిలీ మొత్తం కూర్చొని సినిమా చూడొచ్చు. ప్రతి సినిమాలో ఏదో ఒక చిన్న సమస్య ఉండొచ్చు. కానీ దీంట్లో ఏమి లేకుండా అంతగా వర్కౌట్ చేసారు. త్రిమూర్తులు ఈ సినిమాకు వానర సెల్యులాయిడ్స్, జీ స్టూడియోస్ నుంచి నిమ్మకాలయ ప్రసాద్, మారుతీ స్టూడియోస్ ముగ్గురు కలిసి సినిమాని పర్ఫెక్ట్ గా తీశారు. ఈ సినిమాలో ప్రస్తుత జనరేషన్ తమను తాము చూసుకుంటారు. ఈ రోజుల్లో మ్యారేజ్ గురించి ఎవరూ ఆలోచించట్లేదు. అది ఒక కమిట్మెంట్. ఇప్పుడు లివ్ ఇన్ రిలేషన్, కలిసి ఎంజాయ్ చేసి విడిపోవడం అంతే. ఇప్పటి పిల్లలకు మనం ఏమి చెప్పలేము. ఫ్రెండ్‌గా ఉండటమే చేయాలి. ఒక రియలిస్టిక్ కంటెంట్‌ని అందంగా చూపించారు. వాసుకి మెథడ్ యాక్టింగ్ పీక్స్ చూపించింది. అందరి పర్ఫార్మెన్స్‌లు ఆర్గానిక్‌గా ఉంటాయి. ఈ సినిమా చూసి అమ్మాయిలకు వాళ్ళ ఫాదర్ గుర్తొచ్చి కంట్లో నీళ్లు రాకపోతే నన్ను అడగండి. ఇంట్లో అన్ని అమ్మ అయితే ఇంటికి కాంపౌండ్ వాల్ లాంటివాడు నాన్న. ఆ ఎమోషనే బ్యూటీ అని తెలిపారు.

## దిశా ఫ్యామిలీకి సర్కార్ హామీ

బాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ దిశా పటానీ ఇంటి వద్ద కాల్పుల ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జరిగిన ఆ ఘటన.. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది. దిశా సోదరి ఖుష్బూ ఒక వర్గం మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చెయ్యడమే కాల్పులకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే ఇప్పుడు కాల్పుల ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఘటనపై పూర్తి ఆరా తీశారు. దిశా పటానీ తండ్రి జగదీష్ పటానీతో తాజాగా ఫోన్ లో మాట్లాడారు. కాల్పులకు పాల్పడిన వారు ఎక్కడ ఉన్నా కూడా కచ్చితంగా పట్టుకుని తీరుతామని ఆదిత్య నాథ్ హామీ ఇచ్చారు. అతడు ఎవరో తెలుసా? ఈ మేరకు దిశా పటానీ తండ్రి మీడియాతో స్వయంగా ఆ విషయాన్ని పంచుకున్నారు. యోగి ఆదిత్యనాథ్ తమకు కాల్ చేసి ధైర్యం చెప్పారని తెలిపారు. రాష్ట్రం మొత్తం తమకు అండగా ఉంటుందని చెప్పినట్లు పేర్కొన్నారు. తమకు పూర్తి భద్రతను ఇస్తామని, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్లక్ష్యం చేయబోమని చెప్పినట్లు తెలిపారు. ముఖ్యంగా ఘటనకు పాల్పడిన వారు అండర్ గ్రౌండ్‌లో దాగి ఉన్నా కూడా పట్టుకుంటామని హామీ ఇచ్చినట్లు జగదీష్ పటానీ తెలిపారు. అయితే ఆయన పోలీస్ శాఖలో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి రిటైర్ అయ్యారు. అదే సమయంలో మాజీ ఆర్మీ అధికారిణి అయిన దిశా సోదరి ఖుష్బూ ప్రస్తుతం ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేస్తున్నారు. కాగా, సెప్టెంబర్ 12వ తేదీ తెల్లవారుజామున కాల్పుల ఘటన చోటు చేసుకుంది. బరేలీలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉన్న దిశా పటానీ ఇంటి వెలుపల ఇద్దరు గుర్తు తెలియని దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దాదాపు ఎనిమిది నుంచి పది రౌండ్ల పాటు ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు సమాచారం. కాల్పుల శబ్దం చాలా దూరం వినిపించడంతో ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044